విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704866

కళా సేవక్
(సినిమా మాసపత్రిక)
హిందీ, తెలుగు చిత్ర రంగాలలో నిర్మిస్తున్న
చిత్ర విశేషాలతో "కళా సేవక్" వెలువడింది!
విడి ప్రతి 50 పైసలు. సం చందా రు. 6/.
ఏజెంట్లు లేని ప్రాంతంలో ఏజెంట్లు కావలయును.
వివరములకు ;
శ్రీ పింగళి సోమశేఖర్, ఎడిటర్,
"కళా సేవక్", లలితాపేట, విజయవాడ-520011.

సంపుటి 26 సంచిక 234 | విజయవాడ 19—12—76 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

పెద్ద మెదడు మేధోశక్తికి సూచన గాదు

కలకత్తా, డిసెంబర్ 18

మెదడు పెద్దదిగా వుండడం మాత్రమే మేధోశక్తికి సూచికకాదని బరంపురం యూనివర్సిటీకి చెందిన డా॥ పి. సి. దాస్ తెలియచేశారు.

"మానవ పరిణామంలో జీవ-సాంస్కృతిక ధోరణులు అన్న అంశంపై శాస్త్రం సంస్కృతి అనే శాస్త్ర సంబంధమైన మాసపత్రికలో ఆయన వ్రాసిన వ్యాసంలో పై విషయం తెలిపారు.

మెదడులో వుండే టిస్యూల పరిమాణంలో రెండు వందల సి. సి. తక్కువ వున్నందువల్లనే మనిషికి గొరిల్లాకు మధ్య వున్న మేధోశక్తి సంబంధించి వ్యత్యాసం వుందని చెప్పడానికి వీల్లేదని ఆయన చెప్పారు.

మానవుడు నిత్యంచేసే శ్రమశక్తిమీద యిది ఆధారపడి వుంటుందని శరీర నిర్మాణ శాస్త్రంలో ఈ విధంగా నిర్వచించబడడానికి యింత వరకు అవకాశం ఏర్పడిందని శ్రీ దాస్ తెలిపారు.

జీవ జంతువులలోని వివిధ రకాల మధ్య వ్యత్యాసాన్ని మనం పరిశీలించేటప్పుడు ఆయా జంతువులకున్న మెదడు యొక్క పరిమాణం వాటి మేధోశక్తికి, ప్రవర్తనకు సూచికలుగా వుంటాయని ఆయన అన్నారు.

పూర్వకాలపు మానవునికన్నా ఆధునిక మానవునికి మెదడు పరిమాణం ఎక్కువగా వుంటుందని శ్రీ దాస్ అన్నారు.

150 పౌన్ల బరువు వుండే గొరిల్లా పౌనులో 4 వ వంతు, 1500 పౌన్ల బరువు వుండే ఆవుకు ఒక పౌను, 150 పౌన్ల బరువు వుండే మనిషికి 3 పౌన్ల మెదడు వుంటుందని ఆయన తెలియ చేశాడు.

మానసిక సంబంధమైన రుణావులవల్ల కూడా మనిషికి విస్తారమైన మెదడు అవసరానికి కారణమౌతుంది.

జీవ ప్రక్రియలకు మెదడు బరువుకు దగ్గర సంబంధ మున్నదని ఇటీవల పరిశోధనలలో వెల్లడైందని, ఒక గ్రాము మెదడు 24 గంటలలో 12.2 కాలరీల వేడిని ఆక్సిజనీకరణ ద్వారా ఉత్పత్తి చేయడానికి అవసర ముంటుందని తెలియ చేశారు.

సోమవారం భారత్, సోవియట్ వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

వచ్చే సంవత్సరానికి వాణిజ్య ఒప్పందానికి తుదిరూపమిచ్చేందుకు భారత్, సోవియట్ అధికారులు యిక్కడ రేపటి సోమవారం చర్చలు జరుగుతాయి.

1953 లో రు. 1.3 కోట్లతో ప్రారంభమైన వాణిజ్యం 1975 లో రు. 755 కోట్లకు చేరుకున్నది.

కార్వలాన్ విడుదల

శాంటియాగో, డిసెంబరు 17

చిలీలో సైనిక పాలన క్రింద మూడు సంవత్సరాల జైలుశిక్ష అనుభవించిన చిలీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు లూయి కార్వలాన్ నేడు యూరప్‌కు విమానంలో బయలుదేరి వెళ్ళారని విమానాశ్రయవర్గాల ద్వారా తెలియ వచ్చింది

ఆయన పశ్చిమ జర్మనీకి చెందిన లుఫ్తాన్‌సా ఎయిర్ లైనర్‌లో బయలు దేరారని గ్రీనివిచ్ సమయం ప్రకారం సాయంత్రం 6.40 గంటలకు బ్యూనస్ ఎయిర్స్‌కు బయలు దేరిందని, అక్కడినుండి డకార్, జ్యూరిచ్, ఫ్రాంక్‌ఫర్టుకు చేరుకుంటుందన్నారు

విమానాశ్రయంవరకూ ఆయనను రక్షకభటులతోడు కొనివచ్చారని ఆయనతోపాటు ఆయన భార్య వున్నారని విమానాశ్రయవర్గాలు తెలిపారు.

1973 సెప్టెంబరులో సాల్వడార్ అలెండీ నాయకత్వాన గల ప్రభుత్వాన్ని సైనిక ముఠా కూలద్రోసిన అనంతరం కార్వలాన్ అరెస్టు చేయబడ్డారు.

శాంతి శక్తుల ఘన విజయం

హైదరాబాద్, డిసెంబర్ 18

చిలీ మహత్తర దేశభక్తుడు కార్వలాన్ విడుదల ధాంతలో ప్రగతిశీల శాంతి శక్తులకు నిస్సందేహంగా విజయమని రాష్ట్ర శాంతి సంఘీభావ సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

చిలీలో ఫాసిజాన్ని నిర్మూలించి, ప్రజాస్వామ్యాన్ని స్థాపించడంలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఫాసిస్టు వ్యతిరేక శక్తులు విజయం సాధించడం తథ్యమని పేర్కొంది.

చిలీ నాయకుడి విడుదలను డిమాండ్ చేయడంలో సంతకాల ఉద్యమం జయప్రదం చేయడంలో తమతో కలిసి వచ్చిన అన్ని ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులు, కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు, ట్రేడ్ యూనియన్, యువజన, విద్యార్థి, రచయితల సంఘాలు, ఇతర సంస్థలు వ్యక్తులను అభినందించింది.

క్లిష్టదశలో భారత జట్టు

53 పరుగులకు 4 వికెట్ల నష్టం

న్యూఢిల్లీ, డిసెంబరు 18

భారత్ - ఎం. సి. సి. ల మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ పోటీలో నేడు ఆట ముగిసే సమయానికి భారత జట్టు అత్యంత క్లిష్టపరిస్థితిలో వుంది ఆట ముగిసే సమయానికి భారత జట్టు కేవలం 53 పరుగులకు 4 వికెట్లను కోల్పోయింది.

జాన్‌లీవర్ బౌలింగ్ ముందు భారత్ ఆటగాళ్ళు ఎందుకు కొరగాకుండా పోయారు.

టీ విరామసమయానికి రెండు నిమిషాల ముందుగా ఎం.సి.సి జట్టు 381 పరుగులకు ఆలౌట్ అయింది.

నిన్న ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసిన ఎం.సి.సి జట్టు నేడు ఆట ప్రారంభించిన తరువాత మొదటి గంటలో క్రిస్‌ఓల్డ్ వికెట్‌ను కోల్పోయింది.

క్రిస్‌ఓల్డ్ 15 పరుగులు చేసి బేడీ బౌలింగులో అవుటయ్యారు.

ఆటతరువాత మొదటిసారిగా టెస్టుపోటీలో పాల్గొంటున్న జాన్‌లీవర్ అద్భుతంగా ఆడారు. లీవర్, అమిస్‌లు కలిసి 8 వ వికెట్టుకు 93 పరుగులు చేశారు. నిన్న ఆట ముగిసే సమయానికి 100 పరుగులతో అజేయంగావున్న అమిస్ 179 పరుగులు చేసి వెంకటరాఘవన్ బౌలింగ్‌లో [illegible] తరువాత [illegible] బేడీ బౌలింగ్‌లో అవుటయ్యాడు. జాన్‌లీవర్ 53 పరుగులు చేసి చంద్రశేఖర్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

లంచ్‌కి ముందు భారత బౌలర్లు బాగా బౌల్ చేసి పరుగులు యివ్వలేదు. అయితే పిచ్ అనుకూలంగా లేకపోవడంవల్ల యం. సి. సి. ఆటగాళ్ళు భారత స్పిన్నర్ల దాటిని తట్టుకోగలిగారు. అయితే లంచ్ తరువాత యం.సి.సి. బాట్స్‌మన్ విజృంభించి భారత బౌలర్లకు నిరుత్సాహం కలిగేలా చేశారు. టీ విరామ సమయానికి కొద్ది నిముషాల ముందుగా ఎం. సి. సి మొదటి ఇన్నింగ్ ముగిసింది.

భారత్ మొదటి ఇన్నింగ్‌ను సహజంగానే గవాస్కర్, అంజుమన్ గయక్వాడ్‌లు ప్రారంభించారు.

యం. సి. సి. బౌలర్లు జాన్ విల్లిస్ క్రిస్ ఓల్డ్‌లు బౌలింగ్ ప్రారంభించారు.

మొదట గవాస్కర్, అంజుమన్ గాయక్వాడ్‌లు ఎం సి.సి ఫాస్టు బౌలర్లను చక్కగా ఎదుర్కొన్నారు.

విల్లిస్ 2ఓవర్లుబౌల్ చేసిన తరువాత ఆయన స్థానంలో జాన్ లీవర్‌ను ఎం. సి. సి. కెప్టెన్ ప్రవేశపెట్టారు: లీవర్ గయక్వాడ్ బలహీనతను గమనించి, అందుకనుగుణంగా బౌల్‌చేసి, గయక్వాడ్ వికెట్‌ను (ఎల్. బి. డబ్ల్యు) తీసుకున్నారు. అటుతర్వాత వచ్చిన మొహిందర్ అమరనాథ్ ఒక్క పరుగు కూడా చేయకుండా లీవర్ బౌలింగ్‌లోనే అవుటయ్యాడు.

దీనితో భారతజట్టును ఆదుకొనే బాధ్యత గవాస్కర్, విశ్వనాథలపై పడింది. అయితే విశ్వనాథ్ కేవలం మూడు పరుగులు చేసి లీవరు బౌలింగ్‌లోనే అవుట్ కావడంతో విశ్వనాథ్‌మీద పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి. విశ్వనాథ్ తరువాతవచ్చిన వెంకటరాఘవన్ ఒక్క పరుగుకూడా చేయకుండా లీవర్ బౌలింగ్‌లోనే అవుటయ్యాడు.

ఆట తరువాత వచ్చిన బ్రిజేష పటేల్ గవాస్కర్ కలిసి చివరిదాకా వున్నారు. ఆట ముగిసే సమయానికి గవాస్కర్ 22 పరుగులతో, పటేల్ 2 పరుగులతో ఆడుతున్నారు. మొత్తం 90 నిమిషాలలో భారత్ జట్టు 53 పరుగులు చేయగలిగింది.

ఎం. సి. సి. బౌలర్ జాన్‌లీవర్ కేవలం 10 బంతులలో మూడు పరుగులు మాత్రం యిచ్చి నాలుగు వికెట్లు తీసుకున్నాడు.

ఒరిస్సా కాంగ్రెస్ నాయకుల ప్రకటన ప్రధానికి అందజేత

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని పేరును సూచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ రాష్ట్రానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు విడుదల చేసిన సంయుక్త ప్రకటనను ప్రధాన మంత్రికి అందచేయడం జరిగింది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలే నేటి వుదయం భువనేశ్వర్ నుండి తిరిగి వచ్చిన తరువాత ప్రధానిని కలుసుకొని సంయుక్త ప్రకటనను అందచేశారు. ప్రకటన ప్రతిని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా కూడా అందచేశారు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై తమ అంచనాను శ్రీయుతులు అంతూలె, ఓంమెహతాలు కాంగ్రెస్ అధ్యక్షునికి వివరించారు.

జి. డి. ఆర్. ప్రధానితో గోఖలే చర్చలు

బెర్లిన్, డిసెంబరు 18

ప్రస్తుతం తూర్పుజర్మనీలో పర్యటిస్తున్న భారత న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నిన్న జి డి.ఆర్ ప్రధానిని కలుసుకుని చర్చలు జరిపారు.

ద్వైపాక్షిక సంబంధాలపై ఇటీవల భారత్, జి. డి. ఆర్. లు కుదుర్చుకున్న ఒప్పందంపై వారు చర్చలు జరిపారు.

న్యాయ వ్యవహారాలతోసహా వివిధ సామాజిక రంగాలలో రెండు దేశాల మధ్య సహకారాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు.

ప్రస్తుతం జి. డి. ఆర్.లో పర్యటిస్తున్న న్యాయవాదుల ప్రతినిధివర్గానికి శ్రీ గోఖలే నాయకులు.

మధ్యప్రదేశ్ న్యాయశాఖమంత్రి శ్రీ కె. పి. సింగ్, జి. డి. ఆర్. న్యాయశాఖ మంత్రి శ్రీ హాన్స్ జోకిసులు కూడా చర్చల్లో పాల్గొన్నారు.

బ్రెజ్నెవ్, కాదర్ చర్చలు

మాస్కో, డిసెంబర్ 18

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిద్ బ్రెజ్నెవ్ హంగేరీ సోషలిస్టు వర్కర్స్ పార్టీ ప్రథమ కార్యదర్శి జానోస్ కాదర్‌లు నేడు చర్చలు జరిపారు.

రెండు దేశాల మధ్య మరింత సహకారావకాశాలపై వారు అభిప్రాయాలను వెల్లడించారు. సామరస్య అభివృద్ధికి ప్రపంచ కమ్యూనిస్టు, కార్మికోద్యమాలపై ప్రస్తుత సమస్యలను వారు సమీక్షించారు.

బ్రెజ్నెవ్‌కు హంగేరీ అవార్డు

బ్రెజ్నెవ్ 70 వ జన్మదినోత్సవం సందర్భంగా హంగేరీ అత్యున్నత అవార్డును జానోస్ కాదర్ నేడు బ్రెజ్నెవ్‌కు సమర్పించారు.

ప్రపంచ శాంతి, సోషలిస్టు దేశాల ఐక్యత సోవియట్ హంగేరీ స్నేహ సహకారాలను మరింతగా పటిష్ట పరచడంలో బ్రెజ్నెవ్ చేసిన కృషికి ఈ అవార్డు యివ్వబడింది.

ఫిన్లాండ్ అధ్యక్షునితో చర్చలు

ఫిన్లాండ్ అధ్యక్షులు ఉర్హోకాలేవా, బ్రెజ్నెవ్‌లు నేడు క్రెమ్లిన్‌లో చర్చలు జరిపారు.

ద్వివక్ష సంబంధాలు, పలు అంతర్జాతీయ సమస్యలను వారు చర్చించారు;

యూరప్‌ను శాంతి మండలంగా చేసేందుకు మంచి పొరుగు సంబంధాలకు సమానత్వ ప్రాతిపదికపై యూరప్ ఖండంలోని దేశాలన్నీ ప్రయత్నించాల్సిన అవసరమున్నదని వారిద్దరూ అభిప్రాయపడ్డారు.

బ్రెజ్నెవ్‌ను చర్చల్లో అధ్యక్షులు నికో [illegible]

ఇతర ప్రాంతాల్లో 12మందికి వృత్తి విద్యావకాశం

విద్యా మంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 18

ప్రపంచ తెలుగు మహాసభల ఫలితంగా విదేశాలలో రాష్ట్రేతర ప్రాంతాలలో వృత్తి విద్యా కోర్సుల నభ్యసించేందుకు 12మంది తెలుగు విద్యార్థులకు అవకాశం లభించిందని విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు నేడిక్కడ సచివాలయంలో పత్రికా విలేకరులకు చెప్పారు.

ఇందులో ఆరు సీట్లు ఇంజనీరింగ్‌కూ, ఆరు సీట్లు వైద్య కోర్సులకు చెందినవన్నారు.

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల నుండి ఒక్కొక్కరిని, ఆంధ్ర, ఉస్మానియా, కర్నూలు మెడికల్ కాలేజీలనుండి మెడికల్ సీట్లకు ఎన్నిక జరుగుతుందని ఆయన అన్నారు.

మెడికల్ కోర్సుకు మాత్రం మూడుసీట్లు విదేశాల్లో, మరో మూడు యితర రాష్ట్రాల్లో అవకాశం వుంది

ప్రధానితో శ్రీ రే చర్చలు

శ్రీమతి శతపథి ఆదర్శం పాటించవలసిందిగా శ్రీ రే కు మంత్రివర్గ సహచరుల సలహా?

న్యూఢిల్లీ: డిసెంబర్ 18

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే నేటి మధ్యాహ్నం ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితిపై తన అభిప్రాయాలను ఆయన శ్రీమతి గాంధీకి వివరించినట్లు తెలియ వచ్చింది.

మంత్రుల పత్రికా గోష్ఠి

కలకత్తా, డిసెంబరు 18

ప్రజలు, రాష్ట్రం శ్రేయస్సు దృష్ట్యా ముఖ్య మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే,నందినీ శతపథి ఆదర్శాన్ని పాటించాలని పశ్చిమ బెంగాల్ విద్యుత్‌శాఖమంత్రి శ్రీ ఎ. గనీఖాన్ చౌదరి నిన్న యిక్కడ పత్రికలవారితో అన్నారు.

పత్రికా సమావేశంలో మరో సీనియర్ మంత్రి డాక్టర్ జైనల్ అబీ పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరి వెళ్ళబోయే ముందు శ్రీ రే, రైటర్స్ బిల్డింగ్‌లో పత్రికలవారితో తాను ఢిల్లీ వెళుతున్నానని, చెప్ప వలసింది ఏమీ లేదని అన్నారు.

రేపు సాయంత్రం తిరిగి వస్తానని చెప్పారు.

గోర్షికోవ్ స్వదేశ పయనం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

భారతదేశంలో వారం రోజుల పాటు పర్యటన జరిపిన సోవియట్ డిప్యూటీ రక్షణ మంత్రి, నౌకా దళాధిపతి అడ్మిరల్ గోర్షికోవ్ నేడు స్వదేశానికి తిరిగి వెళ్ళారు.

గోర్షికోవ్ వెంట ఆయన సతీమణి కూడా వున్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో భారత నౌకా దళాధిపతి అడ్మిరల్ జాల్‌కర్ సెట్జి, ఆయన భార్య, సీనియర్ నౌకా దళాధికారులు గోర్షికోవ్‌కు వీడ్కోలు చెప్పారు.

సోవియట్ విమానంలో ఎక్కేముందు గోర్షికోవ్ నౌకా దళం ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించారు. తాష్కెంట్ మీదుగా ఆయన మాస్కోకు వెళతారు.

భారత-సోవియట్ నౌకా దళాల మధ్య పెంపొందుతున్న సహకారంపట్ల గోర్షికోవ్ హర్షం వెలిబుచ్చారు.

ప్రస్తుతం భారత దేశంలో ఆయన జరిపిన సుహృద్భావ పర్యటన మూలంగా రెండు నౌకా దళాల మధ్య మైత్రీ సంబంధాలు మరింత పటిష్ఠవంతం కాగలవని గోర్షికోవ్ అన్నారు.

గిరిజన ప్రాంతాల విద్యుద్దీకరణ పథకం

రు. 75 లక్షలతో చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 18

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల విద్యుద్దీకరణకు రు. 75 లక్షల పథకాన్ని చేపట్టామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు [illegible].

అదిలాబాద్ జిల్లా హస్నాపూర్‌లో బందారా మహాసభనుద్దేశించి ఆయన ప్రసంగించారు. గిరిజనులకు విద్యా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ అవసరమైన చోట డిగ్రీ కళాశాలలు కూడా తెరవగలదని తెలిపారు.

అదిలాబాద్, శ్రీకాకుళం జిల్లాలలో మరో రెండు రెసిడెన్షియల్ స్కూళ్ళు ప్రారంభించనున్నామని వెల్లడించారు.

పాడిబండలో నీటి పారుదల పథకం

ఆసిఫాబాద్ తాలూకా పాడిబండలో రు. 6 కోట్ల నీటిపారుదల పథకానికి ఆయన నేడు శంకుస్థాపన చేశారు.

ఇది 29 గ్రామాలలో 24 వేల ఎకరాలకు నీరు సరఫరా చేయగలదు. ఈ పథకం మూడేళ్ళలో ముగిస్తుంది.

శ్రీలంకకు భారత్ నుండి 10గోబర్‌గ్యాస్‌ప్లాంట్‌లు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబర్ 18

శ్రీలంక ప్రభుత్వానికి 10 గోబర్ గాస్ ప్లాంట్‌లను భారత్ బహూకరించింది.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల అభివృద్ధి కమిషన్ ఆఫీసర్ శ్రీ హెచ్. యస్. హనుమాన్ ఈ కర్మాగారాలను తమిళనాడులో రూపొందిస్తారు. ఆయన త్వరలో శ్రీలంక వెళతారు.

1961 లో దేశమంతటా నూనె ఇంధన సంక్షోభం వచ్చినప్పుడు బొంబాయిలో ఖాదీ గ్రామ పరిశ్రమలకమిషన్ గోబర్‌గాస్ కర్మాగారాలను స్థాపించింది. ఇపుడు వీటి గురించి ఇతర దేశాలవారుకూడా వాకబు చేస్తున్నారు. బ్రిటన్, ఆస్ట్రేలియాలు గోబర్ గాస్‌పట్ల ఆసక్తి చూపాయి.

టాంజానియా (ఆఫ్రికా) లో 5 కర్మాగారాల ఏర్పాటుకు ఒక డెవలప్‌మెంటు ఆఫీసర్‌ను ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ నియమించింది.

ఈ కర్మాగారం పని తీరును పరిశీలించేందుకు ఆఫ్రికాకు చెందిన జాన్ మాఫింగా మయనా కొద్ది రోజులక్రితం హైదరాబాద్ వచ్చారు.

గోబర్ గాస్ కర్మాగారాలను పెద్ద ఎత్తున నిర్మించేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పడింది. దీనికి అధ్యక్షులుగా ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు అధ్యక్షులున్నారు, కార్యదర్శిగా బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సభ్యులుగా వ్యవసాయశాఖ పశు సంవర్ధక, పరిశ్రమల శాఖల డైరెక్టర్లు ఉన్నారు.

అన్ని జిల్లాలలో కలెక్టర్ల అధ్యక్షతన వివిధశాఖల డిప్యూటీ డైరెక్టర్లు సభ్యులుగా ఇలాంటి కమిటీలే ఏర్పరిచారు.

గృహావసరాలకు దాయాల నిర్మాణంపై గూడా ఈ కమిషన్ పరిశోధనా విభాగంఅధ్యయనం చేస్తోంది.

విశ్వనాథ రచనలకు ప్రభుత్వ సాయం

అధికార ప్రతినిధి వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 18

విశ్వనాథ రచనల ప్రచురణకు ప్రభుత్వం చేసిన సహాయం సాహిత్యానికి తప్ప ధావాలకు కాదని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ వ్యాఖ్యానించారు.

విశ్వనాథ సాహిత్యంపై ఇటీవల చెలరేగుతున్న చర్చలను వివేకరులు కొందరు ప్రస్తావించిన సందర్భంగా ప్రభుత్వ ప్రతినిధి పై వ్యాఖ్యానం చేశారు.

విశ్వనాథ సత్యనారాయణ బ్రతికి వున్నప్పుడు కానీ, ప్రభుత్వం వారి రచనల ప్రచురణకు అందించిన సహాయ మప్పుడుగాని విమర్శలేవీ రాలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన వెల్లడించారు.

ప్రభుత్వం అందించిన సహాయం కూడా రామాయణ కల్పవృక్షానికేగాని ఇతర రచనల ప్రచురణకు కాదని ఆయనఅన్నారు.

ఇందుకు ఖర్చు అయ్యే రు. 88 వేలకు గాను ప్రభుత్వం రు. 44 వేలు మంజూరు చేసి రు. 33 వేలను వారికి అందచేసాము మిగిలిన రు. 11 వేలను త్వరలో అందచేస్తామని ఆయన చెప్పారు.

రామాయణంలోని ఆరు కాండలకు గాను ఇప్పటివరకు 4 కాండల పుస్తకాల ప్రచురణ పూర్తి అయ్యిందని తెలిపారు.

మరొక ప్రశ్నకు సమాధానంగా విశ్వనాథపై పరిశోధనకు ఆయన బ్రతికుండగానే ఉస్మానియా యూనివర్శిటీ వరంగల్‌లో పీఠాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిందని ప్రభుత్వప్రతినిధి తెల్పారు.

ప్రస్తుతం చెలరేగుతున్న వాగ్వివాదాలను ప్రభుత్వం గమనిస్తూనే వున్నదని ఆయన తెలియచేశారు. (ఏ.పి.)

విద్యుత్ దొంగవాడకంపై నిఘా: అక్టోబరులో 131 దొంగ కేసులు పట్టివేత

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 18

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డుకు చెందిన నిఘా విభాగం గత అక్టోబరులో 424 సర్వీసులను తనిఖీ చేసి దొంగతనంగా విద్యుత్ వాడుతున్న 131 కేసులను పట్టివేసింది.

దొంగ వాడకం, అక్రమ పద్ధతులవల్ల బోర్డుకు రు. 15.71 లక్షల నష్టం వచ్చినట్లు అంచనా వేయబడింది

దొంగతనం జరగకుండా బోర్డు నిఘాను పటిష్టం చేసింది ఇందుకుగాను హైదరాబాదు కడప, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నాలలో నిఘా దళాలను వుంచింది.

ఏప్రిల్‌తో మొదలైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దొంగతనంగా విద్యుత్‌ను వాడుతున్న కేసులు 912 కనుగొనబడ్డాయి. వీనివల్ల అక్టోబరు అంతానికి బోర్డుకు రు. 64.45 లక్షలు నష్టమొచ్చినట్లు అంచనా వేయబడింది.

హైదరాబాదులోని చంద్రాయన గుట్టవద్ద గల ఒక మూసె, బియ్యం మిల్లు దొంగతనంగా విద్యుత్ వాడుకున్న కేసును నిఘా శాఖకు చెందిన ఇంజనీర్లు శ్రీయుతులు జి. నరసింహారావు, కె. ఎస్. ఎన్. మూర్తి ఈ నెల 7 న కనుగొన్నారు.

వినియోగదారు నెలకు సుమారు సీన్లను సంపాదించినట్లు రు. 3,99,513 బోర్డుకు ఈ దొంగతనంవల్ల నష్టంవచ్చినట్లు అంచనా వేయబడింది.

ఐ.రా.స. లో వియత్నాం సభ్యత్వం

అండ్రూయంగ్ సుముఖత

బోస్టన్, డిసెంబరు 18

ఐ.రా.స. లో వియత్నాంకు సభ్యత్వం యివ్వటానికి తాను సుముఖుడనని ఐ రా.స.లో అమెరికా రాయబారిగా నియమించబడిన అండ్రూయంగ్ తెలియచేశారు.

స్థానిక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ పై విషయాన్ని తెలియచేశారు.

వియత్నాం ను సేను బలపరుస్తున్నాను అమెరికా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఐక్య వియత్నాం ఐరాసలో చేరటమైందిగా వుండటం అవసరమని భావిస్తున్నానని ఆయన అన్నారు.

ఐ. రా. స.లో వియత్నాం సభ్యత్వాన్ని వ్యతిరేకిస్తూ ఫోర్డు ప్రభుత్వం రెండుసార్లు వీటో చేసిన విషయం పాఠకులకు విదితమే.

సియోల్, డిసెంబరు 18

భారత, దక్షిణ కొరియాల వాణిజ్య చర్చలు నేడు ముగిశాయి. ఒకే వస్తువుపై రెండుసార్లు పన్నులు విధించే పద్ధతికిస్వస్తి చెప్పటానికి త్వరలో ఒప్పందం కుదుర్చుకునేందుకు రెండు దేశాలు అంగీకరించాయని దక్షిణ కొరియా విదేశాంగశాఖ ప్రతినిధి తెలియచేశారు.

విజయవాడలో 30 ఏళ్ళనాటి 'లేఅవుట్' అమలు ప్రారంభం

సింగ్‌నగర్, బందరు రోడ్డులను కలిపేందుకు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 18

విజయవాడలో అజిత్‌సింగ్‌నగర్‌ను బందరురోడ్డుతో కలిపేందుకు 1947 నాటి లేఅవుట్‌ను పట్టణ మున్సిపాలిటీ అమలు చేయటం ప్రారంభించింది.

స్పెషల్ ఆఫీసర్ శ్రీ వి. బి. యస్. రెడ్డి నేడిక్కడ యిందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, పాంచమూర్తి రోడ్డులను కలిపే విధంగా ఒక రోడ్డు 1947లో లేఅవుట్ వుంది. కాలక్రమేణా కస్తూరిబాయిపేట, ఏలూరు రోడ్డు మధ్య సీతారామపురంలో ఆ రోడ్డు ఆక్రమించబడింది. కొన్ని టింబర్ డిపోలు కూడా వెలిశాయి. సింగ్‌నగర్‌లో వున్న వేలాది ప్రజానీకం కోసం అప్పటి లే అవుట్‌ను అమలు చేయటం ప్రారంభించామని శ్రీ రెడ్డి తెలిపారు.

లే అవుట్ ప్రకారం 60 అడుగుల రోడ్డు ఏర్పడుతుంది. స్టేడియం. విషన్ అజరయ్య స్కూలు మధ్య గల రోడ్డు కస్తూరిబాయిపేట కొండగుహ, డాక్టర్ వి.రామానాయుడుహాస్పటల్ ముందుగల రోడ్డును సీతారామపురంలోగల పాత స్థలాలగుండా ఏలూరురోడ్డు వరకు పొడిగిస్తారు. కనకదుర్గ టాకీస్ వెనకవైపు నుంచిదానిని బ్రహ్మానందరెడ్డి బ్రిడ్జికి కలుపుతారు. బ్రిడ్జి ఎదురుగా ప్రస్తుతం వున్న రోడ్డును 60 అడుగుల వెడల్పు చేస్తారు. దానిని కనకదుర్గ మాన్యం గుండా రైల్వే మాన్యం దాటి సత్యనారాయణపురం. రైల్వే వ్యాగన్స్ మధ్యగుండా ఏలూరు కాల్వకు కలుపుతారు. అక్కడ బ్రిడ్జినినిర్మించి సింగ్‌నగర్‌కు కలుపుతారు. ఈ పథకం అమలు చేయటం ప్రారంభించామని, బ్రిడ్జి పని త్వరలో ప్రారంభం కాగలదని స్పెషల్ ఆఫీసరు చెప్పారు.

దీని వలన వేలాది సింగ్‌నగర్ వాసులు ఏలూరు, బందరురోడ్డు ప్రాంతాలకు తక్కువ దూరంలో చేరుకోవచ్చు.

పింగళి వెంకయ్య రోడ్డు

జాతీయపతాక నిర్మాత పింగళి వెంకయ్య స్మారకంగా ప్రస్తుతం అనధికారికంగా "డోర్నకల్ రోడ్డు"గా పిలవబడుతున్న రోడ్డును పింగళి వెంకయ్యరోడ్డుగా పేరిడినట్లు శ్రీ రెడ్డి చెప్పారు. మున్సిపల్ కౌన్సిల్ యీ మేరకు ఒక తీర్మానం చేసిందన్నారు

పాయకాపురంలో పేదలకు స్థలాలు

500 మంది పేదకుటుంబాలకై పాయకాపురంలో సేకరించేస్థలం లేఅవుట్‌కు అనుమతి లభించినట్లు ఆయన చెప్పారు.

14వ శతాబ్దపు తెలుగు తామ్ర పత్రాలు

అనంతపురం, డిసెంబర్ 18

కదిరి తాలూకా కటారుపల్లి గ్రామంలో ఇటీవల గోడ్డు వేయడానికి జరిగిన త్రవ్వకాలలో అయిదు తామ్ర పత్రాలుగల ఒక పాత్ర లభ్యమైంది. ఇవి విజయనగరమును పాలించిన మొదటి వంశపు చరిత్రను తెలియచేస్తున్నాయని యిక్కడి పురావస్తు శాఖ మ్యూజియం అధికారి శ్రీ జి. జవహర్ లాల్ తెలియచేస్తున్నారు.

ఇవి 14 వ శతాబ్దానికి చెందినవని వానిపై తెలుగు లిపి వుందని ఈ అధికారి తెలిపారు.

ఈ పత్రాలు భూమి దానానికి సంబంధించినవని, 1338 లో శ్రీ తిమ్మిశెట్టి కుమారుడయిన శ్రీ దాసానిశెట్టికి భూమి దాన మిచ్చినట్లు వీనిలో వుంది.

ఆ కాలంలో విజయనగరాన్ని వీర హరిహర రాయ కుమారుడైన వీర దేవరాయ పాలించాడు.

ఈ పత్రాలు కదిరి తాలూకాలోని పరిసర ప్రాంతాలకు చెందిన ఆనాటి చరిత్రను తెలుసుకునేందుకు చాలా ఉపయోగపడుతాయని ఆయన అన్నారు.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

Opp IITownPolice stn., Dabagardens, VISAKHAPATNAM-4. | Opp.KammaHostel, Governorpet, VIJAYAWADA-2 | 110, S. D. Road, Paradise X Roads, SECUNDERABAD-3

ఈ దిగువ ఇంజనీరింగ్ కోర్సులకు
ఉద్యోగులకు, నిరుద్యోగులకు. Postal/Personal శిక్షణ పొందుటకు ప్రవేశము కలదు. ప్రాస్పెక్టసు వెల రు. 4/- నగదు లేక M. O ద్వారా.

1. A. M. I.E. :-స్టూడెంటుషిప్. సెక్షన్ 'A'. & 'B'.
2. A.M.I.E.T.E. (ఎలక్ట్రానిక్స్):- స్టూడెంట్‌షిప్. సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S.I. (ఏరోనాటికల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I.I.Chem. E. (కెమికల్):- స్టూడెంట్‌షిప్. పార్టు. I & II
5. I. E. R. E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజనీరింగ్) (U. K)

పై కోర్సులన్నీ ఉన్నత ప్రభుత్వోద్యోగాలకు B. E తో సమానము.

6. A. M. I. A. E. (ఆటోమొబైల్):- స్టూడెంట్‌షిప్. సెక్షన్ 'A & 'B'
7. L.C.E.L.M.E.,L.E.E & L.E.C.E. :- (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)

ప్రవేశ అర్హత:- మెట్రిక్. ఇంటర్‌మీడియట్. డి. యస్ సి. డిప్లొమా.
మెట్రిక్ కానివారు దిగువ కోర్సులకు అర్హులు.

8. Automobile Mechanic. 9. Refrigeration & Air-Conditioning. 10. Draughtsman. 11. I.T.I. Standard:- (a) ఆటోసర్వీసింగ్ (b) కార్పెంటరీ (c) వెల్డింగ్ (d)ఎలక్ట్రిక్ వైరింగ్

సౌకర్యములు:- లైబ్రరీ. ప్రాక్టికల్స్ మరియు హాస్టల్ వసతి.

ఆఫీసు వేళలు :
9 A.M. to 1 P.M. &
5 P.M. to 8 P.M.
ఆదివారము : 9 A.M. to 2 P.M.

ప్రిన్సిపాల్
B. N. REDDY, B.E;M.I.E. (I).
చీఫ్ ఇంజనీర్ (Retd.)
సికింద్రాబాద్.

గమనిక : తరగతుల ప్రారంభ తేదీలు : సికింద్రాబాదు 22_12_76
విజయవాడ, విశాఖపట్నం 27_12_76

విశాలాంధ్ర

1976 డిసెంబరు 19 ఆదివారం

పెట్రోలు ధర హెచ్చింపు

పెట్రోలియం ఉత్పత్తి, ఎగుమతి దేశాల సంస్థ కొంత కాలం తర్జన భర్జనలు జరిపిన పిమ్మట చివరికి నూనె ధరను 15 శాతం పెంచడానికే నిర్ణయించింది. 15 నెలల తర్వాత తిరిగి హెచ్చింపబడిన ఈ ధరలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. 1977 జనవరి 1 నుండి 10 శాతం, తిరిగి జులై 1 నుండి మిగిలిన 5 శాతం అమల్లోకి వస్తుంది. పదమూడు సభ్య దేశాలున్న ఈ సంస్థ తాజా నిర్ణయం 11 దేశాలకే వర్తిస్తుంది. కాగా ధర హెచ్చింపుకు సంబంధించి యితరులతో విభేదిస్తున్న సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లు మాత్రం ఈ పెంపుదలను 5 శాతం మేరకే పరిమితం చేయడానికి అంగీకరించబడింది.

ఆధునిక పారిశ్రామిక యుగంలో పెట్రోలుకున్న అనేక విధాల ఉపయోగాల దృష్ట్యా పై నిర్ణయం వినిమయ దేశాలకు అదనపు భారంగా వుంటుందనడం నిస్సందేహం. మూడేళ్ళక్రితం తొలిసారిగా నూనె ఉత్పత్తి దేశాలు సమైక్యమై సమిష్టిగా వ్యవహరించి తమ సహజ సంపదయైన ముడినూనెధర విషయమై జయప్రదంగా నిర్ణయాలు తీసుకొన్నపుడు ప్రప్రథమంగా ప్రపంచం ఈ సమస్య నెదుర్కొంది. "ఇంధన సంక్షోభం" అన్నది అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలతో సహా అనేక దేశాలను చుట్టబెట్టింది. వివిధ రంగాలలో పెట్రోలుకు ప్రత్యామ్నాయాలకై తీవ్రమైన అన్వేషణ ప్రారంభమైంది.

ఇంతకాలం ముడి నూనెను కారు చౌకగా కొని విపరీతమైన లాభాలను గడిస్తూ తమ బహుళజాతి సంస్థలద్వారా నూనె ఉత్పత్తి దేశాలను కొల్లగొడుతున్న సామ్రాజ్యవాదులకు యిది కన్నెర్ర కలిగించింది. అమెరికా అధ్యక్షుడు ఫోర్డు, విదేశాంగ మంత్రి కీసింగర్ నూనె సమస్యను రాజకీయ ఆయుధంగా వినియోగిస్తే సైనిక జోక్యం చేసుకోవలసి వస్తుందని ఒపెక్ (నూనె ఎగుమతి) దేశాలను బెదిరించారు కూడా. సామ్రాజ్యవాదం ప్రపంచ పరిణామాలను నిర్ణయించగల ఆధిపత్య స్థితిని కోల్పోయిందన్న నేటి వాస్తవం ఈ సందర్భంగా స్పష్టంగా వెల్లడైంది. బెదిరింపులు, అదిరింపులు సరకు చేయక ఒపెక్ దేశాలు సామ్రాజ్యవాదుల సవాల్‌ను గట్టిగా ప్రతిఘటించి నిలదొక్కుకొన్నాయి.

వాస్తవానికి నూనె ధరల సమస్య స్వభావం ఆ ఒక్కదానికే పరిమితమైనదికాదు. ముడి సరుకు ఉత్పత్తిదార్లుగా, ఎగుమతి దార్లుగా తమ సహజ ఖనిజ, వ్యవసాయోత్పత్తులను అంతర్జాతీయ విపణిలో గిట్టుబాటు కాని ధరకు తెగనమ్ముకొని తిరిగి పారిశ్రామికోత్పత్తుల దిగుమతిదార్లుగా అధిక మూల్యం చెల్లించి రెండు విధాలా గుత్త పెట్టుబడి దోపిడీకి గురవుతున్న వర్ధమాన దేశాలన్నీ ఎదుర్కొంటున్న సమస్యే యిది. ఎగుమతి, దిగుమతుల వాణిజ్యంలో అంతర్జాతీయ గుత్త పెట్టుబడి సంస్థలకున్న కీలక పాత్ర వల్లనే ఈ అసమానతలతో కూడుకొన్న దోపిడీ వ్యవస్థ కొనసాగుతోన్నది. వర్ధమాన దేశాలకు ఎగుమతి దిగుమతుల్లో న్యాయం కలగాలంటే ఈ వ్యవస్థ స్థానే సమాన ప్రాతిపదికపై నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు అనివార్యం. గతంలో నూనె ధరల పెంపువల్ల సాధించిన అదనపు రాబడి అంతా తాము చేసుకొంటున్న దిగుమతుల వ్యయం పెరిగి హరించుకుపోయి తిరిగి ఈనాడు ధర పెంచవలసి వచ్చిన ఒపెక్ దేశాల అనుభవమే యిందుకు ప్రత్యక్ష నిదర్శనం.

ఒపెక్ దేశాల నిర్ణయంవల్ల యిప్పుడే అంతంత మాత్రంగా వున్న కామన్ మార్కెట్ దేశాల - అందులోనూ అసలే అస్తుబిస్తుగా వున్న బ్రిటన్, ఇటలీవంటి - ఆర్థిక వ్యవస్థలు తీవ్ర సంక్షోభానికి గురి అవుతాయి. వాటితోబాటు వర్ధమాన దేశాలతో సహా యితర వినిమయ దేశాల పరిస్థితికూడా యిబ్బందికరంగా తయారవుతోంది. భారతదేశంలో నూనె ఉత్పత్తికి సంబంధించి యిటీవల పరిస్థితి కొంత ఆశావహంగా వున్నా యింకా కొంతకాలం దిగుమతులపై ఆధారపడక తప్పని స్థితిలోనే వుంది. ఈ దిగుమతులకై తాజాగా ఒపెక్ నిర్ణయంమేరకు విలువైన విదేశీ మారకంలో రు. 150 కోట్ల వరకు అదనంగా హెచ్చించడం అవసరమవుతుందని అంచనా. ఏదేశమైనా ఆ యా రంగాలలో స్వావలంబన, స్వయంసమృద్ధి లక్ష్యాల సాధనకై జరిగే కృషితోబాటు అందరికీ న్యాయం కలుగచేసే నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకై ప్రయత్నాలు తీవ్రతరం చేసి దానిని సాధించినపుడే యిలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యం.

సంస్కృత ప్రవేశ పరీక్షలు

హైదరాబాద్, డిసెంబరు 17

రివైజ్‌డ్ పథకం. సిలబస్ క్రింద సంస్కృత ప్రవేశపరీక్షలను యస్.యస్.సి. పరీక్షలతో పాటుగా వచ్చే మార్చిలో నిర్వహించబడతాయని నేడిక్కడ ప్రకటించబడింది

పరీక్షఫీజు రు 25లు ఫైన్ లేకుండా జనవరి 10 లోపుగా చెల్లించవచ్చు రు 3లు ఫైన్‌తో జనవరి 20వ తేదీ లోపుగా ఈ ఫీజు చెల్లించవచ్చు.

రాజమండ్రి, మచిలీపట్నం, తెనాలి, తిరుపతిలలో ఈ పరీక్షలు నిర్వహించబడతాయి.

లైబ్రరీ సైన్సులో శిక్షణా తరగతులు

హైదరాబాద్, డిసెంబరు 18

గత 8 నుండి లైబ్రరీ సైన్సులో శిక్షణ తరగతులను సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్సు నిర్వహిస్తుంది

అడ్మిషన్లకు ఆఖరు తేదీ డిసెంబరు 30 వరకు పొడిగించబడింది.

అడ్మిషన్ ఫారాలు, సిలబస్. ఇతర వివరాలు ప్రభుత్వ దారుల హాస్టళ్లు, దావర్ హాట్. అబిడ్‌రోడ్స్, హైదరాబాద్‌నుండి సాయంత్రం 6 గంటలనుండి 9 గంటల మధ్య పొందవచ్చును.

నూతన విద్యావిధానం అమలుకై విజ్ఞప్తి : సెకండరీ విద్యా బోర్డులమహాసభచే

తిరువనంతపురం, డిసెంబరు 17

10+2+3 నూతన విద్యా పద్ధతిని యింకా ప్రవేశపెటని రాష్ట్రాలలో త్వరలో ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని భారత్‌లోని సెకండరీ విద్యాబోర్డుల ఎనిమిదవ మహాసభ ఆ యా రాష్ట్రాలబోర్డులకు విజ్ఞప్తి చేసింది.

11 ఏళ్ళ స్కూలు విద్య తర్వాత రెండు సంవత్సరాల విద్యాదశకూడా స్కూలు విద్యలోనే భాగంగా వుండాలని బుధవారం ఇక్కడ ముగిసిన మూడురోజుల మహాసభ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును అమలు చేయడానికి రాష్ట్రాలు ఒక కాలవ్యవధిని నిర్ణయించుకోవాలని మహాసభ కోరింది.

కొన్ని రాష్ట్రాలలో నిర్వహణ చిక్కుల వల్ల దీనిని కాలేజీలలో పొందుపరచినప్పటికీ వాటిని బోర్డుకు బదిలీ చేయాలని మహాసభ ఒక తీర్మానంలో పేర్కొంది.

పది సంవత్సరాల స్కూలు విద్య లక్ష్యాలు, బోధనాసిలబస్‌లు ఎన్.సి.ఇ. ఆర్.టి. రూపొందించిన సిలబస్ పరిధి లోనే వుండాలని మహాసభ పేర్కొంది.

భారత రాజ్యాంగంలో యిటీవలి పొందుపరిచిన పది ప్రాథమిక విధులను విద్యార్థులకు బోధించాలని, వాటిని తమ జీవితంలో అనుసరించడానికి ప్రోత్సహించాలని మహాసభ పేర్కొంది

స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థి మూడు భాషలు నేర్చుకునేలా ప్రొవిజన్ వుండాలని మహాసభ తెలిపింది.

ఎన్. సి. ఇ. ఆర్. టి. 100 వృత్తి కోర్సులను రూపొందించింది. పాఠశాలలలో ఈ కోర్సులను ప్రవేశ పెట్టడానికి పరిశీలించే ముందు, స్థానిక అవసరాలవల్ల యితర కోర్సులను ప్రవేశపెట్టే సమయంలో అటువంటి వృత్తి విద్యా కోర్సులను ప్రవేశ పెట్టేందుకు లభ్యమయ్యే అవకాశాలు, సౌకర్యాలు, ఆ ప్రాంతాలలో ఉపాధి, లేదా స్వయం ఉపాధి అవకాశాలు వుండేలా జాగ్రత్తవహించాలని మహాసభ పేర్కొంది.

ఇంటర్నల్ ఎసెస్‌మెంటు, గ్రేడింగ్ పద్ధతులకు సంబంధించి పరిక్షా పత్రాలను తయారుచేసేవారు ప్రత్యేకంగా శిక్షణ పొందినవారై వుండాలని, ప్రశ్నా పత్రాలతోపాటు నమూనా సమాధానాలు, మార్కులిచ్చే పద్ధతులు వివరించాలని మహాసభ ఆమోదించిన ఒక తీర్మానం పేర్కొంది.

కేంద్రబోర్డు, మధ్యప్రదేశ్, కేరళ బోర్డుల పద్ధతి నమూనాలో ప్రశ్నా పత్రాల బ్యాంకులను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని అన్ని బోర్డులకు విజ్ఞప్తి చేసింది.

ఫిజికల్ ఎడ్యుకేషన్, పని అనుభవాలకు ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రవేశపెట్టాలని మహాసభ సూచించింది.

నూతన విద్యా విధానాన్ని బోర్డులు అమలు పరచడాన్ని సమీక్షించేందుకు 1977 సెప్టెంబర్‌లో తమిళనాడులో ఒక ప్రత్యేక మహాసభను జరపాలని మహాసభ తీర్మానించింది.

వచ్చే వార్షిక మహాసభను 197 డిసెంబర్‌లో చండీఘర్‌లో జరపాలని మహాసభ నిర్ణయించింది.

రాష్ట్రాల బోర్డులు నూతన పద్ధతి క్రింద నిర్వహించే సెకండరీ స్కూల్ పరీక్షలను సమమైన పరీక్షలుగా అన్ని బోర్డులు గుర్తించాలని మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

10 సంవత్సరాల స్కూల్ విద్య చివర నిర్వహించే హైస్కూల్ పరీక్షకు హాజరయ్యేందుకు నిర్దిష్ట కనీస వయస్సు పరిమితి విధించాలని, ఆ సంవత్సరం మార్చి ఒకటవ తేదీ నాటికి 15 సంవత్సరాల వయసుగల విద్యార్థులుమాత్రమే హైస్కూల్ పరీక్షకు హాజరు కావాలని మహాసభ తీర్మానించింది.

బోర్డులు / రాష్ట్రాలచే మంచి టెక్స్ట్ పుస్తకాలను ప్రచురించడానికి కృషి అవసరమని వాటిని సకాలంలో విద్యార్థులకు అందేలా చూడాలని మహాసభ తీర్మానించింది.

ఫిన్‌లాండ్‌లో భారత రాయబారిగా శ్యామ్‌సుందర్‌నాథ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ శ్యాంసుందర్‌నాథ్ ఫిన్‌లాండ్‌లో రాయబారిగా నియమించబడ్డారు.

మేఘాలయ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

షిల్లాంగ్, డిసెంబర్ 17

కెప్టెన్ విలియంసన్ సంగ్మా నాయకత్వాన గల కాంగ్రెసు మంత్రివర్గంపై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మేఘాలయ శాసనసభ స్పీకర్ నేడు అనుమతించారు.

ఈ తీర్మానంపై రేపు చర్చ జరుగుతుంది. అఖిలపక్ష కొండనాయకులు మహాసభ సభ్యులు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు.

శాసనసభ లోపల అఖిలపక్ష కొండనాయకుల మహాసభ పక్షం పేరును కొనసాగించవచ్చునా అన్న విషయంపై కూడా రేపు రూలింగు యిస్తానని స్పీకర్ తెలిపారు. అఖిలపక్ష కొండనాయకుల మహాసభలో 13 మంది సభ్యులున్నారు.

బౌమిదిన్ ప్రమాణస్వీకారం

అల్జీర్స్, డిసెంబరు 17

అల్జీరియా అధ్యక్షులుగా బౌమిదిన్ నిన్న రాత్రి ప్రమాణస్వీకారం చేశారు.

1965 రక్తపాత రహిత తిరుగుబాటు అనంతరం బౌమిదిన్ అధికారంలోకి వచ్చారు. మొదటిసారిగా గత శుక్రవారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు.

* * *

స్కాట్‌లాండ్, వేల్స్‌లకు డొమినియన్ ప్రతిపత్తి

లండన్ : స్కాట్‌లాండ్, వేల్స్‌లకు డొమినియన్ ప్రతిపత్తి నివ్వటానికి బ్రిటన్ పార్లమెంటు నిన్న సూత్రప్రాయంగాఅంగీకరించింది

ఈ అంశంపై రిఫరెండం జరిగిన అనంతరం యీ డొమినియన్ ప్రతిపత్తినివ్వటం జరుగుతుంది.

* * *

నదిలో బస్సుపడి 90 మంది ప్రయాణీకుల మృతి

లెసోథో ప్రయాణీకులతో క్రిక్కిరిసిన బస్సు వరదనీటితోపొంగుతున్న నదిని దాటుతుండగా నదిలోపడిపోయి 90 మందిప్రయాణీకులు చనిపోయారు.

ఆర్థిక కార్యక్రమం అమలుకు తోడ్పాటుగా కార్మికుల ప్రదర్శన

ఐ. ఎన్. టి. యు. సి. ఆధ్వర్యాన

హైదరాబాదు, డిసెంబరు 17

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 20 అంశాల కార్యక్రమానికి తోడ్పాటును ప్రకటిస్తూ నిన్న ఐ. ఎన్. టి. యు. సి. ఆధ్వర్యాన బాలానగర్ పరిశ్రమల ప్రాంతంలో ప్రదర్శన జరిగింది.

ప్రదర్శకుల నుద్దేశించి కేంద్ర పౌర సరఫరాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు ప్రసంగిస్తూ ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు కార్మికులు పూర్తి తోడ్పాటునివ్వాలని కోరారు.

శ్రీ వెంకటస్వామి ప్రసంగిస్తూ ఐ. ఎన్. టి. యు. సి కార్యకర్తల్లో సాధించబడిన ఐక్యతవలన ప్రతిష్ట పెరిగిందని, పరిశ్రమల యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యం ఎంతో మెరుగ్గా వుందని అన్నారు.

కార్మికమంత్రి శ్రీఅంజయ్య ప్రసంగిస్తూ కార్మికుల పరిస్థితిని మెరుగు పరచడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరిస్తూ కనీస వేతనాలు, ఉచిత భోజన సౌకర్యం కల్పించే పథకాలు సిద్ధంగా వున్నాయని అన్నారు.

పారిశ్రామిక కార్మికులకు గృహవసతి కల్పించే విషయమై యాజమాన్యాలతో తాను చర్చించుతున్నానని. ఇందువల్ల కార్మికులు రిటైరైన తరువాత తమ స్వంత గృహాల్లో వుండే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

ప్రస్తుతం ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తలు సాధించిన ఐక్యత మరింత ముందుకు సాగడానికి అవకాశం కల్పిస్తుందని అన్నారు.

శ్రీయుతులు బి ఈశ్వర్, (ఎం. ఎల్. ఎ.), షానవాజ్‌ఖాన్ (ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు), నాగం కృష్ణారావులు కూడా ప్రసంగించారు.

పత్తి కొనుగోలు పథకం క్రింద రు. 30 కోట్లలాభం

నాగపూర్. డిసెంబరు 17

1974 – 75 పత్తి సీజన్‌లో ప్రభుత్వ కొనుగోలు పథకం క్రింద రు. 39.85 కోట్లు లాభం వచ్చినట్లు మహారాష్ట్ర సహకార మంత్రి శ్రీ ఎస్. బి. పాటిల్ నిన్న శాసనసభలో చెప్పారు.

బ్రెజ్నెవ్‌కు ప్రధాని జన్మదిన శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నెవ్ 70 వ జన్మదినోత్సవ సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధి నేడు అభినందన సందేశం పంపారు.

"మీ 70 వ జన్మదినోత్సవ శుభ సమయాన నాతోపాటు భారత ప్రజలూ, ప్రభుత్వమూ శుభాభినందనలు అందజేస్తున్నారు. మన రెండు దేశాల స్నేహ సహకారాలకూ, ప్రపంచ శాంతికి మీరుచేసిన సేవను మేము ఘనంగా చూసుకుంటాం. మీరు మరిన్ని సంవత్సరాలు సోవియట్ ప్రజలకు సేవ చేయాలని కాంక్షిస్తున్నాం."

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సమావేశం ముగింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

రెండు రోజులపాటు జరిగిన కమ్యూనిస్టేతర ప్రతిపక్షపార్టీల సమావేశం నేడు ముగిసింది. అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం ఏర్పడిన రాజకీయ పరిస్థితిని పరిణామాలను సమీక్షించేందుకు ఈ సమావేశం జరిగింది. పార్లమెంటులోని జనతా ఫ్రంట్ గ్రూపు నాయకులు శ్రీ హెచ్. ఎం. పటేల్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సమావేశానికి సిండికేట్, బి. ఎల్. డి. జనసంఘ్, సోషలిస్టు, డి. యం. కె. పార్టీల నాయకులు, కొంతమంది ఇండిపెండెంట్లు హాజరయ్యారు.

ప్రభుత్వంతో సంప్రదింపులు జరపటానికి ప్రతిపక్షాలు సిద్ధంగా వున్నాయని శ్రీ పటేల్ విలేకరులకు తెలియజేశారు.

ఈ దిశగా వ్యక్తిగతంగా కొంత కృషి జరిగిందని, నవంబరు 26 వ తేదీన తాను ప్రధాన మంత్రికి లేఖ వ్రాశానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సమాధానంకోసం ఎదురుచూస్తున్నామని అన్నారు.

సిండికేట్, బి. ఎల్. డి జనసంఘ్, సోషలిస్టు పార్టీలతో ఐక్యపార్టీ ఏర్పాటుకు గల అవకాశాలను గురించి ప్రశ్నించగా విధానాలు, కార్యక్రమాలపై "అంగీకారానికి రావడం ఇప్పుడు మాకుసాధ్యమని అన్నారు. నిన్నటి ప్రకటన ఈ దిశగా ఒక సూచన అని ఆయన అన్నారు.

పరిష్కరించు కోవాల్సిన సమస్యలు మరి కొన్ని వున్నాయని, అయితేఅవిఅంతక్లిష్టమైన స్వభావం కలవికావని అన్నారు.

బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితి

గత వారం ఘటనలపై ఇజ్వెస్తియా వివరణ

మాస్కో, డిసెంబరు 17

బంగ్లాదేశ్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నదని ఇటీవల కాలంలో జరిగిన పరిణామాలు తెలియచేస్తున్నాయని సోవియట్ దిన పత్రిక ఇజ్వెస్తియా పేర్కొంది.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య 5 వ వార్షికోత్సవం సందర్భంగా నిన్న ఒకవ్యాఖ్యాన్ని ప్రచురిస్తూ అలీన ఉద్యమంలో వున్న ప్రగతిశీల వైఖరినుండి బంగ్లాదేశ్ వెనక్కు వెళుతున్న సూచనలు కనిపిస్తున్నాయని ఇజ్వెస్తియా పేర్కొంది. అంతర్జాతీయ సంబంధాలలో బలప్రయోగాన్ని నిషేధించాలనే సోవియట్ ప్రతిపాదనపై ఐరాసలో జరిగిన ఓటింగ్‌లో బంగ్లాదేశ్ పాల్గొనకపోవటం వల్ల ఇజ్వెస్తియా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది.

గత వారం దేశంలో జరిగిన ఘటనలు అక్కడ పరిస్థితి యింకా ఉద్రిక్తంగావున్నదని తెలియచేస్తున్నాయి. ప్రజాతంత్ర ప్రగతిశీలకులపై దాడిని ప్రారంభించేందుకు సన్నద్ధమైన కొన్నివర్గాలు యీ పరిస్థితిని ఉపయోగించుకునే నిజమైన ప్రమాదం వున్నది

బయటివారి తోడ్పాటుతో మితవాద, అతివాద తీవ్రవాద శక్తులు చురుకుగా వ్యవహరిస్తున్నాయి. బంగ్లాదేశ్ విదేశాంగవిధానంపై దీని ప్రభావం కనిపిస్తున్నది. ఈ విషయాన్ని సంక్లిష్టమైన ఘటనల పరిణామం తెలియజేస్తున్నది.

ఉపఖండంలో బలాల సమతూకాన్ని మార్పు చేసేందుకుగాను ప్రజా వ్యతిరేక శక్తులను బలపరచడం, ఆర్థిక సహాయం అందించడం ద్వారా బంగ్లాదేశ్ రిపబ్లిక్ ఆవిర్భవించిన మొదటి రోజులనుండి సామ్రాజ్యవాదులు కుట్రలు, కుహకాలు పన్నుతున్నారు.

ఈ వ్యతిరేక అంశాలు అనేకసార్లు యువ రిపబ్లిక్‌ను రాజకీయ సంక్షోభాలలోకి నెట్టాయి.

అయితే అదేసమయంలో సైన్యంలోను, ప్రజలలోను బలమైన దేశభక్తియుత శక్తులున్నాయి. జాతీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించేందుకు మరింతగా సంఘటితం చేసుకొనేందుకు యీ శక్తులు కృషి చేస్తున్నాయ"ని ఇజ్వెస్తియా వివరించింది.

స్వాతంత్ర్య దినోత్సవాలు

బంగ్లాదేశ్‌లో నిన్న స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకున్నారు.

ప్రభుత్వ భవనాలపైనా, ప్రైవేట్ భవనాలపైనా పతాకాలు ఎగురవేశారు. సైనిక కవాతులు జరిగాయి.

ఢాకాలో అధ్యక్షులు సయీమ్ నగర శివార్లలో వున్న మృతవీరుల స్మారక చిహ్నం వద్ద పూల మాలలు వుంచారు.

నూలు సరఫరాకై మిల్లులతో చర్చలు

మద్రాసు, డిసెంబరు 17

ఎగుమతి ప్రాతిపదికగా గల చేనేత వస్త్రాల వుత్పత్తి యూనిట్లకు నిర్ణీతధరలకు నాణ్యతగల నూలును సరఫరాచేసే విషయమై చేనేత ఎగుమతుల ప్రోత్సాహక మండలి ప్రస్తుతం జౌళి మిల్లులతో సంప్రదింపులు జరుపుతోంది.

కోయంబత్తూరు ప్రాంతంలోని మిల్లులతో ప్రోత్సాహక మండలి ఉపసంఘం చర్చలు జరుపుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ చేనేత అభివృద్ధి కమీషనర్ శ్రీ మణి నారాయణస్వామి నేడిక్కడ చెప్పారు.

ఎగుమతులు స్పష్టమైన ధరల ప్రాతిపదికగా వుండేందుకు అర్ధసంవత్సర కాంట్రాక్టుల కోసం మండలి ప్రయత్నిస్తోందని ఆయన ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు. నూలు ప్రమాణాలు, సకాలంలో సరఫరా చేయడంపై మిల్లుల నుండి హామీలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ విషయంలో మిల్లుల నుండి మంచి ప్రోత్సాహం లభిస్తుందని, సహకార సంఘాలు, జౌళి కార్పొరేషన్‌లు, కొన్ని ప్రయివేట్ మిల్లులు నెలకు 4 వేల బేళ్ల అవసరమని ప్రాథమిక అంచనాలు వేయగా 20 వేల బేళ్ళ సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయని శ్రీ నారాయణస్వామి చెప్పారు.

ప్రస్తుత సంవత్సరంలో రు. 168 కోట్ల చేనేత వస్త్రాల ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇది రు. 185 కోట్లకు పెరిగే అవకాశాలున్నాయని ఆయన చెప్పారు.

ఐ. రా. స. లో అమెరికా రాయబారిగా నీగ్రో

ప్లెయిన్స్, (జార్జియ) డిసెంబర్ 17

ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా జార్జియా పార్లమెంట్ సభ్యులు అండ్రూయంగ్ వుంటారని అధ్యక్షునిగా ఎన్నికైన జిమ్మీకార్టర్ నిన్న ప్రకటించారు.

కార్టర్ ప్రభుత్వంలో ఉన్నతపదవిని అంగీకరించిన మొదటినీగ్రోయంగ్. అమెరికా రాయబారిగా ఒక నీగ్రో నియమించబడటం కూడ ఇదే ప్రథమం.

జాన్సన్ ప్రభుత్వంలో బడ్జెట్ డైరెక్టర్‌గా పనిచేసిన చార్లెస్ ష్కూల్ట్జ్ ఆర్థిక సలహా సంఘం అధ్యక్షులుగాను, అకాడమిషియన్ బ్రెజినిస్కీ జాతీయ భద్రత సలహాదారుగాను నియమిస్తున్నట్లు నిన్న ఒక పత్రికాగోష్ఠిలో కార్టర్ ప్రకటించారు.

కార్టర్ ప్రభుత్వంలో యిప్పటికి ఏడు ఉన్నత పదవుల ఖాళీలను భర్తీ చేయటం జరిగింది. జనవరి 20 న ఆయన అధ్యక్ష బాధ్యతలను స్వీకరిస్తారు.

పత్రికాగోష్ఠిలో రాయబారిగా నియమించబడిన యంగ్ మాట్లాడుతూ తానుకోరుకున్న పదవి లభించిందన్నారు. దక్షిణాఫ్రికాలో మెజారిటీపాలనకొరకు అమెరికా గట్టిగా కృషి చేయవలసి వుంటుందని చెప్పారు.

శ్రీ రే ఢిల్లీరాక

న్యూఢిల్లీ, డిసెంబరు 17

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీసిద్ధార్థ శంకర్ రే నేటి రాత్రి ఇక్కడకు వచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌కు రు.500కోట్ల ప్రణాళికేతర సాయానికి విజ్ఞప్తి

ప్రధానమంత్రికి రాష్ట్ర పార్లమెంటు సభ్యుల మెమోరాండం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ఆంధ్రప్రదేశ్‌లో తుపాను బీభత్సంవల్ల సంభవించిన నష్టానికి వచ్చే రెండు సంవత్సరాలలో ప్రణాళికేతర నిధుల నుండి రు. 500 కోట్లు కేంద్రం సహాయం చేయాలని రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు నేడు ప్రధానమంత్రికి సమర్పించిన ఒక మెమొరాండంలో కోరారు.

తక్షణ సహాయక చర్యలకు రు. 54 కోట్లు మంజూరు చేయాలని వారు కోరారు. కేంద్రం సహాయం చేయకపోయితే కొత్త సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా రైతులకుపరిస్థితి నిరాశాజనకంగా వుండగలదని వారు పేర్కొన్నారు.

ఈ మెమొరాండంపై శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మరో 15 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేశారు.

రాష్ట్రంలో తుపానుకు గురైన ప్రాంతాల్లో పర్యటనకు కేంద్ర బృందాన్ని పంపినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతూ, యిప్పటికి సహాయక చర్యలుప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం నిధుల పరిమితులవల్ల ఎలాంటి యిబ్బందులకు గురికారాదని, తుపానులు, వర్షాభావాలవల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థ దెబ్బతినకుండా వుండేందుకు ప్రణాళికేతర నిధులనుండి ముమ్మర కేంద్ర సహాయం అవసరమని మెమోరాండం తెలిపింది.

వరదలవల్ల 80 శాతం ధాన్యం దెబ్బతిందని, అందువల్ల దెబ్బతిన్న, రంగుపోయిన ధాన్యాన్ని నిబంధనలను, ప్రమాణాలను సడలించి కొనుగోలు చేయాల్సిందిగా భారత ఆహారసంస్థను ఆదేశించాలని వారు ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

గత సంవత్సరం కేంద్ర నిల్వలకు రాష్ట్రంలోని రైతులు 12 లక్షల టన్నుల ధాన్యాన్ని ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ, ప్రస్తుతం రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో అలీన దేశాల సమన్వయ బ్యూరో సమావేశం

వచ్చే మార్చిలో

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

కొలంబోలో శిఖరాగ్ర మహాసభ తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించేందుకు 25 మంది సభ్యులుగల అలీన దేశాల సమన్వయ బ్యూరో మొదటి మంత్రిత్వ స్థాయి సమావేశం వచ్చే సంవత్సరం మార్చి రెండవ అర్ధభాగంలో న్యూఢిల్లీలో జరుగుతుంది.

అయిదు లేదా ఆరు రోజులు జరుగుతుందని భావించబడుతున్న ఈ విదేశాంగ మంత్రుల స్థాయి సమావేశం కొలంబో సభ తర్వాత మొదటిసారిగా జరగబోతోంది

అలీన దేశాల ప్రస్తుత ఛైర్మన్‌హోదాలో ఐ. రా. స, జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు యిటీవల న్యూయార్క్ వెళ్ళిన శ్రీలంక ప్రధాని సిరిమావో బండారునాయికే ఈ సమావేశం జరగాలని ప్రతిపాదించారు. న్యూయార్క్‌లో జరిగిన ఒక అలీన దేశాల సమావేశంలో ఆమె ఈ ప్రతిపాదన చేశారు.

సమన్వయ బ్యూరో రాయబారుల స్థాయి సమావేశం తర్వాత యీ ప్రతిపాదనను ఆమోదించింది.

ఆగస్టులో జరిగిన కొలంబో సభ అనంతరం అంతర్జాతీయ పరిస్థితిని, రాజకీయ ఆర్థిక.రంగాల పరిస్థితిని ఢిల్లీలో జరిగే విదేశాంగ మంత్రుల సమావేశం సమీక్షిస్తుంది'

ఎక్సైజ్ అధికారుల దాడి

బెంగుళూరు, డిసెంబరు 17

990 లీటర్ల పన్ను చెల్లించని మద్యాన్ని రవాణా చేస్తున్నరెండు కార్లు, ఒక టెంపో, ఒక ఆటో రిక్షాను ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడిచేసి స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా 10 మందిని అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ జె. ఎన్. గుప్త మృతి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు డిసెంబరు 17

సిర్పూర్ పేపర్ మిల్స్ సహాయ ఉపాధ్యక్షులు శ్రీ జె. యన్. గుప్త నిన్న బొంబాయిలో మరణించారు

ఆయన వయస్సు 51 సంవత్సరాలు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

బస్ ప్రమాదంలో ఏడుగురి మృతి

బర్ద్వాన్, డిసెంబరు 17

ఇక్కడికు 20 కి. మీ. దూరంలో బర్ద్వాన్-కల్నా రోడ్డుపై ఈ నెల 15 న జరిగిన ఒక బస్సుప్రమాదంలో యిద్దరు స్త్రీలతో సహా ఏడుగురు ప్రయాణీకులు మరణించారని పోలీసులు తెలిపారు.

దుర్గాపూర్‌నుండి కల్నా వెళ్తున్న బస్సు రోడ్డు ప్రక్కన చెట్టును ఢీ కొనగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్పారు.

మరో 35 మందికి గాయాలు తగులగా అస్పత్రిలో చేర్పించారని పోలీసులు తెలిపారు.

త్వరలో ఆర్.టి.సి డిపోలలో పోస్టల్ సార్టింగ్ ఆఫీసులు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 17

రాష్ట్రంలోని అన్ని ఆర్. టి. సి. డిపోలలో పోస్టల్ సార్టింగ్ ఆఫీసులను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ముందుగా ఒక సార్టింగ్ ఆఫీసును నగరంలోని గౌలిగూడా బస్సు డిపోలో తక్షణమే ప్రారంభిస్తారు.

ఎ. అండ్ టి. వారోత్సవాలసందర్భంగా గౌలిగూడా బస్సు డిపోలో గతరాత్రి జరిగిన సభలో ఆర్. టి. సి. సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ యం. ఆర్. బాజీ మాట్లాడుతూ పై విషయం తెలిపారు.

నార్కట్ పల్లికి అదనంగా రాత్రి మెయిల్ సర్వీసును ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

హైదరాబాదు డివిజన్ ఆర్. టి. సి. కార్యాలయాలను బోగులకుంటకు మార్చడం జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీ బాజీ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి. యస్. రాఘవాచారి అధ్యక్షత వహిస్తూ మెయిల్ సర్వీసు విషయంలో ఆర్. టి సి చేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు

పోస్టల్ సర్వీసుల డైరెక్టర్ శ్రీ వి. సైదులు స్వాగతం చెపుతూ దేశంలో రోడ్డు ద్వారా రాత్రి మెయిల్ సర్వీసులను ప్రవేశ పెట్టిన మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అవుతుందని పేర్కొన్నారు.

ఆర్. టి. సి. డివిజనల్ మేనేజర్ శ్రీ రామకృష్ణ, సికిందరాబాద్ ఆర్. యం. యస్. సూపరింటెండెంట్ శ్రీ సుబ్బారావులు కూడా మాట్లాడారు

క్రీడావాణి

అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీల ప్రారంభం

గుంటూరులో

గుంటూరు, డిసెంబరు 17

అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ స్త్రీ-పురుషులకు పోటీలు ఈ రోజు ఉదయం శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో క్రీడాకారుల జయజయధ్వానముల మధ్య ప్రారంభమయినవి.

ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాల నుంచి క్రీడాకారులు, ఆరు జిల్లాలనుంచి క్రీడాకారిణులు ఈ పోటీలలో పాల్గొనుటకు అరుదెంచారు.

పోటీలను జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. పి. నాయర్ ప్రారంభించారు,

ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు, రవి కళాశాల డైరెక్టర్ శ్రీ సి. వి. యస్. ధన్ స్వాగతం పలికి క్రీడాకారులను ఆహ్వానించారు.

ఈ సందర్భమున ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎ. యస్. వి. ప్రసాద్ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించుచూ క్రీడాకారులపట్ల ఎవరూ శ్రద్ధచూపుట లేదని, క్రీడ సంస్థలు తమ సంఘాలలో రాజకీయాలు ప్రవేశించకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ క్రీడలలో జాతీయస్థాయిని చేరుకొనుటకు, క్రీడాకారులు ఆటల పోటీలలో నైపుణ్యతను పెంపొందించుకొనుటకు ప్రత్యేకశ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం క్రీడల పతాకాన్ని ఆవిష్కరించి క్రీడల ప్రారంభమునకు సూచనగా శ్వేత కపోతాన్ని ఎగురవేసి పోటీలను ప్రారంభించారు.

ఈ బాస్కెట్ బాల్ పోటీలు నేటినుంచి 19 వ తేదీ వరకు జరుగుతాయి.

భారత మహిళా జట్టు విజయం

ఆంక్లండ్, డిసెంబరు 17

ప్రస్తుతం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న భారత్ మహిళా క్రికెట్ ప్రతినిధివర్గం ఒక్కరోజు క్రికెట్ పోటీలో దక్షఆక్లండ్ ఇన్విటేషన్ జట్టును 163 పరుగుల ఆధిక్యతతో ఓడించింది.

భారత మహిళా జట్టు 60 ఓవర్లలో 224 పరుగులు చేసింది. ఆక్లండు జట్టును 30 ఓవర్లలోనే 60 పరుగులకు అవుట్ చేసింది.

భారత జట్టులోని దియానా ఎడుల్జీ అయిదు ఓవర్లలో ఆరు పరుగులు యిచ్చి నాలుగు వికెట్లు తీసుకున్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ అథ్లెటిక్ జట్టు ఎన్నిక

విజయవాడ, డిసెంబర్ 18

ఆంధ్ర యూనివర్శిటీ అథ్లెటిక్ జట్టు ఎన్నికలు విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆధ్వర్యాన ఈనెల 8, 9 తేదీలలో యిక్కడ జరిగాయి.

ఈనెలాఖరులో బెనారస్ హిందూ యూనివర్శిటీ, వారణాసిలో జరిగే అఖిలభారతఅంతర్ విశ్వ విద్యాలయాల అథ్లెటిక్ పోటీలలో పాల్గొనే ఆంధ్ర యూనివర్శిటీ జట్టుకు ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

నాగార్జున యూనివర్శిటీ కాలేజీకి చెందిన శ్రీ ఎల్. విజయకుమార్ జట్టుకు నాయకత్వం వహిస్తారు. యూత్‌సభ్యులు శ్రీయుతులు వి. ఉమామహేశ్వరరావు, ఎం. దుర్గా ప్రసాద్, యం. నాగరాజు, ఎ వై. అప్పారాయులు, జి. సాయిప్రసాద్, ఎం. శివాజీ టి. వి. ఎస్.కె.శర్మ, టి. విశ్వేశ్వరరావు. యం. మాధవరావు, యం. సుబ్బారావు, కె. ఎల్. ఎన్. మూర్తి కుమారి ఆర్. కోటేశ్వరమ్మ, కుమారి ఆర్. శ్రీ దేవి.

సిద్ధార్థ కాలేజి ఫిజికల్ డైరెక్టర్ శ్రీ పి. సర్వేశ్వరరావు జట్టుకు మేనేజర్‌గా, ఆంధ్ర యూనివర్శిటీ అథ్లెటిక్‌కోచ్ శ్రీ ఎ. కృష్ణరాజు కోచ్‌గా వ్యవహరిస్తారు.

ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, డిసెంబరు 17

జాతీయ గీతమైన "వందేమాతరం" గీతం రచించబడి శతాబ్దం పూర్తికానున్న సందర్భంగా ఈనెల 30 న తంతితపాలా శాఖ ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేయనున్నది.

వాణిజ్యం పెంపుదలకు కృషి

శ్రీ శ్రీమన్నారాయణ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 17

దేశ వాణిజ్యం పెంపుదలకు కామర్స్ విద్యార్థులు కృషి చేయాలని నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ కె. శ్రీమన్నారాయణ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

శాతవాహన కళాశాల కామర్స్ అసోసియేషన్‌ను ఆయన నేడు ప్రారంభించారు. దేశ, రాష్ట్ర వాణిజ్యం పెంపుదలకు ఏ దిశగా పనిచేయాలో యోచించాలని ఆయన కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.

నాగార్జున విశ్వ విద్యాలయ కామర్స్‌శాఖ అధిపతి శ్రీ డి. దక్షిణామూర్తి సభకు అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. కె. డి. ప్రసాదరావు, శ్రీ వి. రామ కోటేశ్వరరావు ప్రసంగించారు.

శ్రీ పి. కె డి ప్రసాదరావు అధ్యక్షులుగా, శ్రీ యు. రవిశంకర్ ఉపాధ్యక్షులుగా, శ్రీ డి. కామేశ్వరశర్మ, కార్యదర్శిగా అసోసియేషన్ ఏర్పడింది.

విశాలాంధ్ర
ఆదివారం అనుబంధం

సిద్ధాంతం వద్దు; వాస్తవాలు వద్దు

వర్తమానం మళ్ళీ మొదటి కొస్తున్నాం. సిద్ధాంతం కావంలాటిది. దాన్ని ఈ భూమండలంలో మొత్తంగా నిషేధించి పారేయాలి. ఒక్క కాంగ్రెస్ మార్కు వారిని మినహా సిద్ధాంతాన్ని అపరించే వారందరినీ కట్టగట్టి నరకలోకానికి బట్వాడా చేయవలసిందే.

భారత జాతీయ కాంగ్రెస్ సిద్ధాంతానికి "మనం సంపూర్ణంగా అంకితమవుదాం" అని గౌహతిలో యూత్ కాంగ్రెస్ తన విశ్వాసాన్ని ప్రకటించివేసింది. "పార్టీయొక్క విజ్ఞతాయుతమైన నేతృత్వం చూపిన పంథా నుంచి పైదొలగరాదని" కూడా అది ప్రతినబూనింది.

అయితే డిసెంబరు 5 వ తారీకున సమాచార్ అందజేసిన భోగట్టా ఇలా వుంది.

"ఇటీవలసామ్రాజ్యవాదఫాసిస్టువ్యతిరేకం పేరుతో మాట్లాడే సదరు 'సిద్ధాంత వాదుల' చర్యలవల్ల కాంగ్రెస్ వాదులు జాగ్రత్త వహించాలని శ్రీ సంజయ్‌గాంధి నేడు హెచ్చరించారు".

"ఆయన నేటి ఉదయం శహరన్‌పూర్ బహిరంగసభలో మాట్లాడుతూ ఇలాటి శక్తులకు కాంగ్రెసులోకానీ, యూత్ కాంగ్రెసులో, కాని స్థానంలేదన్నారు."

తనకో సిద్ధాంతం వుందంటూ కాంగ్రెస్ సాధికారికంగా ప్రకటించింది. ఎ. ఐ. సి. సి కాలానికి రాజకీయ విభాగం తమ కార్యకర్తల శిక్షణకోసం రూపొందించిన పత్రం పేరు 'కాంగ్రెసు సిద్ధాంతం' ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 1972 లో ఒక వ్యాసంలో ఈ సిద్ధాంతంయొక్క ప్రధాన లక్షణాలు గురించి ఈ క్రింది విధంగా వివరించారని ఆ పత్రంలో పేర్కొన్నారు.

"మహాత్మాగాంధి ఉత్తేజ బలంతో జవహర్‌లాల్ నెహ్రూ, కాంగ్రెసు ఉద్యమమూ కొన్ని సూత్రాలను రూపొందించారు. అవి మనకు మార్గదర్శక సూత్రాలుగా ఉపకరించాయి. అవి మనకు ఈ నాటికీకూడా చెల్లుబడి అవుతాయి. ఆ సూత్రాలు యివి: అంతరంగిక వ్యవహారాలకు సంబంధించి నంతవరకు ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం, విదేశాంగ వ్యవహారాలకు సంబంధించినంతవరకు అలీన విధానం"

అయితే సిద్ధాంతం పాటించే వారిని కాంగ్రెసు తనలో వుంచుకొంటుందా, గెంటివేస్తుందా? అన్నది మాత్రం కేవలం కాంగ్రెసుఅంతరంగిక వ్యవహారమే. సిద్ధాంతానికి వ్యతిరేకంగా పట్టువిడవని విక్రమార్కునిలా సాగుతున్న ప్రచారం చూస్తేనూ, "పేదలకు తోడ్పడేదల్లా మన కార్యక్రమమే" అంటూ పదేపదే వెలువడుతున్న ప్రకటనలు చూస్తేనూకొన్ని పాతస్మృతులు మెదులుతున్నాయి. ఇటీవలనూ గత కొద్దికాలంకిందటా ఇదే విధమయిన నినాదాలిచ్చిన వృత్తాంతాలూకు బాధాకర స్మృతులు మెదలుతూ వున్నాయి.

జె. పి. సిద్ధాంత రాహిత్య సిద్ధాంతం!

1974 లో లోకనాయక్ జయప్రకాశ్ నారాయణ్ దేశంలోని పేదల, నిరక్షరాస్యుల ఉద్ధరణకోసం తన "సంపూర్ణ విప్లవాన్ని" విప్పిచెప్తూ "అన్ని సిద్ధాంతాలకు స్వస్తి చెప్పాలని" దాష్టీకంగా డిమాండ్ చేశాడు.

ఆయన "తన సిద్ధాంత రాహిత్య" వైఖరిని శ్రీ కులదీప్‌నయ్యర్ ("విట్నెస్‌డిలైన్స్" రచయిత) వివరించారు.

శ్రీమాన్ జె.పి. ఇలా అన్నారు. "సిద్ధాంతము, విస్పష్టతకు తోడ్పడుతుందని నేనను కోను". ఆయన ఇంకా ఇలా సెలవిచ్చారు. అన్ని సిద్ధాంతాలు ముసలివయిపోయాయని నేననుకుంటా. సిద్ధాంతం స్థానే ఈ విప్లవ ప్రతీమాత ప్రవక్త కోరుకునేదేమిటంటే "ఇంగితం, విజ్ఞత" పేదలపరిస్థితిమెరుగుపడడానికి ఉపయోగపడేదేదేనని ఆయనవాదన. (ది స్టేట్స్‌మన్, కలకత్తా, జూన్ 16,19 4)

శ్రీమాన్ జె. పి గారు "సిద్ధాంత నిర్మూలన" తత్వశాస్త్రాన్ని ప్రచారం చేయటం ఇదే మొదటిసారి కాదు. 19 5లో కాంగ్రెస్ ఫర్ కల్చరల్ ఫ్రీడం ["సాంస్కృతికస్వేచ్ఛాసంఘం"] మిలాన్‌లో సమావేశమైంది లగాయతు ఆయన ఆ తత్వశాస్త్రాన్ని ప్రచారం చేస్తూనేవున్నారు. అప్పట్లు ఆయన రెండు దశాబ్దాలపాటు ఆ "సాంస్కృతిక స్వేచ్ఛాసంఘం" ప్రధాన నాయకులుగా విలసిల్లారు. [అయితే 1960 దశకంలో ఆ సంఘానికి సి. ఐ. ఏ తో పొత్తు వున్నట్లు వెల్లడికాగానే ఆయన ఆసంఘానికి లాంఛనప్రాయంగా రాజీనామా చేశారెండి.

మిలాన్ ఇటలీలోనినగరం సమావేశంలో సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడిన ప్రచారం ప్రధాన ఉద్దేశమేమిటంటే కొత్తగా విముక్తి చెందిన దేశాల ప్రజలలో సోషలిస్టు సిద్ధాంతంపట్ల పెరుగుతున్న సమాదరణ, ఆకర్షణలను అడ్డుకోవటమే. అమెరికా సామాజిక శాస్త్రవేత్త ఎరిక్‌ఫ్రామ్ ఒకసారి "ఆసియాఆఫ్రికా దేశాలు మార్క్సిస్టు సోషలిజంపట్ల గొప్ప ఆకర్షణకు గురవుతున్నాయని" అభివర్ణించాడు.

జె.పి. ప్రకటనలు, ఉద్ఘాటనలు 1930 దశకంలో యూరోప్‌ఖండంలో చెలరేగిన సిద్ధాంత వ్యతిరేక ఉన్మాదపెల్లువను జ్ఞప్తికి తెస్తున్నాయి. ఫాసిస్టులు యీ సిద్ధాంత వ్యతిరేక ప్రచారాన్ని సాగించారు. ముసోలినీ 1920 దశకంలోనే దీనికి బీజం నాటాడు. ముసోలినీ గురించి ఆయన "సిద్ధాంత రాహిత్య" నినాదం గురించి జవహర్‌లాల్ నెహ్రూ ఇలా అన్నారు.

ఫాసిజంపై నెహ్రూ విమర్శ

ఆయన కోరేదేది, దేనికోసం? ఆయన కార్యక్రమం విధానం ఏమిటి? గొప్ప ఉద్యమాలన్నీ అనివార్యంగా ఒక విస్పష్టమైన సిద్ధాంతం ప్రాతిపదికపై నిర్మింపబడినవే. ఈ విస్పష్టమైన సిద్ధాంతానికి ఆలంబన ఏమిటంటే కొన్ని నిర్ణీత సూత్రాలు ఈ విస్పష్టమైన సిద్ధాంతానికి నిర్దిష్టమైన లక్ష్యాలు, కార్యక్రమాలు వుంటాయి. అయితే ఫాసిజంయొక్క "విశిష్టత" ఏమిటంటేదానికి లాటి నిర్దిష్ట సూత్రాలు కానీ సిద్ధాంతంకానీ తత్వశాస్త్రం కాని లేవు. సోషలిజం వ్యతిరేకతను కమ్యూనిస్టు వ్యతిరేకతనుఉదారవాద వ్యతిరేకతను తత్వశాస్త్రంగా పరిగణిస్తే తప్ప నిజానికి దాని కెలాటి సూత్రాలుసిద్ధాంతం తత్వశాస్త్రం లేనేలేవు. ఈ విశేషత దానికే చెల్లు ఫాసిస్టు గ్రూపులు ఏర్పడిన మొదటి సంవత్సరంఅంటే 1920 లో ఫాసిజం గురించి ముసోలిని (ఇటలీ నియంత) ఇలా ప్రకటించాడు.

"ఫాసిస్టులు ఎలాటి నిర్దిష్ట సూత్రాలకూకట్టుబడిలేరు.ఇటలీ ప్రజల సంక్షేమం అనే లక్ష్య సాధనకు వారు నిర్విరామంగా ముందుకు కెడతారు."

వాస్తవానికి అనేక విస్పష్టమైన పథకం మేమీ కాదు. ఎందుకంటే తన ప్రజల బాగు కోసం నిలబడడానికి సిద్ధంగా వున్నానని ఏ వ్యక్తి అయినా చెప్పవచ్చు (గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, ఆసియా పబ్లిషింగ్ హౌస్, పేజీ 846.47)

నెహ్రూ "రూపొందించిన సూత్రాలను" విశ్వసించే కాంగ్రెస్ వాదులు పై మాటలను గుర్తు చేసుకోవటం మంచిది

పార్టీ కంటె ఉద్యమం లక్షణాలే ఎక్కువగా వున్నాయని శ్రీమతి ఇందిరాగాంధీ దేని గురించి అయితే చెప్తుంటారో ఆ కాంగ్రెసు సంస్థలోనే మహాను విశ్వసించనివారు కనీసం ఆయన పేరు కూడా ఉచ్చరించని వారూ ఉన్నారు

మళ్ళీ సమాచార్ భోగట్టా కొద్దాం. అందులో ఇంకా ఇలా వుంది. "ఈ నాడు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నవారు ఎవరంటే 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులలో సహకరించిన వ్యక్తులే, పార్టీ లేనని ఆయన (సంజయ్) అన్నారు."

కమ్యూనిస్టుల చర్యలపై వివరణ

ఈ ప్రస్తావన భారత కమ్యూనిస్టుపార్టీని ఉద్దేశించి చేసిందే అయితే — అవును. ఫాసిజం యావత్ ప్రపంచాన్ని చాపలా చుట్టబెట్టడానికి యత్నించిన ప్రపంచయుద్ధ సమయంలో కమ్యూనిస్టులు బ్రిటిష్ ప్రభుత్వంతో సహకరించిన మాట నిజం.

ప్రప్రథమ సోషలిస్టు రాజ్యం - సోవియట్ యూనియన్‌ను నాజీ ముష్కరులు చుట్టుముట్టి దిగ్బంధించి నప్పుడు, నెహ్రూ మాటల్లో చెప్పాలంటే "ఫాసిజంకు ఏకైక నిరోధక శక్తిగా సోవియట్ రష్యా వుంటున్నది అదేగనక నాశనమైతే యూరప్‌లో ప్రజాస్వామ్యం పరిపూర్ణంగా అంతమవుతుంది". ఈ ముప్పు దాపురించినపుడు "ఫాసిజంకు ఏకైక నిరోధక శక్తిని అన్ని సాధ్యమైన పద్ధతుల్లోనూ రక్షించుకోవడం ప్రతి ప్రజాతంత్రవాది బాధ్యత కాదా?"

ఇంకో విషయం ఏమిటంటే ఆనాడు ముప్పు ఉప్పెనల్లింది ఒక్క యూరప్‌కు మాత్రమే కాదుసుమా. జపానువారు తూర్పు ప్రాంతం సరిహద్దుల నుండి చొచ్చుకొని వస్తున్నారు. భారత్‌లోకి చొరబడడానికి హిట్లరే స్వయంగా పథకాలు సిద్ధంచేశాడు. అంతేకాదు తన సైన్యాలను ఈ దిక్కుకు నడిపించాడు కూడా. ఆనాడు నిష్క్రియా పరులంగా వుండేవుంటే ఇంతకంటే పెద్ద ప్రమాదాన్ని కొనితెచ్చుకుని వుండ మంటూరా?

ఫాసిస్టులకు వ్యతిరేకంగా యుద్ధచర్యల్లో సహకరించాలనుకున్నది ఒక్క కమ్యూనిస్టులు మాత్రమేకాదు సుమా అన్న విషయాన్ని చరిత్రతో పరిచయం లేనివారికి ఒకసారి చెప్పవలసి వుంటుంది, చాలామంది కాంగ్రెసువాదులు-అందరి కంటే ఆ విషయంలో ముందు చెప్పవలసిన వ్యక్తి నెహ్రూ - అదే పని చేయాలనుకున్నారు. అయితే కొన్ని పరిమితులకు లోబడి చాలా పని చేయలేక పోయారు.

1940 ప్రారంభంలో యుద్ధ సమస్యపైనా, క్రిప్స్ దౌత్య పర్యటనపైనా కాంగ్రెసు నాయకత్వంలో విభేదాలున్నాయని సుప్రసిద్ధ సంపాదకులు శ్రీ యం చలపతి రావు తన నెహ్రూ జీవిత చరిత్రలో వెల్లడించారు.

"మొట్టమొదటిసారిగా ఆయన (గాంధీజీ) ఒకటంటే వర్కింగ్ కమిటీ మరొకటంది. చీలికంటూ ఏర్పడలేదు కానీ గాంధీజీ కాంగ్రెస్ కార్యకలాపాల నుండి పాక్షికంగా ఉపసంహరించుకున్నాడు.

వర్కింగ్ కమిటీలో మార్పు రహితులైన రాజగోపాలాచారి గాంధీజీతో భీషణ పోరాటమే జరిపాడు. దాన్ని విశ్వాసాల పోరాటమన్నారు"

"ఆ నాడు రాజగోపాలాచారి తన కొంత మందిఅనుయాయులతోద్వారాటుతో ఈ క్రింది ప్రతిపాదన చేశాడు.భారతదేశస్వాతంత్ర్యాన్ని బ్రిటన్ గుర్తించాలి. కేంద్రంలో తక్షణమె తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. ఆ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న సెంట్రల్ అసెంబ్లీకి బాధ్యత వహించాలి. దేశరక్షణ వ్యవహారాలను స్వాధీనం చేసుకోవాలి. యుద్ధ చర్యల్లోసహాయ పడాలి. 1940 ఆగస్టులో లార్డ్‌లిన్‌లిత్‌గో ఈ ప్రతిపాదనని తిరస్కరించారు. కాస్త మితవాదం ఉన్నప్పటికీ, రాజగోపాలాచారి ప్రతిపాదనను అంగీకరించిన జవహర్‌లాల్‌కు ఈ విషయం దయనీయమైనదిగా అనిపించింది."

[జవహర్‌లాల్‌నెహ్రూ, పబ్లికేషన్స్‌డివిజన్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పేజి 94]

అయితేక్రిప్స్‌తో చర్చల సందర్భంగా ఈ వైఖరికూడా కొద్దిగా మారిపోయింది. "యుద్ధం ముగిశాక రాజ్యాంగ నిర్ణాయక సభను ఏర్పాటు చేయాలన్న విషయం ప్రతిపాదనలో వుంది. భాష అస్పష్టంగావున్నా, రాయబారం మాట స్పష్టంగాచెప్పకపోయినా, తాత్కాలిక కేంద్రప్రభుత్వం ఏర్పాటుకు ఉద్దేశించినవే ఆ ప్రతిపాదనలు. ఆ ప్రతిపాదనలు ఈనాటికి అతి ముఖ్యమైనవే."

తాత్కాలిక ప్రభుత్వ ప్రతిపాదనను ఆమోదించడానికి బ్రిటిష్ పాలకులు సుముఖంగా వున్నారు అనాడు. అయితే కాంగ్రెస్ అన్నిటికంటె ముఖ్యంగా రక్షణపోర్ట్‌ఫోలియో కోరడం, అది బ్రిటిష్ పాలకులకు ఆమోదయోగ్యంగా వుండకపోవడం జరిగింది. "రక్షణశాఖపై బాధ్యత స్వీకారానికి సంబంధించి ప్రతిష్టంభన ఏర్పడింది." ఇంతలో క్రిప్స్‌ను వెనక్కి పిలిపించారు" (అదే పుస్తకం 97 పేజీ)

మళ్ళీ జపానువారు భారత ద్వారబంధం వద్దకు వచ్చినపుడు ఆ సమస్య తీవ్రాతితీవ్రమయింది ఈ ప్రమాదంవల్ల కాంగ్రెస్ నిష్క్రియాపరంగా వుండాలా లేక స్వీయ రక్షణకు సంఘటితం కావాలా? అయితే అది అహింసా పద్ధతులలోనా, లేక ఆయుధ ప్రయోగం ద్వారానా"

"చేతిలో కత్తి పట్టుకొని" మనే ఫాసిస్టులతో పోరాడాలన్న వైఖరిలో అనాడు నెహ్రూ ప్రముఖంగావుండేవారు. అనాడు ఎంత తర్జన భర్జన జరిగిందో శ్రీ చలపతిరావు ఇలా చెప్పారు:

"మహాత్మా గాంధి, జవహర్ లాల్ నెహ్రూను తన చట్టబద్ధమయిన వారసునిగా ప్రకటించారు కాబట్టి, జపానీయులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం ప్రారంభించాలనే వ్యక్తిని తనకు చట్టబద్ధమయిన వారసునిగా ఎలా ప్రకటించారని గాంధీజీని అనాడు ప్రశ్నించేవారు."

శ్రీ చలపతిరావు ఆ విషయాన్ని ఇలా వివరించాడు. 'బ్రిటిష్ ప్రభుత్వం తలబిరుసుతనం కాంగ్రెసుకు శ్రీరామరక్ష అయింది. అ వివాదగ్రస్త విషయాలు ఎప్పుడూ పరిష్కారపెట్టటం జరగనేలేదు' ఎందుకంటే గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించటంద్వారా ఆయనే ఆ విషయాన్ని పరిష్కరించినట్లయింది. (అదే పుస్తకం పేజి 98-99)

అయితే యుద్ధ కార్యక్రమాల్లో బ్రిటిష్ వారికి సహాయపడటానికి గాంధీజీ ఎప్పుడూ వ్యతిరేకికాదు. 1941 గురించి శ్రీ రావు ఇలా రాశారు. 'దక్షిణాఫ్రికాలో బోయర్, జులు యుద్ధాల సందర్భంగా తాను సహకరించినట్లే ఈ యుద్ధ కార్యక్రమాల్లో సహకరించడానికి సిద్ధంగా వున్నట్లు ఆయన వైస్రాయికి తన సుముఖత వ్యక్తంచేశారు. యుద్ధం ముగిసేదాకా జాతీయ ఉద్యమాన్ని ఆపివేస్తామని కూడా సూచించారు. బ్రిటిష్ సామ్రాజ్య రక్షక ప్రతినిధిగా వ్యవహరించడానికి కూడాఆయన సిద్ధంగా వున్నారు.

(అదే పుస్తకం 66 వ పేజీ)

క్విట్ ఇండియా ఉద్యమంలోని కొంతమంది అత్యుత్తమ నాయకులుకమ్యూనిస్టుపార్టీలోకి వచ్చారన్న విషయాన్ని మనం ఇక్కడ ప్రాసంగికంగా చేర్చుకోవచ్చు. ఇలాటి నాయకులలో బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా పోటీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నానా పాటిల్ ఒకరు. సంజయ్‌గాంధీ శరణపూర్‌లో ప్రసంగంచేసిన రోజునే దురదృష్టవశాత్తూ ఆ మహాపురుషుడు నానాపాటిల్ కన్నుమూశాడు.

— విజయ్

(న్యూఏజ్ 12.12.76)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ

వేలము నోటిఫికేషను

కాకినాడ ఫారెస్టు డివిజనులోని సూరికొండ, గోకవరం, రంపచోడవరం, ఏలేశ్వరం మరియు అడ్డతీగల రేంజిలలో గల బీడీ ఆకులు (తునికి) యొక్క బహిరంగ వేలం కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారి వారిచే గాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని తే. 29-12-76 ఉదయం గం॥ 11-00 ల నుండి కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయము ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును.

వేలము నిబంధనల యొక్క వివరములను జిల్లా అటవీ శాఖాధికారి వారి కార్యాలయము నుండి స్వయముగా గాని, లేఖ ద్వారాగాని పొందవచ్చును.

ఎం.కె. ప్రసాద్
జిల్లా అటవీ శాఖాధికారి, కాకినాడ.

DIPR 2082/76

జిల్లా కలెక్టర్ (ఇండస్ట్రీస్ వింగ్)
అనంతపూర్ వారి కార్యాలయము
ఆర్.సి. నెం. 7216/బి3/76
తేది. 30-11-1976

టెండరు నోటీసు

టూరప్ అర్డినెన్స్‌కు కావలసిన, అభివృద్ధి పరచిన యాన్స్ మరియు ఎక్విప్‌మెంట్ సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు యూనిట్లవారీగా కోరబడుచున్నవి.

టెండర్లు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టు ఆఫీసర్ (ఆర్ బి పి.) అనంతపురంవారికి 1-1-1977 సాయంత్రము 5-00 గంటలలోపల చేరునట్లు పంపాలి. టెండర్లు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టు ఆఫీసర్ (ఆర్ బి పి.) అనంతపురం వారిచే 15-1-1977 సాయంత్రము 3-30 గంటలకు అప్పటికి హాజరైన ప్రతినిధుల సమక్షంలో తెరవబడును.

టెండరు షరతులు నిబంధనలు మరియు టూల్స్, ఎక్విప్‌మెంటు లిస్టు మరియు వాటి నమూనాల కొరకు ఒక్కొక్క సెటుకు రు 5- (అయిదు రూపాయలు మాత్రం తిరిగి ఇవ్వబడదు) మనీయార్డరు ద్వారా చెల్లించి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టు ఆఫీసర్ (ఆర్. బి. పి), అనంతపురం వారి నుండి 1-1-1977 లోపల పొందవచ్చును

జిల్లాకలెక్టర్
(ఇండస్ట్రీస్ వింగ్)
అనంతపూర్.

DIPR 2066/76

గుండెజబ్బు తగ్గినాక

వైద్యవిజ్ఞానం

అనేక దేశాలలో జరిగిన పరిశీలనలను బట్టి పనిలో తిరిగి వెళ్ళని హృద్రోగులలో 60 శాతం మంది వరకు గుండెకాయ మామూలుగా పనిచేస్తున్నదనీ! రోగి పరిస్థితి తృప్తికరంగా వున్నదనీ తెలుస్తోంది. వారింకా పనికి వెళ్ళక పోవడానికి కారణం వేరు. ఆరోగ్యవంతులు కూడా కొందరు చాలా చిన్నవానిని పెద్దవానికి పెద్ద హడావిడి చేస్తారు. పనిలో అయిష్ట సంఘటన, పెళ్ళాంతో పేచీ, దారిన పోయేవారు చేసిన వ్యాఖ్య, 'మీ వస్తువో కనిపించకపోవడం - ఇవన్నీ వారి కూడా బిడికి కారణాలే, అటువంటి వారికి గుండె జబ్బు వచ్చిందంటే మరింక బతుకుభోయి నట్లే. నిజంచేత వారి ప్రతిస్పందనలు భిన్నంగా వుండొచ్చు - చాలామంది తమ గుండెకేం దెబ్బ తగులుతుందోననే భయం చూపుతారు. కొందరు ఏ క్షణంలోనైనా తమ పని ముగిసిపోతుందని భయపడుతుంటారు. కొందరు తమ పరిస్థితిని గురించి అతిగా ఊహిస్తుంటే, మరికొందరు ఆ రోగం తమ కున్నదనే అనుకోరు.'

'హృద్రోగం తర్వాత' మానసికమైన మార్పులు వచ్చేస్తాయి రోగులలో మాదో వంతు వరకూ పనిచేయలేని స్థితి వుండడం కేవలం మానసికం. మేము అటువంటి మన

పహాయాజాగ్రాతెంకో

స్తత్వాల్ని వెంటనే గమనించి రోగం గురించి, దాని చికిత్స గురించి, రోగి భావి జీవితం గురించి అటువంటి తప్పుడు అభిప్రాయాలు ఏర్పడకుండా నిరోధించడానికి ప్రయత్నిస్తాం. దేశవిదేశాలలో,సోవియట్‌లో అమలులోవున్న అనేక తరహాల మనస్తత్వ పరిశీలన పద్ధతుల్ని ఉపయోగిస్తాం. పరీక్షకు వినియోగించే పరికరాల్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రరూపంలో ఉపయోగిస్తాం. నాడీ మండలపు వ్యాధిగ్రస్తుల పరీక్షలకు రూపొందించిన పరికరాలు ఈ రోగుల పరీక్షలకు పనికిరావు.

'మా లేబరేటరీకూడా స్వంతంగా కొన్ని పద్ధతుల్ని రూపొందించింది. ప్రోత్సాహం కలిగించేమాటలకు గుండెకాయ ప్రతిస్పందనలు తెలుసుకోవడానికి ఎలక్ట్రో కార్డియోగ్రాము ఉపయోగిస్తాం. విద్యుత్ చికిత్స ద్వారా చర్మంలో కనిపించే ప్రతిక్రియలను తెలుసుకొంటున్నాం. వీని కి గుండెకాయ కన్న చర్మం అతి త్వరగా ప్రతిస్పందన చూపడం కనిపించింది. మానసిక పరీక్ష ఫలితాలను క్రమరూపంలో పెట్టి, వివేచన జరిపేందుకై మా స్పెసిఫికేషన్ను ప్రకారం సోవియట్ వైద్య సాంకేతిక విజ్ఞాన సంస్థ ఒక యంత్రాన్ని తయారు చేసింది.రోగిచేసేదల్లా కొన్ని మీటలు అదుముతాడు. అతని గురించి అతని మనస్థితి గురించి యంత్రం ఎంతో సమాచారం అందచేస్తుంది, 'మామూలు స్థితి' 'దిగులు' 'ఇంకా స్పష్టమైన సమాచారం కావాలి' వంటి అనేక వ్యాఖ్యలు చేస్తుంది హృద్రోగులందరికీ ఈ పద్ధతి నుపయోగించవచ్చు.

"ప్రమాదకర అంశాలు రోగులందరికీ ఒకటే. రెండోమారు గుండెనొప్పి రావడం, శాశ్వతంగా అశక్తుడై పోవడం, కుటుంబం ఏమయిపోతుందోననే విచారం. అయితే మా దేశంలో ఉద్యోగం పోతుం దేమో, ఆదాయం తగ్గిపోతుందేమోనన్న భయం వుండదు. రోగితో మాట్లాడినప్పుడు మొదటనే ఆ రోగ స్వభావం గురించీ, చికిత్సా విధానం గురించి వివరంగా చెప్తాం. అయనను యింటికి పంపేటప్పుడు ఎంత దూరం నడవాలో, ఎంత బరువు వరకు పెరగవచ్చునో, తన పనిని శారీరక శ్రమను ఏ విధంగా అమర్చుకోవాలో వివరంగా బోధిస్తాం.

"రోగి భార్య విషయం ఎప్పుడూ అశ్రద్ధ చెయ్యం. ఆరోగ్యవంతుడు కావడంలో ఆమె పాత్ర అధికంగా వుంటుంది రోగ స్వభావం ఆమెకు చెప్తాం. సరియైన దృక్పథం, ఆశావహ దృక్పథం కలిగించేందుకు ప్రయత్నిస్తాం. ఆమె సులభంగా ఆందోళనపడే మనిషో, తీవ్రతను తోసిపుచ్చే మనిషో అనుభవజ్ఞుడైన మన స్తత్వశాస్త్రవేత్త ఇట్టే గ్రహించగలడు. దానిని బట్టి సంభాషణ నడుపుతాం. అటుకు సెక్సాలజిస్టును కూడా దగ్గర వుంచుకొంటాం. ఏమంటే కొంతమందికి రోగ నివారణ అనంతరం కూడా దాంపత్య సంబంధాలు ఆయన ఆరోగ్యానికి భంగకరం అనే భ్రమలో వుంటారు. అసలు కావలసింది భర్తగా, తండ్రిగా ఆయన తన స్థానాన్ని కొనసాగించడం.

కొంతమంది రోగులకి మంచిగా మాట్లాడినంత మాత్రానే ధైర్యం కలగదు. సైకోట్రాపిక్ మందులు కొందరికి అవసరం. చిన్న చిన్న మోతాదులతో వీనిని ప్రారంభించాలి. సోవియట్ తయారీ అజఫెన్ నిరుత్సాహ స్థితిని తగ్గించే మందు. దానివలన ఇతర దుష్ఫలితాలు వుండవు.

'ప్రేమిక్కడ అలవాటుచేసే స్వయం శిక్షణలో రోగి నైపుణ్యం సంపాదించాక రోగి తన కండరాల బిగువు సడలింపగలుగుతాడు. నాడీ ఉద్రిక్తతను ప్రశమింప చేయగలుగుతాడు. వానిని అదుపులో పెట్టుకొంటాడు. స్వయం జనిత శిక్షణలోని మూలసూత్రాల్ని మేము పట్టుకోగలిగాం గుండెజబ్బు రోగుల కోసం ఒక శిక్షణ క్రమాన్ని రూపొందించాం. 'సూచ్చని భోగే' స్థితి హృద్రోగులకు పనికిరాదు. దానివలన రొమ్ము సంకోచించొంది, ఊపిరి తీయడం కష్టం అవుతుంది. సహజమైన విధంగా, ప్రశాంతిగా కూర్చోమని రోగులకు చెప్తాం.

'ఇంకా అనేక నియమాలు పనికిరావని నిర్ణయించి వానిస్థానే కొత్తవి పెట్టం 'వీ గుండెకాయ దుడుకుగాలేదు. సరిగ్గా కొట్టుకొంటూంది' అనే మాట రోగికి పదే పదే చెప్పడం వ్యతిరేక ఫలితాలనిచ్చింది. అప్పటికే అతి ఆతురతలోవున్న రోగి ప్రతి చిన్న కదలికనూ శ్రద్ధగా వినడానికి ప్రయత్నిస్తాడు. ఇప్పుడు మేము వారికళ్లు తెరిచాం. స్వయం శిక్షణ పద్ధతులను ఏ స్థితిలోవున్నా, ఆఖరికి పనిచేసేచోట కూడా ఉపయోగించ గలుగుతారు.

'అంటే స్వయం శిక్షణ అనేది ఒక చికిత్స కాదు. మానసిక రోగ నిరోధకం కూడా. తన సంరక్షకులుగావున్న వైద్యుల్ని వదలి, స్వయంగా జీవితంలో పడడానికి రోగి భయపడతాడు. తనపరిసరాలకనుసరిమైన ప్రతిస్పందన పొందేలాగ? తన ఉద్రేకాలను అదుపుచేసుకొనేనట్లు శిక్షణ నిస్తున్నాం.

మా చికిత్సా విధానంలో అభ్యాస [illegible]గతులు ప్రవేశపెట్టాం. దగ్గరవుండిహాస్పిటల్‌నుంచి ప్రజలలోకి తీసుకువెళ్ళి వాతావరణానికి అనువుపడేట్లు చేసాం

క్లిష్టము, బాధాకరమయిన పరిస్థితులను ముఖాముఖి ఎదుర్కొనగలుగునట్లు రోగి సిద్ధంకావాలి. ఏ బస్సులోనో, రైలులోనో ప్రయాణం చేసేటప్పుడు ఏ ప్రమాదం వస్తుందోననే అదుర్దాను రోగి జయించాలి.

స్వయం శిక్షణ కార్యక్రమంలో తర్ఫీదు పొందడానికి 15 పాఠాలు జరగాలి, అందులో సగం డాక్టరు దగ్గరుండగా సగం స్వతంత్రంగా శిక్షణ పూర్తి అయ్యాక,

(మిగతా 6 వ పేజీలో)

సంస్మరణ

శ్రీ కొండ్రు రామయ్యగారి
ప్రథమ వర్ధంతి సందర్భముగ
మా శ్రద్ధాంజలి

ఇట్లు,
కుటుంబ సభ్యులు
మరియు
బంధు మిత్రులు

ఆకర్షణీయమైన బహుమతులు గెలవండి! ఎంట్రీ ఫీ లేదు

సహాయం కొరకు 24 గల నమూనా మొదటి బహుమతి వాచీలు, కెమేరాలు, ఫౌంటెన్‌పెన్నులు, రికార్డుప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఏదో ఒకటి. కన్సొలేషన్ బహుమతి: రు. 70/- సేల్ ధరకు అమెరికన్ డిజైన్ చీరలు. సేల్సు ప్రమోషన్ ప్లాను. ఏ ఇతర సొల్యూషనుకు సమానంగాలేని ప్రత్యేక సొల్యూషన్‌కు మొదటి బహుమతి ఒకేవిధంగా వున్నసొల్యూషన్‌కు కన్సొలేషన్ బహుమతి. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది కట్టుబద్ధమైనది. ముగింపు తేదీ:

7	6	11
12	8	4
6	10	9

3-1 1977. సాదా కాగితంపై నమూనాలోని విధంగా 9 గళ్ళు తయారుచేసి (అయిదు) నుండి 13 (పదమూడు) వరకు ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి ఎటు కూడిన మొత్తం 27 (ఇరువది ఏడు) వచ్చునటు పూర్తి చేయాలి. ఫలితాలు తరువాత పోస్టేజి, ప్యాకింగ్ ఫీ మొదలగునవి చెల్లించుటకు తెలియజేయబడుతుంది. ఇంటిమేషన్ లెటర్‌లోని విధంగా బహుమతులు పంపబడతాయి.

SUPREME TEXTILES (VA-27)
Street Ramnagar, Gandhinagar, Delhi.110031

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(పబ్లిక్ వర్క్సు ఆర్. అండ్ బి. శాఖ)

సూపరింటెండింగు ఇంజనీరు ఆర్. అండ్. బి. వరంగల్ సర్కిల్. హనుమకొండ, 5060001 వారి కార్యాలయము

టెండరు నోటీసు నెం. 37/76-77 తేదీ 3-12-76

ఈ క్రింది పనులకు ఎదురుగా చూపిన తేదీలలో సీలువేసిన టెండర్లు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లమరియు ప్రసిద్ధిచెందిన పరములు నుండి సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ & బి, వరంగల్ సర్కిల్, హనుమకొండ వారిచే ఆయా తేదిలలో సాయంత్రం 3.30 గంటలకు వరకుస్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4 గంటలకు (ఐ. ఎస్.) టి. అప్పటికి హాజరైన టెండరుదార్ల ఏజెంట్ల సమక్షములో తెరువబడును.

[illegible]	పని పేరు	[illegible]	ఎర్నెస్టుమనీ		[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
			1½% నగదు డిపాజిట్ డి. డి. లేక చలానా రూపంలో	అగ్రిమెంటు సమయంలో డి. డి. రూపంలో 1% నగదు డిపాజిట్							
1	2	3	4	5	6	7	8	9	10	11	12
			రు.	రు.			రు.				
1.	ఖమ్మంజిల్లాలో రాజమండ్రి భద్రాచలం రోడ్డులో కి.మీ. 115/0 నుండి 120/0 వరకు బి. టి. రి సర్ఫేసింగ్, సర్ఫేస్ డ్రెస్సింగ్ మరియు అదే సమయంలో సీల్‌కోట్ వేస్తూ ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఎస్. ఎస్.	6,000/-	4,600/-	ఇ. ఇ. ఆర్ & బి డివిజన్ భద్రాచలం	12 నెలలు	52.50	5-1-77	10-1-77 & 11-1-77	13-1-77	3 వ తరగతిఆపైన
2.	ఖమ్మంజిల్లా భద్రాచలం - పోచవరం రోడ్డు కి. మీ. 0/0 నుండి 15/0వరకు బి. టి. సర్ఫేస్ డ్రెస్సింగ్, బి. టి. వేరింగ్ కోట్ మరియు సీల్‌కోట్‌వేస్తూ, ప్రత్యేక మరమ్మత్తులు చేయుట,	డిటో	3,750/-	2,500/-	డిటో	డిటో	52.50	డిటో	డిటో	డిటో	డిటో
3.	ఖమ్మం జిల్లాలో భద్రాచలం - పోచ వరం రోడ్డు కి. మీ 15/0 నుండి 20/0 వరకు గుంటలు పడిన భాగం బి. టి. సర్ఫేస్ డ్రెస్సింగ్, బి. టి. వేరింగ్ కోట్ మరియు సీల్ కోట్ వేసి, బలపరచుటద్వారా ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	డిటో	8,100/-	5,400/-	డిటో	డిటో	52.50	డిటో	డిటో	డిటో	2 వ తరగతిఆపైన
4.	ఖమ్మం జిల్లాలో భద్రాచలం - పోచ వరం రోడ్డు కి. మీ. 30/0 నుండి 38/0 వరకు రి సర్ఫేసింగ్, బి. టి. సర్ఫేస్ డ్రెస్సింగ్, సీలుకోట్ వేయుట ద్వారా ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	డిటో	7,000/-	4,700/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	3 వ తరగతిఆపైన
5.	ఖమ్మం జిల్లాలో భద్రాచలం - పోచ వరం రోడ్డు కి. మీ. 38/0 నుండి 46/715 వరకు రి సర్ఫేసింగ్, బి. టి. సర్ఫేస్ డ్రస్సింగ్ ద్వారా ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	డిటో	5,200/-	3,500/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
6.	ఖమ్మం జిల్లాలో బూర్గంపాడు - ఈటునాగారం రోడ్డు కి. మీ. 41.345 42 825, 45.75, 46.77 వద్ద పైపర్ బ్రిడ్జీల నిర్మాణం (2 వ పిలుపు)	డిటో	9,000/-	5,300/-	ఇ. ఇ. ఆర్ & బి ఖమ్మం	డిటో	104.50	డిటో	డిటో	డిటో	క్లాసు 2 ఆపైన

టెండరు డాక్యుమెంట్లు మరియు స్పెసిఫికేషన్‌లు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. వరంగల్ సర్కిల్ హనుమకొండ వారి కార్యాలయములో ఆఫీసు పని చేయు సమయంలో పైన తెలిపిన విధంగా తీసుకొన వచ్చును.

నోట్ 1. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ప్రభుత్వ ట్రెజరీలో లేదా స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాదు, దాని బ్రాంచీలలో దేనిలోనైనను ఈ క్రింది అకౌంటు హెడ్‌కు జమ కట్టాలి.
మేజర్ హెడ్ : "882 క్యాష్ రిమిటెన్సెస్ అడ్జెస్ట్‌మెంట్సు బిట్వీన్ ఆఫీసర్స్ రెండరింగ్ అకౌంట్స్ టు ది సేమ్ అకౌంటెంట్ జనరల్, అకౌంట్స్ ఆఫీసర్"
మైనర్ హెడ్ : పబ్లిక్ వర్క్సు రెమిటెన్సెస్ (4) ఇన్‌ఫేవర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, ఆర్. అండ్ బి. డివిజన్ "నోటీసులోనికాలం నెంబరు 6 లో తెలిపిన విధంగా చెల్లించి చలానాను దరఖాస్తుకు జతపరచి పంపాలి.

2. ఎర్నెస్టు మనీ డిపాజిట్ ఈ క్రింది అంకౌంటు హెడ్‌కు జమకట్టాలి.
మేజర్ హెడ్ : "843 సివిల్ డిపాజిట్స్"
మైనర్ హెడ్ : "రివెన్యూ డిపాజిట్స్ (1) కె. డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ (3) డిపాజిట్స్" నాట్ బేరింగ్ ఇంటరెస్టు నోటీసులోని 6 వ కాలంలో తెలియజేయబడిన విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. శాఖ వారి పేర
3. ఎ. ఎస్. ఆర్ మరియు ఎస్. ఎస్. ఆర్. ల క్రింద నడుస్తున్న అకౌంటు బిల్లుల నుండి 7½ % మినహాయించబడుతుంది.
4. టెండర్లు పోస్టుద్వారా పంపబడవు. స్వయంగా వచ్చి తీసుకువెళ్ళాలి.
5. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు చెల్లించిన మొత్తం ఎట్టిపరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు. తరువాత పిలుపుకు ఉపయోగించబడదు లేదా ఏ అకౌంటుకు జమ కట్టుకొనబడదు.
6. ఎట్టి కారణము తెలుపకనే ఏ ఒక్క టెండరునైనా లేక అన్ని టెండర్లు నిరాకరించు అధికారము టెండర్లు అంగీకరించు అధికారికి కలదు.
7. టెండరుదారు వారి రేట్లను అంకెలలోను అలాగే అక్షరాలలోనూ కోట్ చేయాలి. వారు ఒక్కొక్క ఐటంకు మొత్తం కూడా తెలియజేయాలి.
8. తగిన ఇన్‌కంటాక్స్ అధికారిచేత జారీచేయబడిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటును పనిని ఫైనలైజ్ చేయకోసే ముందు దాఖలుచేయాలి.
9. టెండరు డాక్యుమెంట్లు రిజిష్టరు కాంట్రాక్టర్లుకు మాత్రమే సరఫరా చేయబడును. అయితే వారు రిజిస్ట్రేషన్ నకలును దరఖాస్తుకు జతపరచి పంపాలి. (రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ సర్టిఫై చేయించిన కాపీ).
10. డిమాండ్ డ్రాఫ్టు లేక చలాను లేని దరఖాస్తు అంగీకరించబడదు.

(సం.) పి. వెంకన్న,
సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ అండ్,
వరంగల్ సర్కిల్, హనుమకొండ

DIPR 2072/76

మునిమనుమరాలితో బ్రెజ్నెవ్.

లియోనిడ్ బ్రెజ్నెవ్ 70వ జన్మదినోత్సవ సందర్భంగా

బ్రెజ్నెవ్ జీవితసంగ్రహం

[లియోనిడ్ బ్రెజ్నెవ్ 70 వ జన్మదినోత్సవ సందర్భంగా మాస్కోలోని "ప్లానెటా" ప్రచురణ కర్తలు లియోనిడ్ బ్రెజ్నెవ్ - జీవిత ఘట్టాలు, ఈ కళప ఘటాలు" అనే శీర్షికలో ఆయన జీవిత సంగ్రహంతో పాటు అపూర్వమైన ఫొటో ఆల్బమ్ ప్రచురించారు. ఆయన జీవిత చరిత్రను సంగ్రహంగా యీ దిగువ పొందు పరుస్తున్నాం.]

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్‌కు 1976 డిసెంబరు 19 వ తేదీకి 70 వసంతాలు నిండుతాయి.

లియోనిడ్ బ్రెజ్నెవ్ 1906 డిసెంబరు 19 వ తేదీన డ్నెప్రొద్జెర్జిన్‌స్క్ (పూర్వం కామెన్‌స్కోయె) నగరంలో ఒక కార్మిక కుటుంబంలో జన్మించారు. లోహ కర్మాగారంలో కార్మికునిగా ఆయన జీవితం ప్రారంభించారు.

1935 లో ఆయన డ్నెప్రొద్జెర్జిన్‌స్క్ మెటలర్జికల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఇంజనీరింగ్‌లో పట్టం పుచ్చుకున్నారు. లియోనిడ్ బ్రెజ్నెవ్ తన 33వ యేట ఉక్రెయిన్‌లోని డ్నెప్రొపెట్రొవ్‌స్క్ రీజనల్ పార్టీ కమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

నాజీ జర్మనీ సోవియట్ యూనియన్‌పై క్రూరమైన దాడి జరిపినప్పుడు లియోనిడ్ బ్రెజ్నెవ్ తనను యుద్ధరంగానికి పంపవలసిందిగా కోరుతూ పార్టీ కేంద్ర కమిటీకి దరఖాస్తు పెట్టుకున్నారు. ఆయన యుద్ధరంగంలో కాకసస్, నల్లసముద్రం ఇస్త్మ్, క్రిమియా యుద్ధాలలోనూ, ఉక్రెయిన్ హంగరీ పోలెండ్ జెకోస్లొవేకియా విముక్తి పోరాటాలలోనూ పాల్గొంటూ "యుద్ధం ఆరంభమయిన రోజు నుండి అంతమయిన రోజు" వరకూ అగ్రశ్రేణిలో నిలిచి పోరాడారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో ఆయన చేసిన అపూర్వమయిన సేవలను గుర్తించింది ఆయనకు సోవియట్ యూనియన్ వీర బిరుదం ప్రదానం చేసింది అనేక యుద్ధ అవార్డులతోనూ, పతకాలతోనూ సత్కరించింది. యుద్ధానంతరం లియోనిడ్ బ్రెజ్నెవ్ యుక్రెయిన్‌లోని డ్నెప్రొపెట్రొవ్‌స్క్ మండలంలోనూ, జాపొరోజెలోనూ పార్టీ సంస్థలకు నాయకత్వం వహించారు. మోల్డేవియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. అటు పిమ్మట కజకస్తాన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శిగా పనిచేశారు.

1976 లో లియోనిడ్ బ్రెజ్నెవ్ సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగాను, ప్రిసీడియం అభ్యర్థి సభ్యునిగాను ఎన్నికయ్యారు. 1957 జూన్ నుంచి ఆయన సోవియట్ పార్టీ కేంద్ర కమిటీ ప్రిసీడియం సభ్యులు అయ్యారు. పిమ్మట పొలిట్ బ్యూరో సభ్యులయ్యారు.

పార్టీ కేంద్ర కమిటీ పనుపున లియోనిడ్ బ్రెజ్నెవ్ భారీ పరిశ్రమల అభివృద్ధి, క్యాపిటల్ నిర్మాణం, సోవియట్ సాయుధ బలగాలకు తాజా సాంకేతిక పరికరాలను సమకూర్చడం, అంతరిక్ష పరిశోధన కార్యకలాపాలను పర్యవేక్షించారు. 1960 - 1964 మధ్యకాలంలో బ్రెజ్నెవ్ సోవియట్ యూనియన్ సుప్రీమ్ సోవియట్ ప్రిసీడియం అధ్యక్షులుగా వున్నారు.

1964 అక్టోబరులో సోవియట్ పార్టీ కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశం, పార్టీ కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శిగా లియోనిడ్ బ్రెజ్నెవ్‌ను ఎన్నుకుంది.

సోవియట్ పార్టీ 23 వ మహాసభనంతరం జరిగిన కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశం లియోనిడ్ బ్రెజ్నెవ్‌ను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది.

వ్యవసాయరంగంలో విధాన రంగంలో లియోనిడ్ బ్రెజ్నెవ్ దేశ ఆర్థిక వ్యవస్థ నయినా, కమ్యూనిస్టు వాదాస్థిక - సాంకేతిక ప్రాతిపదికను అభివృద్ధిపరచడంపైనా, సోషలిస్టు సంబంధాల మెరుగుదలకైనా దృష్టిని కేంద్రీకరించారు.

సోవియట్ ప్రజలు భవిష్యత్తుమీద అపారమైన ఆశా విశ్వాసాలతో, నేడు శాంతియుత పరిస్థితులలో, సృజనాత్మక కృషి వాతావరణంలో, నిజమైన సమిష్టితత్వంతో, సహజీవనంలో జీవిస్తున్నారు. దీని కంతటికీ లియోనిడ్ బ్రెజ్నెవ్ అపారమైన సేవ చేశారు. పార్టీ, సమాజ జీవనంలో లెనినిస్టు సూత్రాలను, సంప్రదాయాలను లెనినిస్టు శైలి కృషిని పెంపొందించి సంఘటిత పరచడంలో ఎక్కువ ఖ్యాతి బ్రెజ్నెవ్‌కు దక్కుతుంది. లియోనిడ్ బ్రెజ్నెవ్ నాయకత్వాన సోవియట్ ప్రజానీకం ఫలప్రదమైన కృషి చేస్తున్నారు.

ఆయన మానవతావాన్ని సౌహార్ద్రతనూ, లెనినిజంపట్ల ఆయన అకుంఠిత భక్తి ప్రపత్తులనూ ప్రేమిస్తున్నారు.

లియోనిడ్ బ్రెజ్నెవ్, తన అనేక ఉపన్యాసాలలో ప్రపంచంలోని ప్రత్యక్ష ఘోరాలను గమనంలోకి తీసుకొని, సోవియట్ విదేశాంగ విధాన పోరాటలనూ, కీలక సూత్రాలనూ రూపొందించారు. అవి 1971 లో జరిగిన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 24 వ మహాసభకు ఆయన సమర్పించిన నివేదికలో, సోవియట్ శాంతి కార్యక్రమంగా నేడు అత్యంత ప్రసిద్ధి చెందిన విధానంలో స్పష్టంగా వ్యక్తమయ్యాయి. ఇప్పటికే నెరవేరిన యీ కార్యక్రమం సోవియట్ పార్టీ 25 వ మహాసభలో యింకా విస్తృతమూ, ప్రగాఢమూ అయింది. శాంతి కార్యక్రమ ప్రతిపాదనా, విస్తరణా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ యొక్క, దాని ప్రధాన కార్యదర్శి యొక్క శాశ్వత చారిత్రక సేవగా వుండిపోగలదు.

ఆయుధ పరిమితి, అణుయుద్ధ ప్రమాద నిరోధానికి సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందాలకు సంబంధించిన ఖ్యాతి ఎక్కువగా, కమ్యూనిస్టు పార్టీ, సోవియట్ ప్రభుత్వమూ అనుసరిస్తున్న సంఘటిత శాంతియుత విధానానికీ, లియోనిడ్ బ్రెజ్నెవ్ వ్యక్తిగత కృషికి దక్కుతుంది. ఈ ఒప్పందాలు ద్వితీయ ప్రపంచ యుద్ధ ఫలితాలను స్థిరపరిచాయి. రాజ్యాల సరిహద్దుల అనుల్లంఘనీయతను చాటి చెప్పాయి. అంతర్జాతీయ వాతావరణంలో హిమం కరిగిపోవటానికి త్రోవతీశాయి.

కమ్యూనిస్టు నిర్మాణంలో సోవియట్ పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సేవల్లా పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రశంసలకు పాత్రమయ్యాయి. రాకెట్ సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందింపచేయడంలోనూ వ్యోమనౌక అంతరిక్ష సౌరయాత్రను జయప్రదం చేయడంలోనూ బ్రెజ్నెవ్ చేసిన ప్రముఖ సేవకు 1961 లో ఆయనకు సోషలిస్టు శ్రమవీర బిరుదం ప్రదానం చేయబడింది.

1976 ఫిబ్రవరిలో జరిగిన పార్టీ 25వ మహాసభకు లియోనిడ్ బ్రెజ్నెవ్ సమర్పించిన కేంద్ర కమిటీ నివేదిక సృజనశీలమైన మార్క్సిజం లెనినిజానికి మహత్తరమైన సేవ. సామాజిక అభివృద్ధి కీలక సమస్యలకు శాస్త్రోపేతమైన పరిష్కారానికి నమూనా.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అత్యున్నత పదవిలో లియోనిడ్ బ్రెజ్నెవ్ చేసిన కృషి ఉత్తేజకరమైనది, ప్రశంసనీయమైనది. ఈ కాలమంతటా సోవియట్ వ్యవస్థ ప్రజాస్వామికంగా, సాంఘిక - ఆర్థిక, రాజకీయ రంగాలన్నింటా మహోజ్జ్వలంగా పెంపొందింది. పార్టీకి - ప్రజలకూ మధ్య ఐక్యత నేడున్నంత పటిష్ఠంగా మున్నెన్నడూ లేదు.

1976 మే 7 వ తేదీన. ఫాసిస్టు జర్మనీపై విజయోత్సవ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ యూనియన్ రక్షణమండలి చైర్మన్ అయిన లియోనిడ్ బ్రెజ్నెవ్‌కు సోవియట్ యూనియన్ మార్షల్ హోదా ప్రదానం చేయబడింది. లియోనిడ్ బ్రెజ్నెవ్‌తో కలిసి పనిచేసిన ప్రతివారూ లేదా ఆయనను కలుసుకున్న వారు ఆయన అత్యద్భుత గుణ లక్షణ సమన్వితుడన్న విషయాన్ని ధృవీకరిస్తారు. ప్రజలపట్ల ఆయన సహృదయతా నానుడిగా గలవాడు.

సోవియట్ యూనియన్ ఇతర దేశాల నుండి ఆయన అత్యున్నత అవార్డులను పొందినప్పటికీ ఆయన చాలా నిరాడంబరంగా నిగర్వంగా, పట్టుదలగలిగి వుంటాడు. లియోనిడ్ బ్రెజ్నెవ్ ప్రజలతో సన్నిహిత సంబంధం గలవాడు. ఆయన తరచు కార్మికులనూ, రైతులనూ, మేధావులనూ, సైనికులనూ కలుసుకుంటూ వుంటారు. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శికి ప్రజల ప్రయోజనాలూ, వారి సుఖదుఃఖాలూ వాంఛా కాంక్షల గురించి ప్రగాఢమైన జీవితానుభవం వుంది.

ఉద్రిక్తతల సడలింపుకు, శాంతి స్థాపనకు

బ్రెజ్నెవ్ అనన్య సేవలు

ఈ సంవత్సరం డిసెంబరు 19 న, ప్రపంచ మంతా ప్రేమాదర గౌరవాలతో కామ్రేడ్ ఇలిచ్ బ్రెజ్నెవ్ జన్మ దినోత్సవాన్ని జరుపుకుంటోంది.

గత దశాబ్దం సోవియట్ యూనియనుకే కాకుండా, యావత్ప్రపంచానికీ చాలా కీలకమయిన దశ. మానవాళి మనుగడ అనిశ్చిత పరిస్థితిలో ఊగిసలాడిన దశ. ప్రపంచం అణుయుద్ధ ప్రళయంలో చిక్కుకొని అంతరిస్తుందా అని వెరపు కొల్పిన ఆ దశ నుండి కాపాడి, మానవాళిని శాంతివేపు నడిపిన ఘనత బ్రెజ్నెవ్‌కే దక్కింది. అందుకే ఈ నాడాయన ప్రపంచ రాజకీయ వేత్తలందరిలోనూ ప్రముఖుడుగా పరిగణింపబడుతున్నాడు.

సరిగా సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతను బ్రెజ్నెవ్ నిర్వహించిన కాలంలోనే ప్రపంచ యుద్ధ ప్రమాదం నివారింపబడటం గమనార్హమైన విశేషం. బ్రెజ్నెవ్ నాయకత్వాన సోవియట్ యూనియన్ చేసిన కృషి ఫలితంగానే అమెరికా సోవియట్ యూనియన్ల మధ్య కీలకాయుధ పరిమితి ఒప్పందం (సాల్ట్) జరిగింది. అణ్వాయుధ పోటీ సంపూర్ణ నివారణార్థం రెండవ "సాల్టు" ఒప్పందం కోసం కృషి ముమ్మరంగా జరుగుతోంది. హెల్సింకిలో జరిగిన యూరప్ భద్రతా సమావేశం ప్రపంచ శాంతికి ఎంతగా దోహదం చేసిందో. దానిలో సోవియట్ యూనియన్ ఎంతటి కీలకమైన నాయకత్వ పాత్ర వహించిందో అందరికీ తెలిసినదే ఏ యూరప్ ఖండం నుంచైతే గత రెండు ప్రపంచ యుద్ధాలూ ప్రారంభమయ్యాయో, ఆ యూరప్‌లో సైనిక కూటాల రద్దు కోసం, ఆ యూరప్‌లో సౌమనస్యాన్ని తిరుగులేనిదిగా చెయ్యడం కోసం ప్రస్తుతం కృషి జరుగుతున్న సంగతి కూడా తెలిసినదే. యూరప్‌లో అటువంటి సౌమనస్య వాతావరణం ఏర్పడిననాడు, అది ప్రపంచంలో ఇతర ప్రాంతాలకుకూడా విస్తరించి, ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని తొలగిస్తుందని వేరే చెప్పనక్కర్లేదు.

ఈ దశలో, ప్రపంచ యుద్ధ ప్రమాదం నివారింపబడటమే కాకుండా, సోషలిస్టు ప్రజాస్వామిక, శాంతిశక్తులు విజయవంతంగా పురోగమించడం, సామ్రాజ్యవాద, శ్వేత జాత్యహంకార, యుద్ధ, అభివృద్ధి నిరోధకశక్తులు తిరోగమించుతూండటం మనం చూడగలం. వలసవాద, జాత్యహంకార శక్తులు ఆఫ్రికా ఖండం నుంచి తొలగింపబడటానికి యింకెంతో కాలం పట్టదు.

తరుణ స్వతంత్ర దేశాలు ఐక్యమై, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం, ఓ నూతన ఆర్థిక వ్యవస్థ కోసమూ సామ్రాజ్యవాదం పైనా, నయావలస వాదంపైనా పోరాటం జరుపుతున్నాయి, ఇటీవల విజయవంతంగా జరిగిన కొలంబో అలీన రాజ్యాల శిఖరాగ్ర మహాసభే యిందుకు నిదర్శనం. ఐక్యరాజ్య సమితి ఈనాడిక ఎంత మాత్రమూ సామ్రాజ్యవాదుల చేతి కీలుబొమ్మగా లేదు. సోషలిస్టు దేశాల తోడ్పాటుతో సామ్రాజ్యవాద దేశాలపై పోరాటం జరపడానికి, తరుణ స్వతంత్రదేశాలకు అనువైన వేదికగా తయారైంది.

పైన పేర్కొనబడిన పరిణామాలన్నింటిలోను కూడా సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగానూ, సోవియట్ యూనియన్ అధినేతగానూ కామ్రేడ్ బ్రెజ్నెవ్ వహించిన పాత్ర అనన్య సామాన్యమైనది.

ప్రపంచ శాంతిపట్ల, మానవాళి భద్రతా సౌభాగ్యాలపట్లా బ్రెజ్నెవ్‌కు గల అపార ప్రేమాసక్తులకు, 1975 లో మాస్కోలో జరిగిన చారిత్రాత్మక ప్రపంచ శాంతి మహాసభలో ఆయన చెప్పిన యీ క్రింది మాటలు ప్రతిబింబించాయి.

"రెండవ యుద్ధం ముగిసి దాదాపు ముప్పయ్యేళ్ళయిపోయినా యీనాటికి రైతుల నాగళ్ళకూ, భవన నిర్మాతల ఎక్స్‌కవేటర్లకూ బాంబు శకలాలూ, మందుపాతరలూ తగులుతూనే వున్నాయి. ఇవి గత యుద్ధ స్మృతి శకలాలే కాదు. ప్రస్తుత శాంతి కాలంలో భవిష్యత్ శాంతి భంగ కారక చిహ్నాలు కూడా యి. నేటికీ మాట నిజమైతే. ఈనాడు, గుట్టలకొలది మారణాస్త్రాలు, మానవ జాతినే సమూలంగా నాశనం చేసెయ్యగల విష వాయువులు ప్రపంచమంతటా గల సైనిక స్థావరాల్లో నిల్వ చెయ్యబడి, మోహరింపబడి యున్నవి, విమానాల్లో, జలాంతర్గాముల్లో సుసజ్జితం చెయ్యబడి వున్నాయి. ఇంతటి అత్యాధునిక విధ్వంసక శక్తిని, ఎదురొమ్ముపై పెట్టుకొని, సుస్థిర ప్రపంచ శాంతికొరకు పరితపించి ప్రయోజనమేమిటి?"

బ్రెజ్నెవ్ సోవియట్‌పార్టీ ప్రధాన కార్యదర్శి పదవీకాలంలో సోవియట్ యూనియన్ సర్వతోముఖమైన ప్రగతి సాధించింది. అలాగే, సోవియట్ యూనియన్ నాయకత్వాన సోషలిస్టు ప్రపంచం కూడా స్థిరమైన పురోగతిని సాధించి, పెట్టుబడిదారీ ప్రపంచాన్ని వెనక్కి నెట్టింది. మహోజ్జ్వలమైన సోవియట్ యూనియన్ అత్యంత శక్తివంతమైన పెట్టుబడిదారీదేశం అమెరికాను, ఉక్కు, నూనె, బొగ్గు వంటి పరిశ్రమల్లో యిప్పటికే అధిగమించింది. మొత్తం ఆర్థిక వ్యవస్థ పరంగా 1980నాటికి అమెరికాను దాటి ముందుకు పోబోతోంది.

అభివృద్ధిలో అమెరికానే అధిగమించుతున్న సోవియట్

ప్రపంచ శాంతి కోసం ఎనలేని కృషి, అంతర్జాతీయ సమస్యల పట్ల సూత్రబద్ధమైన వైఖరి, జాతీయ విముక్తి పోరాటాలకు అపార సహాయం, తరుణ స్వతంత్రదేశాల అభివృద్ధికి అరమరికల్లేని సహాయం వీటన్నింటి మూలంగా సోవియట్ యూనియన్ ఈనాడు ప్రపంచ ప్రజల దృష్టిలో అత్యున్నతమైన స్థానాన్ని వహిస్తోంది. ప్రపంచ మానవాళికి ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది.

సోవియట్ యూనియన్‌కు బ్రెజ్నెవ్ అధినాయకుడుగా వున్న కాలంలోనే సోవియట్ యూనియన్‌తో మన దేశపు సంబంధాల్లో గుణాత్మకమయిన మార్పువచ్చింది. అవి అత్యున్నతమయిన దశకు చేరుకున్నాయి. ఈ దశలో మనదేశం అమెరికన్ సామ్రాజ్యవాదుల చేతుల్లోను, దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తుల చేతుల్లోను తీవ్రమైన అనేక పరీక్షలకు గురికావల్సివచ్చింది. 1971 నాటి భారత - పాక్ యుద్ధంలోను, బంగ్లాదేశ్ విముక్తి సమయ కాలంలోను మన దేశం మిక్కిలి గడ్డుపరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చింది. 1971 లో చారిత్రాత్మకమైన శాంతి, స్నేహ, సహకార ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా సోవియట్ యూనియన్ మనకు అండగా నిలిచింది. కామ్రేడ్ బ్రెజ్నెవ్ నాయకత్వాన సోవియట్ యూనియన్ మనకిచ్చిన సహాయం మూలంగానే అమెరికన్ సామ్రాజ్యవాదులకు, పాక్ సైనిక పాలకులకు వ్యతిరేకంగా మనం విజయం సాధించగలిగామన్న విషయాన్ని సదా మనం కృతజ్ఞతాపూర్వకంగా సంస్మరించుకుంటాం.

శాంతి, స్నేహ, సహకార ఒప్పందం శిల్పి బ్రెజ్నెవ్

కీ. శే. పండిత జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో మన రెండు దేశాలమధ్య రూపొందించబడిన స్నేహ సంబంధాలు, బ్రెజ్నెవ్ పదవీకాలంలోనే సుసంఘటిత మయ్యాయి. గుణాత్మకంగా పెంపొందాయి:

1973 నవంబరు 27 న ఎర్రకోట మైదానంలో తన కివ్వబడిన స్వాగత సభలో బ్రెజ్నెవ్ చెప్పిన ఉత్తేజకరమైన యీ క్రింది మాటలు యీ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవడం సముచితంగా వుంటుంది:

"భారతదేశంతో స్నేహ సహకారాలన్నవి సోవియట్ యూనియన్ విదేశాంగ విధానంలో అంతర్భాగాలు, భారతదేశం వలసవాద దాస్యత్వంలోవున్నప్పుడు మేము మీతో వున్నాం భారతదేశంలో స్వతంత్ర రాజ్యం అభివృద్ధిచెందుతున్న రోజులలో మేము మీతో వున్నాం, మీ దేశం మీకీలక ప్రయోజనాలను నిలుపుకొనేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, బాహ్యశక్తులు మీ దేశంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో మేము మీతో వున్నాం

అలాగే యికముందు కూడా మీ సుఖంలో, మీ కష్టంలో మేము మీతో వుంటాం".

బ్రెజ్నెవ్ అన్న పై మాటలు ప్రతి భారతీయుని హృదయాన్ని కదిలించాయి.

కష్టసుఖాల్లో మీతో వున్నాం వుంటాం!

"కష్ట సుఖాల్లో మీ వెంట మేముంటాం" అన్న మాటలు యీ నాటికీ మన చెవుల్లో గింగురు మంటూనే వున్నాయి

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి బ్రెజ్నెవ్ నేతృత్వం వహించిన కాలంలోనే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం మరింత సమైక్యమైందన్న విషయం నిస్సందేహనీయం. 1968 లో చెకోస్లోవేకియాను వశం చేసుకోవడానికి సామ్రాజ్యవాదులూ, ఆ దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులూ విప్లవ ప్రతీఘాత కుట్రకు పూనుకున్న సందర్భంగా, సోవియట్ యూనియన్ నాయకత్వాన వార్సా ఒప్పంద రాజ్యాలు జోక్యం చేసుకోవాల్సి వచ్చిన రోజులు, సోషలిస్టు దేశాలకే కాకుండా, మొత్తం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికే అత్యంత క్లిష్టమైన రోజులు ఎవరూ మరచిపోయి వుండరు. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి అటువంటి తీవ్ర ప్రమాదమే మరొకటి, మావోయిస్టు నాయకత్వం, సోషలిస్టు దేశాలకు, ప్రజాస్వామిక శాంతిశక్తులకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులతోను, ప్రపంచంలోని అభివృద్ధి నిరోధక, ఫాసిస్టు శక్తులతోను చేతులు కలపడం ద్వారా దాపురించింది. కామ్రేడ్ బ్రెజ్నెవ్ అధినాయకత్వాన సోవియట్ నాయకత్వం చేసిన నిర్విరామము, అవిరామము, సూత్రబద్ధము అయిన కృషి ఫలితంగానే, మావోయిస్టు నాయకత్వం తన ఉన్మత్త ప్రయత్నాలను విరమించుకోవాల్సి వచ్చిందన్న సంగతి మనకు తెలిసిందే. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో యీనాడు అంతకంతకు ఎక్కువగా సమైక్యత వ్యక్తమవుతోంది మావో మరణానంతరం చైనాలో ఇటీవల సంభవించిన అనుకూల పరిణామాలు సోవియట్ నాయకత్వానికి ఒకకలికితురాయిఅనిచెప్పవచ్చు.

శ్రీ సి. రాజేశ్వరరావు
ప్రధాన కార్యదర్శి
భారత కమ్యూనిస్టు పార్టీ

కామ్రేడ్ బ్రెజ్నెవ్ సంపత్సౌభాగ్యలతో తులతూగే కుటుంబంలో ఏమీ పుట్టలేదు అక్టోబరు సోషలిస్టు మహా విప్లవానికి ముందు ఒక సామాన్య కార్మిక కుటుంబంలో ఆయన పుట్టాడు, పెట్టుబడిదారీ దోపిడీక్రిందా, జారిస్టు నిరంకుశ పాలన క్రిందా ఆయన బాధలుపడ్డాడు. అటువంటి హీనదశనుంచి, కమ్యూనిజంపట్లనున్న ప్రగాఢమయిన భక్తి ప్రపత్తుల కారణంగా, శక్తియుక్తుల కారణంగా, అవిరళ అవిశ్రాంత కృషి ద్వారా, త్యాగ నిరతి కారణంగా యీ నాడిటువంటి అత్యంత గౌరవప్రదమయిన స్థానానికి, ఆయన చేరుకున్నారు.

అపారానుభవం, అపురూపమైన వ్యక్తిత్వం

కామ్రేడ్ బ్రెజ్నెవ్ వ్యక్తిత్వం అపురూపమైనది. కార్మికుడుగా, వ్యవసాయ దారుడుగా మెటలర్జికల్ ఇంజనీరుగా, దేశభక్త యుద్ధములో సైనికాధికారిగా యువ కమ్యూనిస్టుగా, పార్టీ ఆర్గనైజరుగా, యింకా అనేక రంగాలలో ఆయనకు బహు ముఖానుభవముంది. ప్రజల్లో ప్రత్యక్ష కృషి క్రమంలో ఆయన ఉత్తీర్ణుడు. ఈ అపారానుభవం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవీ బాధ్యతల నిర్వహణలో ఆయనకు విశేషంగా తోడ్పడింది.

వ్యక్తిగా ఆయన నిగర్వి, దయార్ద్ర హృదయుడు, సాయిలా పాయిలాగా, హాస్యదుగా వ్యవహరిస్తాడు. ప్రేమార్ద్ర హృదయుడు, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వ కమిటీకి చెందిన మాకు కామ్రేడ్ బ్రెజ్నెవ్‌ను కలుసుకొనే గౌరవం పలుమార్లు కలిగింది. ఆయన విశిష్ట వ్యక్తిత్వాన్ని సన్నిహితంగా చూసే అవకాశం మాకు కలిగింది.

ఆయన అన్న యీ మాటల్నిబట్టి, కామ్రేడ్ బ్రెజ్నెవ్ విప్లవ మానవతావాదం మనకి అవగతమవుతుంది:

"ద్వితీయ ప్రపంచ యుద్ధపు తుదిరోజుదాకా, లక్షలాది నా సహచరులు యుద్ధరంగానికి సంబంధించిన పలు మార్గాలలో పయనించారు అంతకన్న సరిగా చెప్పాలంటే దారీ తెన్నూ లేని యుద్ధ రంగాలలో పయనించారు. దేశ భక్తి యుద్ధంలో ధైర్యస్థులైన సోవియట్ ప్రజలు చేసిన మరపురాని సాహసిక కృత్యాలను తలచుకున్నప్పుడు నా హృదయం గర్వంతో ఉప్పొంగుతూంటుంది. అదే సమయంలో యుద్ధరంగంలో వీరోచిత మరణం పొందిన వారిని తలచుకున్నప్పుడు నాజీ శిబిరాల్లో శత్రుబాంబుల తాకిడితో, మరణించినవారిని తలచుకున్నప్పుడు నా హృదయం ద్రవీభవిస్తుంది.

కామ్రేడ్ బ్రెజ్నెవ్ ప్రజల మనిషి. అందుకు ఆయన చెప్పిన యీ క్రిందిమాటలే తార్కాణం:

"పార్టీ నాకిచ్చిన నాయకత్వ స్థానంలో సమస్యలను పరిష్కరించేటప్పుడు, అది కార్మికుని జీవితంపై ఎటువంటి ప్రభావాన్ని కలగజేస్తుంది. అతని కది ఏమి సాధించి పెడుతుందన్న ఆలోచనే నా మనస్సులో ప్రముఖ స్థానం ఆక్రమిస్తుంది.

కామ్రేడ్ బ్రెజ్నెవ్ 70 జన్మదినోత్సవ సందర్భంగా, సోషలిజం, ప్రజాస్వామ్యం, శాంతి, మానవత్వాలకు అంకితమైన ప్రపంచ శక్తులకు ఆయన చేసిన అనన్య సామాన్యమైన సేవలకుగాను, ఆయనకు మన హార్దిక విప్లవాభినందనలు పంపుతూ బ్రెజ్నెవ్ చిరాయురారోగ్యాలతో వర్ధిల్లాలని అభిలషిద్దాం.

ఆర్వియార్

పనికొచ్చే ముక్క

"ఈ మధ్యన కనబడం లేదు యే వూళ్ళో వుంటున్నావు?" అని అడిగాడు ఒక పెద్దాయన నన్ను. చెప్పాను.

"అక్కడా? వాళ్ళందరూ అంతా కమ్యూనిస్టులే" అని ఆశ్చర్యం ప్రకటించాడు కమ్యూనిస్టులూ రౌడీలూ ఒక్కటే నన్న అర్థంలో.

"కమ్యూనిస్టులు లేరండీ రౌడీలున్నారేమోగాని" అని అన్నాను.

"అవ్వ పేరే ముసలమ్మ" అంటూ రెండూ ఒకటేనని తేల్చేశాడాయన. యీ సారి ఆశ్చర్యపోవటం నా వంతు అయింది!

పాపం. ఆ ముసలాయనకి యిలాంటి అభిప్రాయం ఏ నాటినుంచో నాటుకొని పోయింది, ఒక్క మాటతో నేను దాన్నెలా కొట్టి పారెయ్యగలను? ప్రజల్లో దురభిప్రాయాలు ఎంత మొండిగా లోతుగా వుంటాయో తెలియవచ్చింది. అదే అసలీ మాట నిజమేనా అనే సందేహమేరాదు అదేదో నిక్కచ్చిగా నిజమైనట్టే మాట్లాడతాడు. వ్రతాల పుస్తకాల్లో ఆఖర్న "యీ కథ రాసినవారికీ, విన్నవారికీ చెప్పినవారికీ సకల ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధిస్తాయి" అనే వాక్యాన్ని మనస్ఫూర్తిగా నమ్మేవాళ్ళ యెంతమందో లెక్కపెట్టగలమా? యీ వ్రతం చేస్తే యిది ఫలసిద్ధి అనే నమ్మకం పాతుకు పోయింది.

మా చిన్నపుడు పోతనగారి "కమలాక్షు నర్చించుకరములుకరములు" అనేపద్యాన్ని చెబుతూ మా గురువులు "దేవుణ్ణి పూజించని చేతులు చేతులా? కట్టెముక్కలుగాని! దేవుణ్ణి చూడని కళ్ళు కళ్ళా? గాజుముక్కలుగాని!" అంటూ యెంతో రమ్యంగా బోధించేవారు. నాకు-ఛాలా కాలందాకా మనకున్నవి కళ్ళు కాదనీ, గాజు ముక్కలనీ అభిప్రాయం వుండేది! మనం దేవుణ్ణి చూడ లేక పోయినా మనకున్నవి గాజు ముక్కలు కాదు, కళ్ళే అనే నిజం నమ్మడానికి యెంత బాధపడి పోయానో చెప్పలేను.

"నాయనా, దేముడి బొమ్మ దణ్ణంపెట్టు" అని చంటి పిల్లాడికి దేవుడికి దణ్ణం పెట్టడం ప్రోత్సహిస్తారు పెద్దలు. ఆ టెక్నిక్ వాడు యిహ జన్మలో వదిలి పెట్టడు! పుత్రుడు పున్నామ నరకం నుంచి తప్పిస్తాడని పుత్రుడి కోసం పలవరించే వాళ్ళు యెంతమందిలేరు? యెంతో పాపం చేసుకుంటేనే పాడు ఆడజన్మ వస్తుందని మూడు వంతుల మంది ఆడవాళ్ళు నమ్ముతారు. (ఆ మిగిలిన ఒకవంతూ కమ్యూనిస్టు ఆడవాళ్ళు అయివుంటారు!) అంటే అందరూ నమ్మేది కమ్యూనిస్టులు నమ్మరు. అందుకే వాళ్ళంటే అంత వ్యతిరేకత అట!

కమ్యూనిస్టు వ్యతిరేకతని ప్రత్యేకించి ప్రజలకి బోధించాలా? వ్రతఫలసిద్ధిలాగానే అనాదిగా ప్రజల్లో ప్రచారం అయి పోయింది. దాన్నిగట్టిగా నిలబెట్టటమాత్రం ప్రత్యేకించి చేస్తారు.

"వాడా? వాడు కమ్యూనిస్టురా బాబూ." అన్నాడనుకోండి. వాణ్ణి గురించిన అభిప్రాయం అంతా నిప్పులోపెట్టి ఒక్క ముక్కలో చెప్పేసినట్టు ధీమపుతాడు యీ చెప్పినవాడు. "జాగ్రత్తసుమా పులిగూపుల్లా వుంటుంది." అని హెచ్చరిక చేసినట్టే యీ హెచ్చరిక చేయటం. దేముడికి దణ్ణం పెట్టడం నేర్పినట్లే వాడికి తర్వాత మానెయ్యమని చెప్పడం బ్రహ్మతరంకాదు. ఆ నమ్మకం అలా గట్టిపడిపోతుంది! యిదీ అసలైన బ్రెయిన్ వాష్ (బుద్ధిశుద్ధి!)

కమ్యూనిస్టు వ్యతిరేకత అలా సంక్రమించింది! నిజమేమిటి? కమ్యూనిజం అంటే ఏమిటి? యీ చెడ్డమాట వాళ్ళని గురించి ఎలా ప్రచారమైంది? అని అడిగే నాథుడు వుండడు. "కమ్యూనిస్టు వ్యాప్తిని నిరోధించడం కోసం అమెరికావాడు యేదో యుద్ధం చేస్తున్నాడు" అంటూ అమెరికా వాడదేదో ధర్మకార్యం చేస్తున్నట్టే అనిపిస్తుంది ప్రజలకి. "అలా అయితే పెట్టుబడిదారీ వ్యాప్తిని రష్యా నిరోధిస్తోంది" అని అంటాం అనుకోండి. అదేదో కానిమాటనిపిస్తుంది. ఎందుకని? కమ్యూనిస్టు వ్యతిరేకత తరతరాయిగా దిగుమతి అయిన భావం.

మా మాస్టారొకాయన వుండేవారు. "కమ్యూనిస్టు" ఆ - పేరులోనే వుందిరా కటుత్వమంతాను. కాంగ్రెస్, ఎంత మృదువుగా వుంది? "రామ!" ఎంత మధురంగా వుంది? 'రావణ' ఎంత భీకరంగా వుంది?" అంటూ విశ్వనాథ సత్యనారాయణ బాణీలో ఆ పదాల్లోనే వాళ్ళ నైజంయేదో వున్నట్లు చిత్రించేవాడు.

ఇంకోఆయన వుండేవాడు. యీయనకి దర్శించే శక్తి యింకా యెక్కువ. "అసలా ఎరుపు రంగే చాలండీ వాళ్ళ సంగతి తెలుసుకోడానికి! ఎరుపంటే డేంజర్! ప్రమాదం. ఎర్రజెండా చూపితే రైలాగిపోతుంది. బయలుదేరదు. అంటే దేశానికి ఎరుపర్థంగు ఫుల్‌స్టాప్ అన్నమాట. మరి ముందుకు పోవటం లేదు. యీతత్వాన్ని యేలా యెదుర్కోవాలో నాకు తెలిసేదికాదు. కాని చిత్రమేమిటంటే యీ యిద్దరు మాస్టర్లు విశ్వసంగా బయట వెళ్ళబుచ్చినవాళ్ళే. కాని కమ్యూనిస్టు వ్యతిరేకతమాత్రం పుష్కలంగా వుండేది.

కమ్యూనిస్టులంటే కడుపులో చల్ల కదలించేవాళ్ళు. వున్నదాన్ని వున్నట్టు వుండనివ్వరు. అంతేతే అల్లరిమూక రౌడీలజ్జు. యీ రకంగా ప్రచారం జరుగుతుంది.

కచ్చితంగా కడుపులో చల్ల కదలకుండా వున్న కామందుల కడుపుల్ని కదిలించడానికే కమ్యూనిజం వున్నది. యీ దోపిడీ దొమ్మీని వున్నదాన్ని వున్నట్టు వుండకుండా చెయ్యడంకోసమే కమ్యూనిస్టులు వున్నారు. కాని అది రౌడీపనికాదు. మంచి పని కామందుల కడుపులు కదలకుండా చల్లగా వుండేటట్లు చెయ్యడమే రౌడీపని. కాని ఆ ముసలాయన యీ మాట వినిపించుకోకుండానే వెళ్ళిపోయాడు!

డాక్టర్ కోట్నిస్ అమరగాథ

ఆది రెండవ ప్రపంచ యుద్ధపు రోజులు, చైనా ఎర్రసైన్యం సోవియట్ రెడార్మీ సహాయంతో జపాన్ ఫాసిస్టు సేనల దురాక్రమణ నెదుర్కొంటున్న రోజులు, భారత జాతీయ కాంగ్రెసు చైనా ప్రజల పోరాటాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్న రోజులు.

ఆనాటి క్లిష్ట పరిస్థితుల్లో, పండిత జవహర్‌లాల్ నెహ్రూ చైనా ప్రజల స్వాతంత్ర్య పోరాటం పట్ల సుహృద్భావ సూచకంగా డాక్టర్ అటల్ నాయకత్వం క్రింద. గాయపడిన సైనికులకు వైద్య సహాయం నందించేందుకు ఒక వైద్య బృందాన్నిపంపింది అందులో సభ్యులు (1) డాక్టర్ మోహన్ లాల్ అటల్ (అలహాబాద్) (2) డాక్టరు యం ఆర్. చోల్కర్ (నాగపూర్) (3) డాక్టర్ దేబెన్ ముఖర్జీ (కలకత్తా) (4) డాక్టరు బి కె బాసు, కలకత్తా; (5) డాక్టరు డి. యస్. కోట్నిస్ (షోలాపూరు).

వీరిలో చివరివాడయిన డాక్టర్ కోట్నిస్ వైద్య సహాయంలో నిమగ్నుడై చైనాలోనే మరణించాడు. ఆయన జ్ఞాపక చిహ్నంగా కొద్దిరోజుల క్రిందట ఉత్తర చైనాలో భాగమయిన హోపీ రాష్ట్రంలో షిహియాచువాంగ్ అనే ఊళ్ళో డాక్టర్ కోట్నిస్ మెమోరియల్ హాలు నిర్మింపబడింది. దాని ఆవిష్కరణోత్సవంలో పాల్గొనేందుకు నాలుగవ డాక్టరయిన బి. కె. బాసు (ప్రస్తుతం ఇండియా-చైనా మిత్రమండలి కార్యదర్శి) నాయకత్వాన కోట్నిస్ కుటుంబ సభ్యులతో సహా ఒక సుహృద్భావ సంఘం బయలుదేరి వెళ్ళింది. వారు యిప్పుడు చైనాలోనే వున్నారు.

ఈ సన్నివేశ చైనా - భారత దేశాల మధ్య రాయబార సంబంధాలు తిరిగి నెలకొల్పబడ్డ తర్వాత చైనాకు వెళ్ళిన మొట్టమొదట సుహృద్భావ సంఘం యిదే. భారత ప్రధాని చాచిన స్నేహ హస్తాన్ని చైనా అందుకోవటం. తత్ఫలితంగా ఒక సుహృద్భావ సంఘం చైనాకు బయల్దేరి వెళ్ళడం ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాల పునరుద్ధరణకు నాంది ప్రస్తావన కావచ్చు.

కోట్నిస్ బృందం

డాక్టర్ కోట్నిస్ 1910లో షోలాపూర్‌లో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. బొంబాయిలోని గ్రాంట్ మెడికల్ కళాశాలలో పట్టభద్రుడై శస్త్ర చికిత్సలో ప్రత్యేక శిక్షణ పొందుతుండగా పండిత జవహర్‌లాల్ పిలుపు నందుకొని, చైనా యుద్ధరంగంలోగ్గతగాత్రులకు వైద్య సహాయం చేసేందుకు సమ్మతించాడు. ఆయనతో సహా పైన పేర్కొన్న బృందం చైనాకు బయల్దేరి వెళ్ళింది.

వీరె దుసురు హాంకాంగ్ మీదుగా కాంటన్ చేరుకున్నారు. మార్గమధ్యంలో వేలాది చైనా గ్రామాలు జపాన్ బాంబులకు ఆహుతి అవడం, రైతులు దుర్భర బాధలు అనుభవించడం చూశారు. కొన్ని వందల రాత్రిళ్ళు నిర్బంధంలోని సభ్యులే వెంట్రుక వాసిలో ప్రాణాలు దక్కించుకొని బయట పడ్డారు. ఈ అనుభవాలు డాక్టరు కోట్నిస్ మనస్సుమీద గాఢమైన ముద్రవేశాయి.

మార్గమధ్యంలో వీరె దుసురూ హాంకో, ఇచాంగ్ ఆసుపత్రులలో సేవచేసి చుంగ్‌కింగ్ చేరుకున్నారు. ఆ రోజుల్లో చుంగ్‌కింగ్ యుద్ధకాలపు రాజధాని. ఇక్కడుండగా డా॥ కోట్నిస్ తండ్రి చనిపోయినట్లువార్త వచ్చింది, తక్షణమే యింటికి బయలుదేర రమ్మని పిలుపులవెంట పిలుపులు వచ్చినా కోట్నిస్ లెక్కచేయక తనవిధిని నిర్వర్తించడంలో నిమగ్నుడయాడు. "మన కుటుంబం దుఃఖ సముద్రంలో ఉన్నమాట నిజమే, కాని యీ లక్షలాది నిరపరాధులకు సేవచేయడం యింకా గొప్పది" అని జవాబు వ్రాశాడు.

శ్రీ కంభంపాటి సత్యనారాయణ
(సీనియర్)

చుంగ్‌కింగ్ యుద్ధరంగానికి సమీపంలో నున్నందున మన వైద్య బృందం యెనాన్‌కి తరలివెళ్ళారు. అదే మొత్తం జపాన్ దురాక్రమణకు కేంద్ర స్థానం. అక్కడ వారొక వైద్య, విద్యా కేంద్రాన్నీ, అనేక చికిత్సాలయాన్నీ స్థాపించారు. కాని ఒక సంవత్సరం గడవక ముందే, డాక్టర్ చోల్కార్, డాక్టర్ ముఖర్జీ అనారోగ్యం కారణంగా భారతదేశానికి తిరిగి వచ్చారు. మిగతా ముగ్గురు (అటల్, బాసు, కోట్నిస్) యెనాన్‌కు పిలిపించబడ్డారు. ఎందుకంటే, చైనా రెడార్మీ అక్కడే ప్రజల్ని సమీకరించింది, సరిహద్దు ప్రాంతాలనునిర్మించి వాటిని పరిపాలించేది ఐక్య సంఘటన ప్రభుత్వం(కమ్యూనిస్టుపార్టీ, కొమింటాంగ్) ఆ ప్రాంతంలోనే, సుసంఘటిత గెరిల్లాసేన తన పోరాటాన్ని ఉధృతం చేసింది.

ఈ ముగ్గురు డాక్టర్లూ ఒక యుద్ధరంగం నుంచి మరొక యుద్ధరంగానికి వెళ్తూ, తరచు ప్రాణాపాయ స్థితిలో వైద్య సహాయంచేశారు. ఇంతలో డాక్టర్ అటల్ ఆరోగ్యం కూడా క్షీణించింది. అందువల్ల, ఆయన కూడా భారతదేశానికి తిరిగి వచ్చాడు. ఇక మిగిలింది డాక్టరు బాసు, డాక్టరు కోట్నిస్ మాత్రమే. డాక్టరు బాసు యెనాన్ ఆసుపత్రిలోను, డాక్టర్ కోట్నిస్ సరిహద్దు రాష్ట్రంలోను వేర్వేరుగా తమ విధుల్ని నిర్వర్తించసాగారు డాక్టర్ కోట్నిస్ కొత్తగా నిర్మింపబడ్డ [illegible] శాంతి చికిత్సాలయానికి మొట్టమొదట డైరెక్టరు. దాన్ని స్థాపించింది. డాక్టర్ నార్మన్ బెత్యూన్ అను కెనేడియన్ దేశస్థుడు. అప్పటికి అతడు మరణించినవాడు. ఈ చికిత్సాలయానికి సంబంధించి శస్త్రచికిత్సా కేంద్రాలు అనేక గ్రామాలలో రైతుల యిండ్లలో ఉండేవి అందువల్ల ఒక్కొక్క వార్డుకు వెళ్ళాలంటే, మైళ్ళ దూరం నడిచి వెళ్ళవలసి వచ్చేది.

ప్రమాద పరిస్థితిలో వైద్య సహాయం

ప్రాంతాలమీద శత్రువు తరచు బాంబులు కురిపిస్తూ ఉండటంవల్ల డాక్టరు కోట్నిస్ తరచు ఆసుపత్రిని ఎత్తివేసి. ప్రతి గ్రామంలో సురక్షితమైన కొండ గుహలకు తరలింపవలసి వచ్చేది. కొంత విరామం దొరకగానే తిరిగి దానిని నెలకొల్పేవాడు.

ఈ క్లిష్ట సమయంలోనే కోట్నిస్, చీఫ్ నర్స్ కో. చింగ్-లాన్‌ను ప్రేమించుకొని పెండ్లి చేసుకున్నాడు. 1942 ఆగస్టులో వారికొక కొడుకు పుట్టాడు, అతని పేరు ఇంగ్. హువా. అంటే అర్థం ఇండియా- చైనా.

చిరకాలం పౌష్టికాహారం లేనందున, సప్తాహాలు నకాలంలో సమకూరక పోవటం వల్ల, నిద్రాహారాలు లేక సేవచేస్తూండటం వల్ల డాక్టర్ కోట్నిస్ ఆరోగ్యం దెబ్బతింది. మూర్ఛ రోగానికి గురయాడు. అయినప్పటికీ అతను తన విధుల్ని నెరవేర్చటం మానలేదు. అతడు మూర్ఛరోగంతో బాధపడుతున్నట్లు అతని భార్యకు కూడా తెలియనీయలేదట. తీరిక సమయాల్లో శస్త్ర చికిత్సను గురించి ఒక గ్రంథం కూడా వ్రాయడం మొదలు పెట్టాడట.

జపాన్ సేనల ముట్టడివల్ల, కొమింటాంగ్‌లో కేంద్ర ప్రభుత్వపు ఆటంకాల వల్ల చికిత్సకు అవసరమైన మందులు తగినన్ని అందేవి కావు. కమ్యూనిస్టు సేనల అధీనం క్రిందవున్న ప్రాంతాలలో అనలేవుండేవికావు. చివరకు, మూర్ఛరోగం ఉధృతమై డాక్టరు కోట్నిస్‌ను తన పొట్టన పెట్టుకుంది 1942 డిసెంబరు 9 న ఆయన మరణించాడు.

మొత్తం సరిహద్దు ప్రాంతమంతా దుఃఖసముద్రంలో మునిగిపోయింది. చైనా రెడార్మీ, చైనా గెరిల్లాలు ఆయనను సైనిక లాంఛనంతో సగౌరవంగా సమాధి చేశారు.

జపాన్ వ్యతిరేక యుద్ధం సమాప్తమై కొమింటాంగ్‌తో అంతర్యుద్ధంకూడా ముగిసిన తర్వాత చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడింది అది విదేశీయ డాక్టర్లయిన డాక్టర్ కోట్నిస్. డాక్టర్ బెథ్యూన్‌ల గౌరవార్థం షిహియా చువాంగ్‌లో విప్లవ వీరుల సమాధిని స్థాపించింది. ఆ భవనంలో యిప్పుడు డాక్టర్ కోట్నిస్ స్మారక విభాగం ఆవిష్కరింపబడింది.

చైనా నాయకుల జోహార్లు

డాక్టర్ కోట్నిస్ మరణించినప్పుడు చైర్మన్ మావో-సే టుంగ్ స్వహస్తాలతో కోట్నిస్ సేవానిరతిని చైనీయులు ఎంతో ఆదర్శంగా తీసుకోవాలని వ్రాశాడు.

చౌ-ఎన్‌లై వ్రాసిన వాక్యం : "అతడు చైనా-భారత దేశాల మైత్రికి ఒకచిహ్నం," కోట్నిస్ కార్యము, ఐమాటని శత్రుపంచన లేకుండా కాపాడుతామని జనరల్ చూ టే వ్రాశాడు.

సన్ యెట్‌సేన్ సతి వ్రాసిన వాక్యం : "ప్రజలు ఆయనను యిప్పటికన్న యిక ముందు ఎక్కువగా గౌరవిస్తారు.

పరిచయం

కోకో ఆటలో ఆంధ్ర బాలికలు కొంత కాలంగా ముందడుగువేస్తున్నారు. ముఖ్యంగా 16 సం॥లలోపు బాలికలు. అటువంటివారిలో పశ్చిమగోదావరిజిల్లాకు చెందిన రత్నకుమారి ఒకరు

ఈ పాప 1963 లో పశ్చిమగోదావరి జిల్లా ఎర్రగుంటపల్లిలో జన్మించింది. ప్రస్తుతం తొమ్మిదవ తరగతి చదువుతోంది.

1972 నుండి కోకో ఆట ఆడటం ప్రారంభించింది.

మొదట 1973 లో సేలం జాతీయ పోటీలలో ఆంధ్ర జట్టులో ఆడింది. జట్టు నాలుగవ స్థానం పొందారు. 1974 లో షిమోగా జాతీయ పోటీలలో ఆంధ్ర జట్టులో ఆడింది. ద్వితీయ స్థానం పొందారు. 1975 అలీపూర్ జాతీయదూర్ పోటీలలో ఆడింది. ద్వితీయ స్థానం. ఈ సం॥రం జట్టు కెప్టెన్ కూడా రత్నకుమారి.

1975 నవంబరులో ఉత్తర ప్రదేశ్‌లో మీరట్‌లో జరిగిన రూరల్ జాతీయ పోటీలలో ఆడింది. ప్రథమ స్థానం పొందారు. ప్రతిభాపాటవ ద్వితీయ స్థానం రత్న దురదృష్టంగా వాకోవర్ లభించటం, వెంటనే ఈ సంవత్సరం ప్రథమ స్థానం పొందటం జరిగింది

ఇండియా మొత్తం లో కోకో ఆట ఉత్తమంగా ఆడే స్త్రీలలో రత్న ఒకరని ఆమె కోచ్ చెప్పారు.

రత్న 1975 అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంలో జరిపిన జాతీయ పోటీలలో రాజస్థాన్‌మీద 6 నిమిషాలు ఆడింది అంపైరు ఆశ్చర్యపోయారు

కోకో ఆటగాక రత్న రాష్ట్ర పోటీలో 800 మీటర్లలో ప్రథమ స్థానం, 200 మీటర్లలో ద్వితీయ స్థానం, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం పొంది వ్యక్తిగత ఛాంపియన్ అయింది బాస్కెట్‌బాల్ ఆటలో రాష్ట్ర పోటీలలో మూడవ స్థానం పొందిన జట్టులో ఆడింది.

మెరుపులా ఆడుతూ ఆటలో నేగాక మామూలుగా కూడ చలాకీగా వుంటూ చిన్న వయసులో పెద్దలు సాధించలేని ప్రగతిని రత్న క్రీడారంగంలో సాధించింది. ఈ పాప ముందు ముందు అనేక విజయాలను పొంది ఖ్యాతి గడించాలని ఆశిద్దాం.

—వెంపటి ఉమామహేశ్వరం

విశ్వకళాక్షేత్రం - సాలార్‌జంగ్ మ్యూజియం

"నవాబ్ మీర్ యూసఫ్ అలీఖాన్" అన్న పేరు వినగానే అతి కొద్ది మందికి మాత్రమే తెలుస్తుంది. అతని పేరువినాకూడ గురించి వింటే మాత్రం ప్రపంచమంతా గౌరవంతో అభివందనం చేస్తుంది. దానికి కారణం ఒకే ఒకవ్యక్తి ప్రపంచంలోని అద్భుతమైన వస్తువులెన్నింటినో కళాఖండాలనేకరించటం కోసం జీవితాంతం శ్రమించడమే కాక తన ఆస్తి యావత్తు సంపదను వెచ్చించడమే. అతడే "సాలార్‌జంగ్"గా ప్రఖ్యాతి గాంచిన నవాబ్ మీర్ యూసఫ్ అలీఖాన్. ఆయన దీక్షాయుత కృషిఫలమే, సాలార్‌జంగ్ మ్యూజియం."

హైదరాబాదు బస్ స్టాండులో దిగగానే, "మూసీకి అటుప్రక్క ఉన్నత సుందరమైన [illegible] భవనం. మెరిసిపోయే చరిత్ర పుటల్లోకి, మరణిపోలేని అనుభూతుల్లోనికి వింత ప్రపంచంలోకి రావలసిందిగా యాత్రికులను ఆహ్వానిస్తుంది. అద్భుతము గొలిపే అపూర్వమైన అమూల్యమైన వస్తువుల నిక్షేపం ఆ భవనం.

దేశ దేశాల నుండి వచ్చే విదేశీ పర్యాటకులు ఆంధ్రప్రదేశ్‌లో ఏది చూచినా చూడక పోయినా సాలార్‌జంగ్ మ్యూజియంని, చార్మినార్‌ని మాత్రం చూడకుండా వెళ్లరు.

ప్రాథమిక పాఠశాలల్లో సాలార్‌జంగ్ మ్యూజియం పేరును వినవుచున్న బాల బాలికలు, నిజంగా ఆ అపురూప వస్తు నిధిని చూడాలని ఉవ్విళ్ళూరుతుంటారు.

ఎనిమిది ఏళ్ళ క్రితమువరకూ దివాన్ దేవిడి ప్రాచీన భవనం యొక్క గదుల్లో

వున్న యీ అపురూప కళాఖండాలను భద్రపరచటానికి యిప్పుడు విశాలమైన, శోభాయమానమైన భవనం అమిరింది. కొత్త భవనం కట్టిన చోటుకూడా పూర్వపు దేవిడీ భవనానికి సమీపంలోనే వుంది. అంతేకాదు. ఆ రోజుల్లో మ్యూజియం భవనంకోసం వెతుక్కోవలసి వచ్చేది. ఇప్పుడు నయాపూల్‌కి కుడిప్రక్క హైకోర్టు భవనంలాగ, ఎడమ ప్రక్క మ్యూజియం భవనం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.

లోపలికి అడుగు పెడుతూనే 36 గ్యాలరీలుగా విభజింపబడిన మ్యూజియం అదో వింత ప్రపంచం. రోజూ దాదాపు 3 వేల మంది వయోభేదము లేకుండా దర్శించే ఈ మ్యూజియం వల్ల ఏటా 8 లక్షల రూపాయల ఆదాయం టిక్కెట్ల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి లభిస్తుంది

పూర్వపు హైదరాబాదుసంస్థానానికి తరాల తరబడి ప్రధాన మంత్రిత్వ పదవిలో వున్న సాలార్‌జంగ్ కుటుంబానికి చెందిన వాడే ఈ మ్యూజియం నిర్మాత నవాబ్ సాలార్‌జంగ్. 23వ. యేటనే ప్రధాన పదవి లభించింది. కానీ రెండున్నర సంవత్సరాలు ఆ పదవిలో వున్నాక రాజీనామా చేశాడు. అవివాహితుడు, అమూల్యమైన వస్తువుల్ని చిన్నా, పెద్దవి మొత్తం 40 వేల వరకు సేకరించాడు. 1949లో ఆయన మరణించాడు. 1951 డిసెంబరు 16న అంటే సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం కీ. శే. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దివాన్ దేవిడిలోని మ్యూజియం దేశ ప్రజలకు అంకితం చేశారు.

మ్యూజియం నిర్వాహకులు తదనంతర కాలంలో 2400 అపురూపవస్తువుల్ని కొత్తగా కొన్నారు. మరో 231 వస్తువులు బహుమతుల రూపంలో వచ్చాయి.

ఇవిగాక ఎన్నో పురాతనమైన అరబ్బీ, పార్శీ, సంస్కృత భాషల్లో 8 వేల వ్రాతప్రతులతో సహా వేలాది గ్రంథాలు కూడావున్నాయి.

ప్రస్తుతం ఏటా 23 లక్షల రూపాయల బడ్జెట్‌తో మొత్తం 260 మంది చిన్నా పెద్దా వుద్యోగులు పనిచేసే యంత్రాంగం ఈ మ్యూజియం నిర్వహణలో, అందులోని అపురూప వస్తువుల సంరక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్నది.

సాలార్‌జంగ్ పేరు వినగానే ఎన్నో వింతలు, మరెన్నో కళ విశేషాలు మనోఫలకం ముందు ప్రత్యక్షమవుతాయి.

ఇటీవలి కాలంలో మ్యూజియంలోని అనేక అపురూప శిల్ప సౌందర్యాల నమూనాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో తయారై హోటళ్ళలో, ఇళ్ళలో అలంకారాలుగా వెలుస్తున్నాయి.

అందులో ముఖ్యమైనది మెఫిస్టాఫెల్స్ మార్గరెట్ల దారు శిల్పం. ఒకే శిల్పంలో భిన్న ప్రకృతులు గల స్త్రీ పురుషుల్ని చెక్కిన అద్భుతమైనశిల్పమిది. ఈశిల్పానికి వెనుక అద్దం పెడితే, క్రూరంగా నవ్వుతున్న పురుష ఆకృతి, వెనుకప్రతిబింబంలో వినయంగా వున్న మార్గరెట్టా కనిపిస్తాయి. మరో ప్రఖ్యాతివహించిన శిల్పం పాలరాతితో మలచిన అపూర్వ సౌందర్యవతి రెబెకా. మేలిముసుగు లోంచి ఆ సౌందర్యమూర్తి వదనము కనిపిస్తున్నట్లు అత్యంత ప్రతిభతో మలిచాడా శిల్పి.

చిన్న పిల్లలకు సరదా అయిన వాటిలో మరమనిషి వచ్చి గేటు తలుపు తీసుకొని గంటలుకొట్టి తిరిగి వెళ్ళి తలుపు వేసుకునే గడియారం.

అసలు గడియారాలున్న గ్యాలరీలో ప్రపంచంలో ఎన్ని రకాల వింత గడియారాలున్నాయో అన్నీ కన్పిస్తాయి. అలాగే పింగాణీ సామాగ్రి అంగుళం పరిమాణం వుండే వాటి నుండి, నిలువెత్తు ప్రమాణంలో చిత్రవిచిత్రమైన నగిషీలు చెక్కినవి వున్నాయి. బియ్యపు గింజమీద చెక్కిన శిల్పాలున్నాయి. ఎన్నో అపూర్వమైన వర్ణ చిత్రాలున్నాయి. ఇలా యిందులోని కళా వస్తు సముదాయాల్ని వర్ణించటమంటే అసాధ్యమే.

పూర్తిగా చూడాలంటే [illegible] దాదాపు ఏడెనిమిది గంటలు పట్టే ఈ మ్యూజియం విజ్ఞానికొక చారిత్రక విజ్ఞాన గని. సాంస్కృతిక అభిరుచిగలవారు, అధ్యయనపరులు జాగ్రత్తగా వొక్కొక్కటి దానిని గురించి తెలుసుకోవాలంటే దాదాపు సంవత్సరం పడుతుందంటారు.

కానీ, మ్యూజియంలో ప్రదర్శనకు పెట్టినవి మొత్తం వున్నవాటిలో మూడోవంతు మాత్రమే. మిగతా రెండు వంతుల అపురూప సౌందర్యనిధిని అనేక కారణాలతో పై అంతస్తులలోని గిడ్డంగులలో భద్రపరుస్తారు.

సాలార్‌జంగ్ మ్యూజియం రజతోత్సవాల సందర్భంగా అఖిల భారత మ్యూజియంల బాధ్యుల మహాసభ, దానితోబాటు మ్యూజియంలోని వస్తువుల భద్రత, సంరక్షణకి సంబంధించిన సెమినార్ హైదరాబాదులో జరుపడం ఎంతో హర్షదాయకం.

అయితే ఈసందర్భంలో కొన్నిముఖ్యాంశాలను ప్రస్తావించవలసిన అవసరం వుంది.

మిగతా మ్యూజియంల మాటఎలావున్నా సాలార్‌జంగ్ మ్యూజియంలోని సామాగ్రిని భద్రపరుస్తున్నప్పుడు, పాత భవనం

మల్లిక్

లోంచి కొత్త భవనంలోకి మారుస్తున్నప్పుడు, అలాగే తరువాత తరువాత కూడా ఎన్నో విలువ కట్టలేనంతటి అపూర్వ కళాఖండాలు, వస్తువులు మాయమవుతున్నాయన్న ఫిర్యాదులు కళాభిమానులందరికీ ఎంతో విచారం కలిగించే విషయం. పాత సి.ఐ.డి. పోలీసు రికార్డులో వీటికి సంబంధించి అనేక కేసులు నమోదయి వున్నాయి. అన్యాయంగా నిందలు మోసి ఆత్మహత్యల దాకా వెళ్ళిన వారూ వున్నారు. మ్యూజియం లోపలి వారు, కొందరూ స్వార్థపరులు, అన్యాయపరులు అయిన బయటివారు కొందరు కలిసి చేసే దుష్ట పన్నాగాలకు బలై, ఎన్నో కళాఖండాలు దేశపుటెల్లలు దాటిపోతున్నాయన్న పుకార్లు వున్నాయి. వీటికితోడు రాజధానిలో కొందరు పెట్టుబడిదార్లు నిర్వహిస్తున్న ప్రైవేటు మ్యూజియంలు, ఈ అనుమానాన్ని మరింత ధృవపరుస్తూ వుంటాయి.

పురాతనఆలయాలలోని విగ్రహాలనేకం దొంగతనం జరగడం, అవి కొన్ని విదేశాల్లో దొరకడం వార్తల్లో చదువుతూనే వున్నాము. అందువల్ల అపురూప కళాసంపద కేంద్రీకృతమై వున్న ఇలాంటి మ్యూజియంలలో దొంగతనాలు జరిగాయన్న ఆరోపణలు కేవలంనిందలని కొట్టిపారవేయలేము.

ఈ మ్యూజియంలో ఏవేవి వున్నాయి? అన్నీ వున్నాయా లేవా? ఆ విషయాన్ని ఎన్ని ఏళ్ళకొకసారి తనిఖీ చేస్తారు? ఒకవేళ ఏదైనా కళాఖండం మాయమైతే, తీసుకున్న చర్యలు ఏమిటి? ఇవన్నీ కలిసి మనల్ని కలవరపెట్టే సమస్యా ప్రశ్నలు.

సాలార్‌జంగ్ మ్యూజియంలోని అపురూప వస్తువుల గురించి కొద్దో, గొప్పో తెలిసిన గైడ్‌లు కేవలం నలుగురు మాత్రమే వున్నారు.

విదేశీప్రతినిధివర్గాలు, ముఖ్య అతిథులు, విదేశీ పర్యాటకులు ఇలాంటివారికిమాత్రమే ఈ గైడ్‌ల సహాయం లభిస్తుంది. మిగతా వారంతా ఆ కళాఖండాలను చూసుకుంటూ పోవడం మాత్రమే జరుగుతూంది.

తిరిగి తిరిగి కాళ్ళు నొప్పులు పుట్టడం, విసుగెత్తి క్యాంటీన్‌లో కాఫీ ఫలహారాలు చేసి, పిల్లలకు గంటలు కొట్టే మనిషి గడియారం చూపెట్టడం కోసం లాన్‌లో బెంచీలమీదికి చేరుకోవడం సామాన్యులకు మిగులుతుంది.

దీనికి కారణం వారికి ఆసక్తి కలిగించే విధంగా ప్రతి గ్యాలరీలోని ఆ అపురూప వస్తువులను వివరించే నాధుడు లేకపోవడమే. ఆకళాఖండాల కింద రాసిన తెలుగు ఇంగ్లీషు అక్షరాలు, సంవత్సరాలు చదువుకొంటే ఏమి ఆసక్తి కలుగుతుంది? దీనివల్ల ఏమి తెలుస్తుంది? ప్రతిశిల్పం, ప్రతిచిత్రం, ప్రతి వస్తువు వెనుక ఒక ఆసక్తిదాయకమైన కథ వుంటుంది. ఆ కథని చెప్పగలిగిన గైడ్ కావాలి. కనీసం ప్రతి గ్యాలరీకి ఇద్దరు, ముగ్గురు గైడ్‌లువుంటే మ్యూజియంను చూసి కొంత తెలుసుకోగలిగామన్న సంతృప్తి దక్కుతుంది. అది నిర్వాహకులు ముఖ్యంగా తీసుకోవలసిన చర్య.

ప్రపంచంలో విదేశాల్లోనూ మ్యూజియంను ఒక శాస్త్రంగా అభివృద్ధి పరుస్తున్నారు. అందుకు ప్రత్యేక విద్యాలయాలు కోర్సులు వున్నాయి. మన దేశంలో రెండు శిక్షణాసంస్థలు మాత్రం పనిచేస్తున్నాయి. సాలార్‌జంగ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత మ్యూజియంతో అనుబంధించి ఇలాంటి విద్యాలయం నిర్వహించినట్లయితే అది ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది.

ప్రస్తుతం కేంద్ర విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో వుంది. ఈ కోర్సు నిర్వహణను ఆ విశ్వవిద్యాలయం ఆధీనంలో వుంచవచ్చు. మ్యూజియంపై పరిశోధన అత్యవసరం. ఈ లోపాలన్నీ తీర్చడానికి హైదరాబాదులో ఒక పూర్తి స్థాయి విద్యాలయం ఏర్పాటు ఎంతో వుపకరిస్తుంది.

మనరాష్ట్రంలోదాదాపు ప్రతిపెద్ద పట్నం లోనూ చిన్నదో, పెద్దదో మ్యూజియంలు వున్నాయి. మ్యూజియం వారోత్సవాలలో ఏవో హడావుడి మెరుపులు తప్ప ఎప్పుడూ అవి నిద్దరోతూ వుంటాయి.

కనీసం ఆ వారోత్సవాల సందర్భంగాను

మరే సంవత్సరంలోనయినా కొన్ని చారిత్రకమయిన కళాఖండాలను జాగ్రత్తగా బాధ్యులైనవారి రక్షణలో సాలార్‌జంగ్ మ్యూజియం నుండి పంపి, ఆ చిన్న మ్యూజియంలలో ప్రదర్శించే ఏర్పాట్లు చేయవచ్చు.

దీనివల్ల మ్యూజియంల పట్ల ఆదరణ, ఆసక్తి పెంపడానికి వీలుపడుతుంది.

ప్రఖ్యాతి వహించిన కళాఖండాల నమూనాలను జాగ్రత్తగా చేయించి వాటిని కూడా చిన్న మ్యూజియంలలో అలంకరించవచ్చు.

సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రవేశ రుసుము పాఠశాలల విద్యార్థులకు పూర్తిగా రద్దుచేయడం అవసరం. విదేశీయుల నుండి విదేశీ మారకంలో వసూలు చేసే పద్ధతి ప్రవేశపెట్టవచ్చు. స్వదేశీయులకు మాత్రం నామమాత్రంగా వసూలుచేసే పద్ధతిపుంచటం వాంఛనీయం.

చిత్రాల సూచిక :

పైన ఒకటి : ఎన్నటికీ చెరగని చిరునవ్వుల మూట: "అమ్మ" ఒడిలో........

పైన రెండు : మేలిముసుగులో పాలరాతి "రెబెక్కా"

క్రింద ఒకటి : హంస దౌత్యమునకు పురమాయింపా? ఏమో!

క్రింద రెండు : గ్రీకు పురాణ గాథల జగన్మోహిని — వీనస్

సీరియల్

[illegible] విజయలక్ష్మి

సజీవస్వప్నాలు

జరిగిన కథ

[కృష్ణా, పద్మా యువజంట. [illegible], ఒక అమ్మాయిని తీసుకొని క్లబ్ వార్షికోత్సవానికి వెళ్ళారు. గోపి అనే కుర్రాడు, 'నేను పేదవాడినే కాని, అడుక్కు తినేవాడిని కాను" అని చెప్పి క్లబ్బు వాళ్ళు ఉచితంగా పంచుతున్న పలకలూ, పుస్తకాలూ తీసుకోవడానికి నిరాకరించాడు. అతని వ్యక్తిత్వాన్ని చూసి ఆకర్షితురాలైన పద్మ, గోపీని బుజ్జగించి మాట్లాడింది. గోపి, తన తల్లిని గురించి చెప్పిన మాటలు నెమరేసుకుంటూ పద్మ తన పిల్లల్ని అనుసరించింది. వయసుకి మించిన ఆలోచనలు గోపీ భవిష్యత్తుపై దెబ్బ తీస్తాయేమోనని భయపడింది.

గోపిని గురించి కృష్ణ తమాషాకి తేలికగా అన్న మాటలు పద్మ మనసుని కలచివేశాయి. క్లబ్బు కార్యక్రమాల నివేదిక విని, "పేదల కష్టాల్ని కొంతంత దోచుకొని, ఎడంచేత్తో రవ్వంత విదిల్చటం" అని గోపి తల్లి అన్న మాటలు తలుచుకొని పరిశీలనలోనూ, విషాదంలోనూ మునిగింది పద్మ. "ఏ వల్ల ఒకరు లాభం పొందేలా నడుచుకో మనం చెయ్యలేనిదాన్ని గురించి ఆలోచించి బుర్ర పాడుచేసుకోకు" అంటూ కృష్ణ సముదాయించిన మీదట పద్మ మనసు తేలికపడింది.

మరుసటిరోజు కాలేజికి సెలవు పెట్టి గోపీవాళ్ళ అమ్మని చూడటానికి వెళ్ళింది పద్మ. తీరా ఆమె తన ప్రాణ స్నేహితురాలు పార్వతేనని తెలుసుకొని సంతోషిస్తుంది. పార్వతి కుటుంబం దారిద్ర్యం అనుభవిస్తున్నట్లు, పార్వతి భర్త అనారోగ్యంగా వున్నట్లు పద్మ తెలుసుకుంది. పార్వతి వెంట రేషను షాపుకి బయల్దేరిన పద్మ, 'పారూ, ఆయన్ని డాక్టరుకి చూపించలేదా?' అని ప్రశ్నించింది. — ఇంక చదవండి]

"అయ్యో, ఎందుకు చూపించలేదు? [illegible] మార్చి ఒకరిని నలుగురు ప్రైవేటు డాక్టర్లకి చూపించాను. ఆయన జబ్బు వాళ్ళకి అంతు బట్టినా పట్టక పోయినా వాళ్ళ జబ్బు మాట అంటు పట్టింది. ఏ డాక్టర్ దగ్గరికి వెళ్ళినా. బలానికని చెప్పి ఒకే రకం యింజక్షన్ వ్రాస్తున్నారు. తరువాత తెలిసింది ఆ ఇంజక్షన్ వ్రాస్తే మందుల కంపెనీ, డాక్టర్లకు యింజక్షన్ కింత చొప్పున డబ్బు ముట్టచెప్తుందట. దానికోసమే డాక్టర్లు వెళ్ళిన ప్రతీ పేషంటుకీ జబ్బుతో సంబంధం లేకుండా అదే యింజక్షన్ వ్రాసేస్తున్నారట" చిన్నగా నిట్టూర్చింది పద్మ.

"మన దేశాన్ని అధోగతికి లాక్కెళ్తోంది అధికార వ్యామోహంతో న్యాయాన్యాయాలు మరిచిన మంత్రి పుంగవులూ, పేదల కడుపులు కొట్టి బొజ్జలు పెంచుకొంటున్న సేఠ్‌లే కాదు, యిలాంటి వృత్తి ధర్మం. దయా దాక్షిణ్యం, మరిచిపోయిన విద్యావంతులు కూడా. ఇంతకూ అయన జబ్బేమిటని తేల్చారు? పాపం!" అవేదనగా అడిగింది పద్మ.

"కలిగినవాళ్ళకు రావలసినజబ్బు ఖర్మం కాలి అయనకు వచ్చింది. అన్నకోశంలో పుండు పడిందని అనుమానపడుతున్నారు. విశ్రాంతి, మందులు, ఆహారంలో మార్పు అవసరమంటున్నారు. విశ్రాంతి తీసుకోవాలి యింట్లో కూర్చుంటే మందులమాట దేముడెరుగు. ఉద్యోగంలో పరిస్థితేలా? ఏమిటో నా భవిష్యత్తును తలచుకుంటూంటే అంతా అగమ్యగోచరంగావుంది. ఆయన ఆరోగ్యం పూర్తిగా దిగజారితే మా బ్రతుకులెలా వుంటాయో తలచుకుంటూంటే గుండెచెదిరిపోతుంది పద్మా!" కన్నీళ్ళు చిప్పిల్లిన కంఠంతో చప్పున మొహం ప్రక్కకు త్రిప్పుకొంది పార్వతి. విశ్వ ప్రయత్నము మీద కన్నీళ్ళు రాలకుండా నిగ్రహించుకుంది. పార్వతి చేతి నందుకొని మృదువుగా నొక్కిందిపద్మ.

"బాధపడకు పారూ! ధైర్యాన్ని కూడా పోగొట్టుకుంటే యింక మిగిలేదేమీ వుండదు దేన్నీ సాధించలేం. కష్టాలు కలకాలం వుండవు పారూ! ఆయనకుఆరోగ్యం చక్కబడి మంచిరోజులు వస్తాయి."

"అలా అనే దాం మొండిగా బ్రతుకుతున్నా పద్మా! కాని—యీరోజు నిన్ను చూసి, నన్ను నేను మరచిపోతున్నాను. నా కన్నీళ్ళు చూస్తే ఆయన మరీ బెంబేలు పడిపోతారని సాధ్యమైనంతవరకు నిగ్రహం గానే వుంటాను ...పద్మా! అయ్యోనన్ను వున్నావు పాపం! నడక అలవాటు లేదుకదూ పోనీ...రిక్షాలో వెళ్దామా?"

"వద్దు. పరవాలేదు. నేన్నడవగలను." ఖంగారుగా పార్వతిని వారించింది పద్మ. తను అతి సుకుమారంగా కనబడటం ఇష్టం వుండదు పద్మకు.

కాని రేషను షాపు దగ్గరకు వెళ్ళేసరికి పద్మకు నిజంగానే అలుపొచ్చినట్లయింది. అక్కడున్న పొడుగాటి "క్యూ"ను చూసి గాని నీరసం ముంచుకొచ్చింది. పార్వతి వెనుక 'క్యూ'లో నుంచున్న పద్మకు మొట్టమొదటిసారి 'క్యూ'ల్లోనుంచుని సరుకులు కొనుక్కోవడమెంత బాధాకరమో అనుభవంలోకి వచ్చింది. అక్కడ జరుగుతున్న తోపులాటల్ని, త్రోసుకోవడాన్ని, వెనుకవచ్చినా సరుకులు ముందు తీసుకుపోవాలనే కక్కుర్తినిచూచిచిరాగ్గావుంది. వాళ్ళందరిలోప్రత్యేకంగా, అధునాతనంగా కనపడుతున్న తన వంక అక్కడున్నవాళ్ళు దారేపోయే వాళ్ళు గుచ్చి గుచ్చి చూస్తూంటేకంపరంగా వుంది. తెలిసిన వాళ్ళెవరయినా తన నలా చూస్తే ఏమనుకుంటారో నన్న ఆలోచన కూడా రాక పోలేదు.

"పద్మా! చాలాసేపు పట్టేలా వుంది. పోనీ...యింకో రోజు కలుద్దాం నువ్వింటి కెళ్ళిపోవే." పద్మ ముఖం చూచి జాలేసింది పార్వతికి.

"ఫర్వాలేదు. యిప్పుడు నే నింటికి వెళ్ళి చేసేదేం లేదు. పదనిద ముందుకు జరుగు."

పార్వతి మాటలు విని తన వైఖరికి కించపడింది పద్మ. రేషన్ 'క్యూల్లో' నుంచోవడం తప్పు పనేమీకాదే. ఎవరో తెలిసిన వాళ్ళు చూస్తే తన నేమిటో అనుకుంటారని తను బాధపడడానికి; అల్పమైన విషయాలకు ప్రాధాన్యతనిచ్చి బాధపడేంత కుసంస్కారా తను!! నో. నో. అదేంకాదు. మిధ్యా గౌరవాలంటే తనకేమీ వ్యామోహంలేదు

"పారూ! ముందుకుజరగవే. అడ్డంలో ఎవరైనా వచ్చి దూరేయగలరు." నవ్వింది పద్మ. తమవంతు వచ్చేసరికి తేలికగా నిట్టూర్చింది.

"గోధుమలా? అయిపోయాయి. రెండు బస్తాలొచ్చాయి. పొద్దుట పది నిమిషాల్లో ఎత్తుకుపోయారు." పార్వతి ముఖంలోని నిరాశను చూడలేకపోయింది పద్మ.

"అయిపోయాయా? యింట్లో జబ్బు మనిషికి కావాలి. బాబ్బాబు! మీకు పుణ్యం వుంటుంది. ఒక్క కే. జి. అన్నా యివ్వండి" బ్రతిమలాడింది పార్వతి. తమకు న్యాయంగా రావలసిన రేషన్ గురించి ఒక మనిషిని మరో మనిషి యింత హీనంగా దేవురించాలా? ... భగ్గుమంటూంది పద్మ హృదయం.

"అన్నీ! లేవు" ఖచ్చితంగా చెప్పాడతను. యీ వాదనేమి టన్నట్లుగా విసుగ్గా పార్వతివంక చూశాడు.

"అలా అనకండి. మళ్ళీ ఒకసారి చూడండి." "పార్వతి స్వరంలోని దీనత్వానికి క్రుంగిపోయింది పద్మ. 'అనువుగాని చోట అధికుల మనరాదు' అన్న సూక్తిని ఆచరిస్తూంది.

"లేవంటుంటే! నీ క్కాదూ చెప్పేది? ఒక్క గింజకూలేదు" కసురుకున్నాడతను. కోపంతో కందిపోయింది పార్వతి ముఖం.

"అసలేమిటి ఉద్దేశ్యం? ఉదయం అడిగితే స్టాక్ నిన్న సాయంత్రమే అయిపోయిందంటారు. సాయంత్రమడిగితే యీ రోజు ఉదయమే అయిపోయిందంటారు ఏమిటీ నాటకం?" పార్వతి ముక్కు పుటాలదురుతున్నాయి.

పద్మ అనుకోకుండానే పార్వతి ప్రక్కకు వచ్చి చెయ్యిపట్టుకుంది

"నాటకమా? నాకెందుకు నాటకం? ఏ నాటకాలేసినా మీ లాంటి [illegible] వెయ్యగలరు. అది మీకే చెల్లు" భూమి బ్రద్దలయి తనను దాచుకుంటే బావుండునని పించింది పార్వతికి. నిప్పులు కురిసే కళ్ళతో అతనివంక చూసింది పద్మ.

"ఏయ్ మిస్టర్! ఏమిటామాటలు!! జాగ్రత్త! ఒళ్ళు దగ్గర పెట్టుకు మాట్లాడు" గిరుక్కున వెనక్కి తిరిగి పార్వతి చెయ్యి పుచ్చుకుని లాక్కొని వచ్చింది. పద్మ కంఠంలోని దర్పానికి కొంచెం జంకి మౌనంగా వుండి పోయాడతను. దుఃఖాన్ని, కోపాన్ని బలవంతాన అపుకుంటూంది పార్వతి. ప్రపంచమంతటా అతి అట్టహాసంగా మహిళా సంవత్సరం జరుపుకుంటున్న సమయంలో గడపదాటిన ఆడది యింత గొప్ప గౌరవాన్ని పొందుతూంది. అవసరం కొద్ది వీధిలోకి వచ్చిన ఆడది తన చదువు, ఉద్యోగం, అంతస్తు, హోదా వీటితో సంబంధంలేకుండా ఏదో ఒక అవమానకరమైన మాటను వినకుండా, న్యూనత పరచే సంఘటన జరగకుండా యిల్లు చేరడం అరుదు.

ఎవరి ఆలోచనలో వారు అడుగులు వేశారో లేదో మెరుపులాంటి కారొకటొచ్చి పద్మ ప్రక్కనఆగింది. దాన్లోనుండి ఒక భారీ వ్యక్తి దిగాడు. "హలో! మిసెస్ పద్మా! ఏమిటిలా వచ్చారు? కాలినడకన బయల్దేరారు. కారే మయింది? ఆశ్చర్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తూందతని ముఖంలో. టౌన్‌లోని బిజినెస్ మాగ్నెట్, క్లబ్ మెంబరతను. అతన్ని చూసి గానే తనలోని ఆవేశాన్ని సంబాళించుకుంది.

"గోధుమలకోసమని వచ్చాము. ఈవిడ నా ఫ్రెండ్ పార్వతి." పార్వతి మౌనంగా చేతులు జోడించింది. అవిడకు ప్రతి నమస్కారంచేసి(పద్మవంక తిరిగాడతను. గోధుమల కోసం మీరు యిలా రావాలా? ఫోన్ చేస్తే నేను పంపేవాణ్ణి కదా!" అన్నాటికే షాపులో కూర్చున్నతను రాటను చూసి అదారా బాదరాగా పరుగెత్తుకొచ్చి చేతులు నలుపుకుంటూ నుంచున్నాడు. పద్మ హృదయం మండిపోయింది. యీగౌరవం వ్యక్తిగా తనకు కాదు, సంఘంలో తనకున్న హోదాకు తన భర్తతో అతనికున్న అవసరం అతని చేత అంత వినయంగా మాట్లాడింపచేస్తూంది.

"చూడు వీరికెన్ని గోధుమలు కావాలో తూకం వేసి మన డ్రైవరుతో పంపించు." అతను చెప్పింది అమలుపరపడానికి పరుగెత్తాడు గుమాస్తా,

మిమ్మల్ని డ్రాప్ చేస్తానురండి. తరువాత డ్రైవరు పట్టుకొస్తాడు గోధుమలు." వంగి కారు తలుపుతీసి పట్టుకున్నాడతను.

"నో. థాంక్స్. నా ఫ్రెండ్ యింటికి వెళ్ళాలి. మీరు వెళ్ళిరండి" అంది పద్మ గంభీరంగా.

"ఓ. కె. రేపు ఉదయం కృష్ణగార్ని కలుస్తానని చెప్పండి. మరి నేను సెలవు తీసుకుంటాను." వేగంగా దూసుకుపోతున్న కారును చూస్తూ చిత్తరువుల్లా నిలబడిపోయిన పద్మ, పార్వతిల దగ్గరకు గోధుమలు తీసుకొచ్చాడు గుమాస్తా.

"క్షమించండి అమ్మగారూ! తమరెవరో తెలీక......" నసిగాడతను. అతనివంక ఒక పురుగును చూసినట్లు చూసింది పార్వతి.

"ఒక్క గింజకూడ లేదన్నారు. యిన్ని గింజలెలా పుట్టుకొచ్చాయి?" అతని వంక తీవ్రంగా చూసింది పద్మ —

"అమ్మా! యజమాని అజ్ఞనుబట్టి నడిచే వాళ్ళమే గాని, జీతం డబ్బులతో బ్రతికే వాళ్ళం మాదేముందమ్మా? మాదీఅధ్వాన్నపు బ్రతుకే. ఏపూటకాపూట ఎలా గడుస్తుందన్న వ్యధ. నా బాధలో నేనుండి, ఆ చిరాకులో పొరపాటుగా మాట్లాడా. ఏమీ అనుకోవద్దు తల్లీ!" పార్వతి వంక జాలిగా చూశాడతను. అతని మాటలు విన్నాక కొంచెం శాంతించింది పద్మ.

"సంచి పట్టు పారూ!" పార్వతి చేతిలోని సంచినందుకోబోయింది పద్మ. రగులుతున్న అగ్నిపర్వతంఒక్కసారి బద్దలయింది. పద్మ చేతిని విడిపించుకుంది పార్వతి.

"వద్దు పద్మా! యింతనీచంగా వీళ్ళతో మాటలుపడి, యిలా నీ పేరుతో గోధుమలు తీసుకోవడానికి నాకు సిగ్గుగావుంది"ముందుకు సాగింది పార్వతి. ఆవేశంతో ఆవిడ పెదాలు వణుకుతున్నాయి. పార్వతి ముఖంచూచి యింకేం మాట్లాడడానికీ ధైర్యం చాలక మౌనంగా ఆవిడ ననుసరించింది పద్మ. కొంచెంసేపు మౌనం రాజ్యమేలింది. తన ఆవేశాన్ని నిగ్రహించుకోవడానికి ప్రయత్నిస్తూంది పార్వతి.

"పద్మా! నీ మాట కాదన్నానని బాధగా వుందా? ఏం చెయ్యను చెప్పు? బ్రతుకంతా అడుగడుగునా ఎదురవుతున్న అన్యాయాలకు అవమానాలకు అలవాటు పడటంతోనే సరిపోతూంది. ఎంత నిగ్రహించుకుందామన్నా నా రక్తం తకతక ఉడికిపోతూంది." ఆవేశం తగ్గిపోయాక కలిగే నిస్సత్తువతో నీరసంగావుంది పార్వతిముఖం. వెళ్ళేటప్పుడు [illegible] వున్నజోరు యిప్పుడులేదు. భర్త అనారోగ్యం గుర్తుకు వచ్చి తానుఅనాలోచితమైన పని చేయలేదుకదాఅనిపిస్తూంది. తన అభిమానం కంటె ముఖ్యమైన భర్త ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకునయినా తను గోధుమల్ని తిరస్కరించి వుండాల్సిందికాదు అనుకుంది.

"పారూ! నీ ఆవేశాన్ని నేనర్థం చేసుకోగలను. బ్రతుకులో కనీసపు కోరికలు తీర్చుకోవాలనే ఆశ ప్రతి మనిషికీ అవసరమైన ప్రాథమిక హక్కు. కోట్లాది ప్రజలకి యీ ప్రాథమిక హక్కు నివ్వలేకపోతున్న వ్యవస్థ ఎలా మారుతుందో తెలియడంలేదు" చుట్టూవాపరచుకుంటున్న చీరు చీకట్లలో పద్మ ముఖాన్ని చూడడానికి ప్రయత్నించింది పార్వతి.

"యీ వ్యవస్థ యింక మారి బాగుపడే స్థితిలో లేదు పద్మా! కుళ్ళి, కూకటి వేళ్ళతో కూలిపోతుంది." కసి ధ్వనించింది పార్వతి స్వరంలో. ఆలోచిస్తూ వుండి పోయింది పద్మ. కూకటివేళ్ళతో కూలి పోయే ఈ వ్యవస్థ స్థానే కళ్యాణపరహితమైన మరో అందమైన వ్యవస్థ ఆవిర్భవిస్తుందా?

"పారూ! యింక నేను వెళ్తాను. మళ్ళీ ఆదివారం కలుస్తాను." అంటూ రిక్షాకోసం చూసింది పద్మ.

"పద్మా! ఒక్క పావుగంట వుండి వెళ్ళి పోదువుగాని. నీతో కాసేపు గడిపితేగాని మళ్ళీ మామూలు మనిషి నయ్యేలా లేను. ఆపు డింటికి వెళ్ళానంటే నాదారిద్ర్యం, అసమర్థత వెక్కిరిస్తూ నా ఎదుటనిలుస్తాయి" పార్వతివైఖరి జారిపోతున్న ధైర్యాన్నికూడదీసుకుంటున్న ప్రయత్నంవుంది. ఎదురవబోయే సమస్యల్ని ఎదుర్కోలేని బలహీనత వుంది. స్నేహితురాలి సమక్షంలో బాధల్ని తాత్కాలికంగా మరచిపోవాలనే ఆశ వుంది.

"పద. యిప్పుడే నాకూ వెళ్ళాలనిలేదు. కాని మా ఆకతాయి వెధవలు నేను లేక పోతే ఇంటిని ఓకొలిక్కి తీసుకొస్తారు". కాని [illegible] భుజంమీద వేసుకుని స్నేహితురాలి ననుసరించింది పద్మ.

"ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు పద్మా!" భూమి వంక నిశితంగాచూస్తూ నడుస్తున్న పద్మ పార్వతి ప్రశ్న విని ఉలిక్కిపడి, నీరసంగా నవ్వింది.

"ఎందుకో కొరగాని ఆలోచనలు, పరిణతి చెందని భావాలు. నా మనఃస్థితి గురించి ఆలోచిస్తే నాకే చాలా ఆశ్చర్యమేస్తుంది పారూ! నా చుట్టూ పేరుకుపోతున్న అవినీతిని ప్రతిఘటించాలనే ఆవేశం మొస్తుంది. మరుక్షణంలో నేనొక్కదాన్ని యీ మొత్తం సమాజాన్ని ప్రతిఘటించి మార్చగలనా అనిపిస్తుంది. ఎవరికే అన్యాయం జరిగినా నా హృదయం విలవిలలాడుతుంది. ఆ అన్యాయం చేసినవాడి తల పగలగొట్టాలన్నంత ఆవేశమొస్తుంది. ఎవరి కన్నీటిని చూచినా నాకు కన్నీరు రాదు. ఆ కన్నీటికి కారణం తెలుసుకుని ఆ బాధను తీర్చాలని తపించిపోతాను." ఆగి, పార్వతి వంక చూసింది పద్మ. పార్వతి మౌనంగా వింటూ నడుస్తూంది.

"ఒకవైపు ఖరీదైన చీరలు, నగలు, ఖరీదైన తిండి, విశాలమైన బంగ్లా, సర్రున దూసుకుపోయే కారు కావాలి నాకు. మరోవైపు...కడుపు నిండా తిండి, ఒంటినిండా బట్టా లేని దౌర్భాగ్యుల్ని చూచినప్పుడు నా సంపదనంతా వాళ్ళకిచ్చి సాయపడాలని,... ధన, గొప్ప తారతమ్యంలేని, కేవలం విజ్ఞానాన్ని మాత్రమే పంచే ఒక ఆదర్శ పాఠశాల నడపాలని ... ఏవేవో ఆలోచనలు, నా పిచ్చిగాని వీటికెలా సమన్వయం కుదురుతుంది పారూ! ఇవన్నీ నిజాయితీలేని ఆలోచనలనిపిస్తుంది. నాకే." అవేదన, ఆత్మన్యూనతాభావం తొంగి చూశాయి పద్మ స్వరంలో. పద్మ ఆలోచనలని యథాతథంగా తన ముందు పరుస్తూంటే కళ్ళు విప్పార్చి చూస్తూ వుండిపోయింది పార్వతి.

(సశేషం)



ఎర్రఅల

"[illegible] ఆకులు ఎర్రగా వుంటాయి" అని అతను అన్నాడు.

"అలా ఆకు పచ్చగా వుంటుంది" అని నా [illegible] తెలిపాను.

"కాదు...ఎర్రగా" అని ఆ కుర్రవాడు గద్దించాడు. [illegible] "అది ఎరుపు. కన్పిస్తోందా!" అని దెబ్బలాడాడు

"అవునవును"

"అది ఏ రంగు?"

"ఎరుపు"

"ఆకులు ఏ రంగు?"

"ఎరుపు"

"[illegible]?"

"ఎరుపు"

"మంచిది, బోకే. ఎర్ర [illegible] కోసం ప్రారంభించిన [illegible] చేతులన్నీ [illegible]

'[illegible]' అతనితో పాటు [illegible]

[illegible]

[illegible]

"[illegible]"

"[illegible]"

"[illegible] ప్రపంచం [illegible] పట్టుకొని [illegible] పేడపాడు".

"పటికం కూడా వస్తుంది.

"సరిగా చెప్పావు." అతను తృప్తిగా మిన్నాడు అత్యంత ఆనందంతో [illegible] పిడికిలి బిగించి బలంగా కొట్టాడు. [illegible] మూల్గింది. దాదాపు [illegible] వచ్చింది.

"నీవు ఇప్పుడు నన్ను నమ్ముతావా?" అతను నా కళ్ళలోకి సూటిగా చూస్తూ [illegible]

"కాదనేదేముంది — కానిదేముంది" [illegible] గొణిగాను.

అలలు ఎన్నిసార్లు వుంటాయో? వచ్చేవారం చూద్దాం!

గతవారం గూర్చి

ప్రసిద్ధ నావికుడు కెప్టెన్ [illegible], ఒకసారి తగినంత లోతులో షార్క్‌ను ఈటెతో పొడిచాడు. ఆ గాయం నుండి ప్రవహిస్తున్న రక్తం ఆకు పచ్చ రంగులో వుండటంచూసి ఆశ్చర్యపోయాడు.

సముద్రంలో బాగా లోతులోకి చూస్తే, ఏలిమి పచ్చికల ఎరుపు అరంజి, నలుపు తమ కాంతిని కోల్పోయి, బూడిద ఆకుపచ్చగా కనిపిస్తాయి. ఎరుపు రక్తంకూడా బాగా లోతు నీటిలో ఆకు పచ్చగా మారుతుంది.

అది కేవలం నేత్ర భ్రమ అనుకోండి. కాని కొన్ని రకాల రక్తం నిజంగా ఆకు పచ్చగానే వుంటుంది.

వెన్నెముక గల ప్రాణుల రక్తంలోని హిమోగ్లోబిన్‌లోకి ఇనుము ప్రవేశిస్తుండటం వల్ల, వాటిరక్తం ఎర్రగానే వుంటుంది. అయితే అనేక రకాల సముద్ర కీటకాల రక్తంలో హిమోగ్లోబిన్‌బదులు క్లోరోక్రుమోరిన్‌లో వుంటుంది. క్లోరోక్రుమోరిన్‌లో ఐరన్ అక్సైడ్ వుండటంవల్ల ఈ ప్రాణుల రక్తం ఆకు పచ్చగా వుంటుంది. గాజురొయ్య, సాలీడు, మండ్రగబ్బ, కటిల్‌ఫిష్ ఎనిమిది కాళ్ళ జంతువుల రక్తం నీలిరంగులో వుంటుంది. వాటి రక్తంలో హిమోగ్లోబిన్ స్థానే వుండే హిమోసయానిన్‌లో రాగివుండటమేఇందుకు కారణం.

కాబట్టి రక్తమంతా ఎరుపుకాదు. కొన్ని రకాల రక్తం ఆకుపచ్చ, మరికొన్ని రకాల నీలిరంగు,

— రావ్.

గతవారం నవ్వండికార్టూనుకు మీరు పంపిన నవ్వులు!

* రాము: ఏరా! నిన్న సోషల్ మాస్టారు ఏం చెప్పారు...అని అడిగితే ... బంతి చూపిస్తా వెందుకూ ?...

సోము : ఓరి మొద్దూ...బంతిని సరిగా చూడు ! భూమి గుర్తు వస్తుంది ! అక్షాంశాలు రేఖాంశాలు పాఠం చెప్పారు !

* డి. ఎ. వి. ప్రభాకరచలం, 10 వ తరగతి, ఏలూరు.

* గోపి : ఏరా!...ఫ్యూల్ ఫుట్‌బాల్ — ఇంటికి తీసుకు వెళ్తున్నా వెందుకు ?...

జిప్పి : అందరూ...హోంవర్క్‌కి ఇస్తున్నారు...మీరు కూడా ఇవ్వండి అని డ్రిల్ మాస్టారిని అడిగితే...ఈ బాల్ ఇచ్చారు...

—ఎ. ప్రేమరాజ్, చంచల్‌గూడ హైద్రాబాదు.

* రాము ; అరేయ్...క్లాసుకు బంతి ఎందుకురా తీసుకు వస్తున్నావ్... డ్రిల్లు పీరీడ్ లేదుగా ?

సోము : తెలుగు పీరీడ్‌లో మాస్టారు నిద్రపోతున్నారుగా ! అపుడు ఆడుకుందాం !!...

—వి. జగదీష్, 7వ తరగతి, వరంగల్.

* వాది : ఏరా... క్లాసులో కూడా బంతి ఆట ఆడతావా ?

బుచ్చి : లేదు ! ఇవాళ పేపర్లో మళ్ళీ తుఫాన్ వస్తోందని రాశారు ! ఒకవేళ బడికి సెలవిస్తే...ఆడుకుందామని!!

— అన్నపరెడ్డి గోపీచంద్ అవనిగడ్డ.

* బుజ్జి: ఒరే విజ్జీ!మొన్న ఒక ఆటగాడు తన్నిన ఫుట్‌బాల్ ఎగిరి... చంద్రమండలంలో పడిందిట...

విజ్జి : అదే...నాకు దొరికింది! తీసుకు వస్తున్నా !?...

— వంగేటి విజయలక్ష్మి, భద్రాచలం.

తమ్ముళ్లూ ! చెల్లాయిలూ!

మీ ఉత్తరాలు అన్నీ అందుతున్నాయి నవ్వించండి బొమ్మకు ఎన్నో నవ్వులు ఎందరో పంపించారు; కానీ — ఎక్కువ మంది బొమ్మకు, జోక్‌కు సంబంధం లేనివి పంపించారు; అలాంటి జోక్స్ విడిగా పంపించండి; బాగున్నవి బొమ్మ వేసి ప్రచురిస్తాను. ఈసారి నవ్వించండి; నవ్వులు ఇంకా ఎక్కువ మంది పంపిస్తారని అనుకుంటున్నాను.

బాలసంఘం సభ్యులు ఎక్కువగా వున్నందున ఈ వారం కూడా కథలు ఏవీ చెప్పడంలేదు; వచ్చే వారం నుంచి మంచి మంచి కథలు చెప్తాను :

బాలసంఘంలో వారం వారం సాధ్యమయినంత మందిని చేర్చుకుంటున్నాం. మిగతా వారి పేర్లు కూడా త్వరత్వరగానే వస్తాయి; ఈ లోపల అందలేదేమోనని మళ్ళీ మళ్ళీ కార్డులు రాయవద్దు ;

నూతన సంవత్సరంలో ఒక మంచి సీరియల్ నవల మీకు అందించ బోతున్నాను. అందరికీ జే జేలు; మళ్ళీ వచ్చే వారం కలుసుకుందాం ;

— మీ గీతా.

తారలు

చూడు చూడుము బాలలారా!
చూడు దివిగో మనసుతీరా
నీలి గగనపు సీమ నక్ష
త్రాల బృందములన్

వన్నె చిన్నెల సన్నజాజులు
మిన్నుమీదను జల్లినట్టుగ
ఇంపు సొంపుల చిందు చుక్కల
గుంపు లయ్యావిగో

కనుల విందుగ గరికపోచల
కొనల పైనా నిలిచి మెరిసే
మంచు చినుకులవోలె తారా
మాల లయ్యావిగో

అమర లోకములోని అచ్చర
లేమలుంచిన దివ్వెలేమో
ఆరకుండా వెలుగు రెక్కల
బారు లయ్యావిగో !

— ఈదులపల్లి వెంకటేశ్వరరావు.

జాబులు! జవాబులు!!

కుమారి కె.ని లక్ష్మి, ప్రొద్దుటూరు

* చెల్లాయ్ : నువ్వు 14 ఏళ్ళకే ఇంటర్ మీడియట్ చదువుతున్నందుకు ఆశ్చర్య పడటంలేదు ; ఆనందిస్తున్నాను ; కలం స్నేహం గురించి తొందర్లోనే ఆలోచిస్తాను.

డి.ఎ.వి.ప్రభాకరచలం ఏలూరు.

* తమ్ముడూ : నువ్వు గీత బాలసంఘంలో చేరడానికి ఫీజు కట్టవలసిన పనిలేదు ; నువ్వు ముందు సభ్యునిగా చేరు; తర్వాత మిగతావన్నీ తెలుసుకోవచ్చునుగాని...

మూలంరెడ్డి మోహన్‌రెడ్డి, కావలి

* తమ్ముడూ: మీయువజన సంఘం విషయాలన్నీ తెలుసుకొన్నాను. మీరు మీవూళ్ళో బాలసంఘం నడుపుతానంటున్నారు చాలా సంతోషం ; మీ బాలసంఘం విశేషాలు మాకు తెలుపుతూ వుండండి. 'బాలసంఘం వార్తల'లో ప్రచురిస్తాము. మా సహకారం ఎప్పుడూ వుంటుంది.

ఎలుబండి వెంకటేశ్వరరావు
రాజమండ్రి.

* తమ్ముడూ : నీ ఆశయాలు ఎంతో మంచివి. నువ్వు తప్పకుండా మంచి రచయితవు అవుతావు.

కుమారి వి. అరుణకుమారి.
కొణిజెర్ల.

* చెల్లాయ్ : నీకు యిష్టమయిన కథలు తప్పకుండా ప్రచురిస్తాం ;

ధరణిప్రగడ వెంకట సూర్య నరసింహారావు. తణుకు.

* గీతా బాలసంఘంలో పొరుగూరువారికాదు పొరుగు రాష్ట్రంవారు కూడా చేరవచ్చు. నేను అక్కయ్యనా ! అన్నయ్యనా ; అది సస్పెన్స్‌లోనే వుంచు ; నువ్వు మాత్రం నా తమ్ముడివి ;

కుమారి రాధారాణి,కొత్తగూడెం.

* చెల్లాయ్ : నువ్వు వక్తృత్వపు పోటీల్లో బహుమతులు పొందినందుకు ఆనందిస్తున్నాను. నీకు పాటలు ప్రస్తుతం నేర్పలేను ; బొమ్మలు వెయ్యడం త్వరలో నేర్పుతాను.

పొట్టి కథలు !

మీలోచాలామంది కథలు రాయాలని ఉత్సాహపడుతున్నారు కదా ; అయితే... వినండి :

మీ ఇంట్లో జరిగిన సంఘటనగానీ, బళ్ళో జరిగిన విషయంగానీ...ఏదయినా చిన్న సంఘటన తీసుకొని, హాస్యంతప్పు మించకుండా దాని పంపండి. మీరు మామూలుగా మాటాడే భాషలో రాస్తే చాలు. పాత్యపుస్తకాల భాష రాయవద్దు. సంఘటన ఏదయినా పర్వాలేదు.

మీరు పంపినే వాటిలో బాగున్నవి 'పొట్టికథలు' పేరుతో ప్రచురిస్తాం. ఈ కథలుకూడా గీతాబాలసంఘం. సభ్యులుమాత్రమేరాయాలి ; పొట్టికథలు C/O విశాలాంధ్ర.విజయవాడ. 4



చిన్నారిలోకం—గీతాబాలసంఘ సభ్యుల జాబితా—2

50. టి. వీర గోవిందరాజులు నాయుడు 10 వ తరగతి పెరవలి. అభిరుచులు ; చిత్రలేఖనము, నాటికలు, హిందీఅంటే అభిలాష.

51. కె. రాజశేఖర్ చావలి 9 వ తరగతి కర్నూలు. అభిరుచులు: బొమ్మలు, కార్టూన్లు కలం స్నేహం.

52. యం. లక్ష్మణరెడ్డి 6 వ తరగతి విజయవాడ-4 అభిరుచులు : బొమ్మలు గీయటం, కలం స్నేహం.

53. కె. యస్. వి. రష్మితకాశ్ 7 వ తరగతి, కర్నూలు. అభిరుచులు : బొమ్మలు కార్టూన్లు, కలం స్నేహాలు.

54. డి. వి. సుబ్బారావు, 9 వ తరగతి దరిశి. అభిరుచులు ; బొమ్మలు గీయటం, కథలు రాయటం.

55. టి. హనుమంతరావు 8 వ తరగతి మధువల్లి అభిరుచులు: కథలు రాయటం.

56. ఏ. శ్రీనివాసరావు 8 వ తరగతి కానూరు. అభిరుచులు: డ్రాయింగు వేయుటం, బొమ్మలు గీయటం.

57. జి. యల్. నారాయణ 10 వ తరగతి, సికింద్రబాదు అభిరుచులు, మ్యూజిక్. డ్రాయింగ్, కథలు, కలంస్నేహం.

58. కె. ఏ. యస్. ప్రసాద్‌రాజు 9 వ తరగతి తాడేపల్లిగూడెం, అభిరుచులు: చిత్రలేఖనము, పుస్తకములు చదవడం.

59. డి. వి. యస్. నరసింహారావు, 10 వ తరగతి తణుకు. అభిరుచులు; బొమ్మలు గీయుటము, కార్టూన్‌లు వేయటం.

60. వి. తారకేశ్వరరావు. 9 వ తరగతి మునగపాక.అభిరుచులు,కార్టూన్‌లువేయడం సాహిత్యం.

61. వి. గోవిందరావు, 7 వ తరగతి నాగులపల్లి, అభిరుచులు: కథలు రాయటం, బొమ్మలువేయటం.

62. యస్. గురునాథరావు, 9 వ తరగతి తాడేపల్లిగూడెం. అభిరుచులు: కవితలు, కథలు. బొమ్మలువేయడం డిబేట్స్.

63. వి. చంద్రశేఖర్ 10 వ తరగతి, విజయవాడ-4. అభిరుచులు; కథలు, ఆర్ట్స్ కార్టూన్స్‌వేయడం.

64. ఏ. అరుణకుమారి 9 వ తరగతి కొణిజర్ల. అభిరుచులు; కథలు రాయటం.

65. పి. కృష్ణ మోహన్, కొణిజర్ల, అభిరుచులు: బొమ్మలువేయడం.

66. కె. వి రమేష్‌బాబు. 9 వ తరగతి, పీలేరు. అభిరుచులు: కథలు, బొమ్మలు వేయడం, కార్టూన్‌లు:వేయడం.

67. డి. హెచ్. జాకబ్ 6 వ తరగతి వినుకొండ, అభిరుచులు: కథలు, బొమ్మలు కార్టూనులు, కలం స్నేహం చేయడం.

68. జి. సుందరయ్య 9 వ తరగతి పీలేరు : అభిరుచులు కలం స్నేహం; కథలు రాయడం, కార్టూను వేయడం.

69. వి. బాలశేఖర్, ఇంటర్ మీడియట్ తెనాలి. అభిరుచులు : కథలు రాయటం.

70. వాకా రవికుమార్, 3 వ తరగతి నూజివీడు అభిరుచులు : ఆటలు ఆడుట, బొమ్మలు గీయుట

71. అంబటిపూడి సూర్యనారాయణ మూర్తి 10 వరగతి కొత్తపేట అభిరుచులు: కథలు రాయడం కలం స్నేహం.

72. కావుమూరి గుణేరా 5 వ తరగతి తేర్నిపోలు. అభిరుచులు : కథలు రాయటం బొమ్మలు, కార్టూన్‌లు కలం స్నేహం.

73. రాధారాణి ఇంటర్ ఫైనల్‌గ కొత్తగూడెం. అభిరుచులు : బొమ్మలు, కథలు, చిత్రకళ, ఆటలు, నవలలు చదవడం.

74. వి. వి. శివరామకృష్ణ 8 వ తరగతి విజయవాడ.3 అభిరుచులు: కార్టూన్స్ రాజకీయాలు, బొమ్మలు వేయుట, సినిమా చూచుట

75. యం. వి. గంగారాం, 10 వ తరగతి, విజయవాడ.4. అభిరుచులు; నవలలు చదువడం, పాటలు పాడడం, సినిమాలు చూచుట.

76. అన్నం ఉమాసుందరి 5 వతరగతి, పాలకొల్లు. అభిరుచులు : సినిమాలు చూచుట, పాటలు పాడుట.

77. వి. రాంబాబు, 10వ తరగతి, సింగరాయకొండ. అభిరుచులు: కలం స్నేహం, కథలు రాయటం.

78. వి. అజయకుమార్, 10వ తరగతి, గణపవరం, అభిరుచులు: కథలు రాయటం, బొమ్మలు, కార్టూన్లు, కలం స్నేహం.

79. పి.వి.ఆర్.కె. కుమారి, 10వ తరగతి, కందుకూరు, అభిరుచులు: బొమ్మలు, కలంస్నేహం, పాటలు, కార్టూను, కథారచన, పత్రికలు, సినిమాలు చూడటం, ఆటలు ఆడటం.

80 యు. శ్రీనివాస్ 9 వ తరగతి, కొవ్వూరు. అభిరుచులు: కథలు చదవడం, రాయటం, పజిల్స్ వ్రాయటము.

81. అన్నం లలితకుమారి, 4వ తరగతి, పాలకొల్లు. అభిరుచులు: పాటలు పాడుట, ఆటలు ఆడుట.

82. యస్. చెంచు రామారావు 9 వ తరగతి ప్రొసంగుకపాడు : అభిరుచులు : డ్రాయింగులు, కార్టూన్‌లు, కలం స్నేహం.

83. యస్. రత్నాజీరావు, 10వతరగతి, నర్సాపూర్ అభిరుచులు : కథలు వ్రాయుట, కలం స్నేహం, పుస్తకములు చదువుట.

84. యస్. ఏ కామేశ్వరరావు, 9 వ తరగతి; తాడేపల్లిగూడెం.

85. ని.హెచ్. రామారావు, 1st ఇంటర్, గుంటూరు - 4 అభిరుచులు : బొమ్మలువేయుట, సినిమాలు చూచుట.

86. బోడెపూడి బాలశేఖర్,1st ఇంటర్, తెనాలి. అభిరుచులు ; జోక్సు, కథలు, బొమ్మలు, ఆటలు, కలం స్నేహం.

87. మీసాల శివగిరి, 10 వ తరగతి, ఏలూరు. అభిరుచులు : పత్రికలు చదవడం, నవలలు చదవడం, కార్టూనులు వేయడం.

88. ఆర్. విజయకుమార్ ఇంటర్ H. E. C. బూర్గంపహాడ్ అభిరుచులు : పాటలు, సినిమాలు చూడడం, చదవడం, నాటికలు, కలంస్నేహం.

89. వి. లక్ష్మీనరసమ్మ. 7 వ తరగతి గొల్లపల్లి, అభిరుచులు : కుట్టుపని, కథలు చదవడం, బొమ్మలు వేయడం, కథలు రాయటం, ఆటలు.

90. కె. వి. భానుభూషణ్ ఇంటర్ మీడియట్, అనంతపురం. అభిరుచులు : స్టాంపుల సేకరణ, కలం స్నేహం, క్రికెట్ ఆడటం.

91. సముద్రాల సత్యన్నారాయణ, ఇంటర్‌మీడియట్ ఎం.పి సి. రామావరం, అభిరుచులు : కలంస్నేహం చిత్రలేఖనం, స్టాంపుల సేకరణ, ఫోటోల సేకరణ.

92. కట్టమురినరసింహారావు, 9వతరగతి తిరుపూరు. అభిరుచులు: రాజకీయాలలో పాల్గొనుట, పాటలు పాడడం; జోక్స్ చెప్పటం.

93. ఆర్. రమేష్, 6వతరగతి కావలి. అభిరుచులు : పాటలు పాడడం, బొమ్మలు గీయడం. సినిమాలు చూడడం.

94. పెన్నా వీరవెంకటసుబ్రహ్మణ్యం, 9 వ తరగతి, ముమ్మిడివరం. అభిరుచులు; అందమైన బొమ్మలు వేయుట, కలం స్నేహం, రచనల్ని చేయాలని కోరిక.

95. జి. వేణుగోపాల్, 10 వ తరగతి, ఖమ్మం. అభిరుచులు కార్టూను డ్రామాలు పత్రికలు చదవడం.

96. మెట్టు శ్రీనివాసరెడ్డి, 4వ తరగతి, స్తంభాల చెరువు, అభిరుచులు: బొమ్మలు వెయుట, కథలు చదువుట, సినిమాలు చూచుట.

97. బండా కాశీ ప్రసాద్, 9వతరగతి, గుంటుగోలను, అభిరుచులు: స్టాంప్ సేకరణ, డ్రామాలు.

98. వీరం ఉమారాణి, 8వ తరగతి, ఖమ్మం. అభిరుచులు: పత్రికలు చదవడం, కథలు వ్రాయడం, డ్రామాలు వేయడం.

99. కె. శ్రీనివాసరావు, 7వ తరగతి, హైదరాబాద్, అభిరుచులు : చదువుట, కథలు, జోక్స్, మరియు పాటలు పాడటం.

100. మైలవరపు ఉదయభాస్కర్, 8 వ తరగతి, పెదుళ్ళపల్లి, అభిరుచులు.డ్రామాలు వేయుట, పద్య పఠనం, డిబేటులో పాల్గొనుట, భజనకార్యక్రమం.

101. వరద రామారావు, 10వ తరగతి, ముమ్మిడివరం, అభిరుచులు-లలిత సంగీతం అమ్మాయిలతో కలం స్నేహము. సైన్సు పరిశోధన.

102. యం. సత్యవాణి, 9 వ తరగతి పెదుళ్ళపల్లి, అభిరుచులు.- వ్యాసములు వ్రాయుట, అల్లిక, ప్లాస్టిక్ వైరు అల్లిక, తోటపని.

103 కె.సుందరరావు 10 వతరగతి,అముదాలవలస, అభిరుచులు : పత్రికలు చదవడం, ఆటలు ఆడటం, ఫోటోలు తీయడం,

104. కుందుర్తి వస్తులత,6 వతరగతి, చినపాలెం, అభిరుచులు : పుస్తకాలు చదువుట, ఆటలు ఆడుట, రేడియో వినుట, డ్రాయింగ్, స్నేహితులతో కబుర్లు.

105. డి. కాంతశ్రీ, 8వ తరగతి. అభిరుచులు : కథలు చదువుట, వ్రాయుట, కలం స్నేహం, ఆటలు.

10 . గెల్లి సుబ్బారావు, 10 వ తరగతి, పొట్టపాడు, అభిరుచులు :.కథలుచదవడం, జోక్స్ వ్రాసి పంపడం.

107. ని.హెచ్. మల్లేశము, 10వతరగతి, జనగామ. అభిరుచులు : కథలు, నవలలు చదువుట సినిమాలు చూచుట

108. గెల్లి నాగేశ్వరరావు, 4 వ తరగతి, పొట్లపాడు. అభిరుచులు: ఆటలు ఆడటం, కథలు, పుస్తకాలు చదవడం.

నవ్వించండి!



చిన్నారి లోకంలో కోణంగి నవ్వులు చూస్తున్నారుగా!

ఈవారం ఆ కోణంగి బొమ్మ చూసి... కోణంగి ఏమి మాట్లాడితే నవ్వు వస్తుందో కార్డుమీద జోక్ రాసి 23-12-76 లోపల పంపించండి!

చిన్నారిలోకం, విశాలాంధ్ర,
విజయవాడ-4.

వైద్య విజ్ఞానం

(3 వ పేజీ తరువాయి)

రోగిని కూర్చోబెట్టి, వారి రోగం గురించి బోధించి, సలహానిచ్చి, భరోసా కలిగిస్తారు.

రోగానికి మాత్రం వైద్యం చేసి పంపివేసిన గుండెజబ్బు రోగులలో 31.9 శాతం మంది కొద్ది నెలల్లో భయగ్రస్తులయి నాడీ మండల రోగులయ్యారు. మానసిక శిక్షణ కూడా యిచ్చినప్పుడు 11.5 శాతమే ఆ భయాందోళనలకు గురి అయ్యారు. అయితే ఏడాది గడిచేప్పటికి వారి సంఖ్య తగ్గింది. అయినా అది మొదటివారిలో 26, రెండవ గ్రూపులో 3 అయింది.

'ఇస్కెమిక్ (శరీరంలో ఏదో ఒక భాగానికి శాశ్వతంగా రక్త ప్రసారం లేకుండా చేసే) గుండె జబ్బు ఈనాడు అంటు రోగం అంతగా వ్యాపించింది. అందుచేత అనేక దేశాలు దీని విషయమై పరిశోధనలో సహకరించు కొనేందుకు నిశ్చయించాయి. అమెరికా. యూరపు,ఆస్ట్రేలియాల హృదయ నాళ చికిత్సకేంద్రాలతో మేము సహకారం యిచ్చి పుచ్చుకొంటున్నాం. ఈ పనిలో వివిధ దేశాలలో 1,50,000 మంది పాల్గొంటున్నారు అన్నారు, సోవియట్ వైద్య విజ్ఞాన పరిషత్తు సహాయక సభ్యులు ఇగోర్ షృవాత్సియా.

ఈ నెల 16 న విడుదలైన "రాజా"లో శోభన్‌బాబు

చిత్రసమీక్ష :

శృంగారలీల

అజ్ఞాతవాసం. వేద బాహ్య వర్తనం. ధర్మ విపర్యస్తుల నడుమ మైపై అందచందాల ఆకర్షణలు ప్రముఖమై, 'ప్రేమ' పేరులో తమ ధన మానాలను అపర గోపికల అర్పించేసి, కలలన్నీ కరిగిపోయి ప్రాణాలుమాత్రం కన్నీళ్ళుగా మిగిలిన ఎంత ఎదిగిన 'వివాహ' బంధం లను ఓ వినోదాల నిషా, విషాద కథగా గుదిగుచ్చి, విడమర్చి చెప్పిన జయశ్రీ వారి చిత్రం "శృంగార లీల"

అచ్చు తెలుగుదేశపు [illegible] పల్లెటూరి బుల్లోడు 'రోమియో' వున్నాడు. పేకాటలో, మోజాలలో, [illegible] స్థానంలో మలానికో అమ్మాయిని బొమ్మ పెడుతూ అందాల కన్నెలను పెళ్ళాడుతూ, వాటిన్ని నగ నట్రలను దోచుకున్నాడుట, అందుకు అతను ముద్దాయిగా కోర్టులో నిలుచున్నాడట. కానీ, సాక్ష్యం చెప్పేందుకు వచ్చిన ఆ 'వదిన' [illegible] చూసి నిగ్గులో [illegible] 'సింహాద్రి' [illegible] చేరాడు.

ఈ కె. బద్దిగారికి పెద్దింటిసొల్పయితే, ఆయన కూతురు ముద్దుగుమ్మను మురిపించింది.

ఈ అమాయిక కన్నెపిల్లల కథ ఏమిటి? అతను చేసిన మోసాలేమిటి? ఈ పల్లెటూరి బుల్లోడి కథా కమామిషేమిటి?

ఆంధ్రదేశపు అందాల చిన్నది, వివాహ కేంద్రం ద్వారా వివాహమాడిన విజయశ్రీగా ఎ. ఆర్. వరలక్ష్మి మళయాళ మనోహరి అప్పు కుట్టిగా మరో అందాలబాల, తమిళ నాడు తరుణ బాలిక నళినిగా లక్ష్మి, క్రైస్తవ యువతి వమోలిటా గా రాజసులోచన, మరో అరవిచ్చిన గులాబీకన్నె.

సినిమా

అపరరాధిక రాణి జయసుధ, తమిళ అందాల హీరో జెమినీ గణేశన్‌లో శృంగార లీలగా సాగి, వివాదం అలుముకున్న తమ కథలు తామే ఆ కోర్టులోనే చెబుతారు.

వాటికి ఫ్లాష్ బ్యాకుల మీద కథనం సాగిస్తూ, కథ తెలాగున్నా. వాటిన్ని చెప్పే కథనంలో దర్శకుడు బాలచందర్ కనిపిస్తాడు. అధునికత పేర విలాసిని అవుతున్న "హైక్లాస్ కల్చర్" కు, "రాధాకృష్ణుల మోహ పరవశాలకు పోటీచిచ్చినా." "శృంగారం.శృంగారం" అని భ్రమపడకుండా, కొట్టలోనే కథ నడిపించిన యీ చిత్రాన్ని ఎం. ఎల్. నారాయణ నిర్మించగా చిత్ర భారతి వారు విడుదల చేశారు.

—వీరా

సిరిసిరిమువ్వ ఈనెల 24 విడుదల

సంగీత, సాహిత్య ప్రధానంగా ప్రతిభా వంతంగా గీతా కృష్ణా కంబైన్స్ బ్యానరులో శ్రీ కె. విశ్వనాథ్ దర్శకత్వ ప్రతిభకు దర్పణంగా నిర్మింపబడిన "సిరిసిరిమువ్వ"చిత్రం యీనెల 24న విడుదల కానున్నది

జయప్రద, చంద్రమోహన్‌లీడునాయకీ, నాయకులుగా కె.వి.మహదేవన్ సంగీత సారథ్యంలో మధుర మనోహరంగా రూపొందిన యీ చిత్రం నవయుగాద్వారా విడుదల.

త్వరలో వస్తున్నారు 'సావాసగాళ్ళు'

విజయా గార్డెన్స్‌లో నవంబరు 30వ తేదీన జె. వి. రాఘవులు సంగీత సారథ్యంలో సుమధురంగా వీచిన సంగీత అలలో.

అ...ఆనంద మానంద మాయెనే
అందాల బొమ్మకు సిగ్గాయెనే !

అంటూ గాయకుడు ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం హుషారుగా గళమెత్తి ఆలాపిస్తూంటే అతడితో శృతి చేసిన పి.సుశీల.

అ...ఆనందమానందమాయెదా
ఆ సిగ్గు నీకెంతో ముద్దాయెనే !

అంటూ తన్మయానందంతో పరవశించి పోతూ అనుపల్లవి పలికింది.

మృదుమధురమైన ఈ యుగళగీతిని ప్రముఖ నిర్మాత శ్రీ డి. రామానాయుడు తమ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న 'సావాసగాళ్లు' చిత్రానికి గానూ రికార్డు చేసుకున్నారు.

ఈ పసందైన పాటనుడిసెంబరు ఒకటవ తేదీనుండి ఏడవతేదీ వరకు ఒగేనకల్‌మరియు ఏర్కాడు మున్నగు ప్రకృతి సౌందర్యం విరాజిల్లే అవుట్‌డోర్‌లో జరిగిన షూటింగులో పాల్గొన్న తారలు కృష్ణ, జయచిత్రయిదువు రిప్పై చిత్రీకరించటం జరిగింది. ఈప్రాంతాలలోనే ఈ చిత్రానికి సంబంధించిన క్లైమాక్సునన్ని వేశాల, గుర్రాలవడితో ఫైటింగ్ దృశ్యాలను కూడా చిత్రీకరించడం జరిగింది.

విజయా అండ్ సురేష్ కంబైన్స్ పతాకం క్రింద శ్రీ బోయిన సుబ్బారావు దర్శకత్వంలో ఆకర్షణీయంగా రూపొందుతున్న ఈ వర్ణ చిత్ర నిర్మాణం పూర్తి కావచ్చింది. అన్ని అలంకరణలలో ఈ చిత్రాన్ని సిద్ధంచేసి అతి త్వరలోనే ఆంధ్ర ప్రేక్షకులకు తమ సరికొత్త కానుకగా నవయుగవారి ద్వారా అందజేయాలని ఈ చిత్ర నిర్మాత శ్రీ డి. రామానాయుడు గారు సంకల్పించారు. కృష్ణ, గుమ్మడి, సత్యనారాయణ, గిరిబాబు, నాగేష్, అల్లు రామలింగయ్య, జయచిత్ర, ప్రభ, రమాప్రభ మున్నగు తారలు నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు, మోదుకూరి జాన్సన్, పాటలు ఆత్రేయ, కెమెరా; ఎ. వెంకట్.

"సావాసగాళ్ళు" కృష్ణ, గిరిబాబు

"ఈతరం మనిషి" గా శోభన్‌బాబు జంటగా జయప్రద

'ఈతరం మనిషి'

పల్లవి ఆర్ట్ పిక్చర్స్ బేనర్‌లో ఎస్. వెంకటరత్నం, కె. రవీంద్రనాథ్ ప్రముఖ దర్శకుడు వి. మధుసూదనరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న "ఈ తరం మనిషి" వర్ణ చిత్రం నిర్మాణం పూర్తయింది. "స్వాతి" మాస పత్రికలో మాదిరెడ్డి సులోచన వ్రాసిన "మిస్టర్ సంపత్ ఎం.ఎ." నవల ఆధారంగా నిర్మింపబడిన ఈ చిత్రంలో శోభన్‌బాబు, లక్ష్మి, జయప్రద, గుమ్మడి, రావుగోపాలరావు, పద్మనాభం, రాజబాబు, అల్లురామలింగయ్య, గిరిబాబు, త్యాగరాజు, సాక్షిరంగారావు, అంజలీదేవి, హలం, ప్రధాన పాత్రలు ధరించారు.

తెలుగు ప్రేక్షక లోకానికి సంక్రాంతి కానుకగా పల్లవి ఆర్ట్ పిక్చర్స్ సంస్థ అందించే ఈ వర్ణచిత్రంలో - [illegible] శోభన్‌బాబు, జయప్రద పాల్గొన్న ముఖ్య సన్నివేశాల చిత్రీకరణ, కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ హార్బరు - శోభన్‌బాబు పాల్గొన్న మోటార్ బోట్ [illegible]ంగ్ దృశ్యాల చిత్రీకరణ ప్రత్యేక [illegible] సౌందర్యం కోసం ఈ చిత్రం ఎక్కువ భాగం [illegible] లోను ఊటీవంటి సుందర ప్రకృతి ప్రదేశాలలోను చిత్రీకరించ బడటం మరో విశేషం.

స్క్రీన్‌ప్లే - దర్శకత్వం : వి. మధుసూదనరావు.

డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : ఎస్. వెంకటరత్నం.

మాటలు : ఆత్రేయ, సంగీతం : చక్రవర్తి, కళ : ఎస్. కృష్ణారావు, కూర్పు : ఎ. సంజీవి, పాటలు : ఆత్రేయ - ఆరుద్ర, నృత్యాలు : హీరాలాల్ - తరుణ్‌కుమార్, తార.

నిర్మాతలు : ఎస్. వెంకటరత్నం - కె. రవీంద్రనాథ్.

విడుదల : లక్ష్మీ ఫిలిమ్స్.

హర్షన్‌మాలా

అశోక్‌కుమార్, కబీర్ బేడీ, ఆశాసచ్‌దేవ్, సతీష్‌కౌల్, బిందు, మెహమూద్ మున్నగువారితో అధికార్ ఇంటర్నేషనల్ వారు ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన "హర్షన్ మాలా" అనేక క్రౌర్యానికి బలియై మరణించిన మనిషి కోసం మహోస్పర తీసుకున్న భయంకర ప్రతీకార చర్యల కథ

దర్శకుడు నిర్మాత ఎస్. యం. సాగర్ సంగీతం శ్యామ్‌జీ ఘనశ్యామ్‌జీ. ఎస్. ఎస్. ఫిలింస్‌ద్వారా ఆంధ్రలో విడుదల.

ద్వారకా ఆర్ట్ ప్రొడక్షన్స్ వినూత్న చిత్రం

ప్రముఖ దర్శకుడు కె. ప్రత్యగాత్మ దర్శకత్వంలో ద్వారకా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న వినూత్న చిత్రం డిసెంబర్ 1 వ విజయా గార్డెన్స్‌లో పాట రికార్డింగ్‌తో ప్రారంభమైంది.

నాగ భైరవ కోటేశ్వరరావు రాసిన
"కోడిపుంజా కొ కొ కొ
కోకిలమ్మా కూ కూ కూ
ఈడువచ్చి ఈలవేస్తే.జోడుకోసంమైమై"

అన్న పాట మాధవపెద్ది రమేష్, కొత్త గాయని విజయలక్ష్మి శర్మ పాడగా టి. చలపతిరావు సంగీత సారధ్యంలో రికార్డు చేయబడింది.

జనవరి 6 నుంచి షూటింగ్ కార్యక్రమం ప్రారంభ కానున్న ఈ చిత్రంలో మురళీమోహన్, జయసుధ, జగ్గయ్య, అల్లురామలింగయ్య, మోహన్‌బాబు, పంజాయల సత్యనారాయణ, లక్ష్మీకాంత్, సీతాలత ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

కథ - మాటలు : బొల్లిముంత శివరామ కృష్ణ, కెమెరా : పి. యస్. ఆర్. కృష్ణారావు, సంగీతం : టి. చలపతిరావు,

నిర్మాతలు : పి. రాఘవేంద్రరావు - పి. వెంకటేశ్వరరావు.

స్క్రీన్ ప్లే - దర్శకత్వం : కె. ప్రత్యగాత్మ.

విడుదల : పూర్ణాపిక్చర్స్.

శివాజి ప్రధాన పాత్రధారిగా మరో వర్ణచిత్రం ప్రారంభం

పరాశక్తి కంబైన్స్ సంస్థ నిర్మిస్తున్న వర్ణ చిత్రం నవంబర్ 27 ఉదయం వాహినీ స్టూడియో పన్నెండవ ఫ్లోర్‌లో ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత, మారుతీ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ ఎ. లక్ష్మీకుమార్ కుమారుడు చిరంజీవి ప్రవీణ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా శ్రీ అడుసుమిల్లి విశ్వేశ్వరరావు క్లాప్ చేశారు. లాలీపాట్ సితార్‌మీటుతున్న వాణిశ్రీపై చిత్రీకరింపబడింది. పలు సంవత్సరాలుగా దర్శకత్వశాఖలోఎంతో అనుభవం గడించిన యువకుడు ఉత్సాహవంతుడు జి. సి. శేఖర్ ఈ చిత్రం ద్వారా తొలిసారిగా దర్శకుడుగా పరిచయం కాబోతున్నారు. నవంబర్ యిరవై ఏడు నుంచి డిసెంబర్ రెండు వరకు జరిగిన షెడ్యూలులో వాణిశ్రీ, రావికొండలరావు, ధూమ్నీ, నిర్మలపాల్గొన్న కొన్ని ముఖ్య సన్నివేశాలను, వాణిశ్రీపై ఆరుద్ర వ్రాసిన

"నడిరేయి అవుతూ వున్నా.
నిదురేలా రాదు నేను
ఏవి నిన్ను వంచిస్తున్నా.
కథ ముగియదేల నాకు"

అన్న పాటను దర్శకుడు శేఖర్ చిత్రీకరించారు.

శివాజీ గణేశన్ ఈ చిత్రంలో ఒక ముఖ్య భూమికను ధరించడం గొప్ప విశేషం - కొత్త దనానికి నాంది పలికే మారుతీ సంస్థ తమ చిత్రంలో శివాజీ గణేశన్‌ను నటింపచేయటం ముదావహం... ఇంకా కృష్ణంరాజు, వాణిశ్రీ, జయసుధ, జగ్గయ్య ప్రధాన పాత్రలు ధరిస్తున్న ఈ వర్ణ చిత్రానికి సత్యానంద్ మాటలు వి. యస్.ఆర్. స్వామి ఛాయాగ్రహణం, చక్రవర్తి సంగీతం, రాజేంద్ర కుమార్ కళ, కోటగిరి గోపాలరావు కూర్పు పెద్ద 'ఎస్సెట్'గా భావించవచ్చు — జనవరి, ఫిబ్రవరి మాసాలలో జరిగే రెండు పెద్ద షెడ్యూల్స్‌తో ఈ చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది. ఎ. గోపాలకృష్ణ నిర్మించే ఈ చిత్రం లక్ష్మీ ఫిలిమ్స్‌ద్వారా విడుదల అవుతుంది.



"ముత్యాలపల్లకి"లో నారాయణరావు, చక్రపాణి

"హీరో 76" శివాజీగణేశన్

హీరో76

శివాజీగణేశన్, పద్మప్రియ, శకుంతల, ధూళిపాళ, ముక్కురాజన్ బాలాజీ ప్రభృతులు నటించిన నందినీ స్క్రీన్స్ వారి ఈస్ట్‌మన్ కలర్ తెలుగు చిత్రం - హీరో 76 సురేష్‌పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదలవానుంది. దర్శకుడు శ్రీ ధర్, వి. సుశీల బాలసుబ్రహ్మణ్యం, వాణీజయరాం నేపథ్యగాయకులు.

ఏక్‌సె బఢ్‌కర్ ఏక్ డిసెంబరు 24 విడుదల

ముగ్గురు హిందీ చిత్రరంగం హీరోలు - అశోక్‌కుమార్, రాజ్‌కుమార్, నవీన్‌నిశ్చల్, శర్మిలాటాగూర్, మన్‌మోహన్ పద్మాఖన్నా మున్నగువారితో డైనమాఇంటర్నేషనల్ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం ఏక్‌సె బఢ్‌కర్ ఏక్ పరిస్థితులు మారి చట్టవిరుద్ధంగా నిర్మించిన రాజా సమాజంపై ప్రతీకారానికి పూనుకొన్న శంకర్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ రాజేష్‌వర్మ. అతణ్ణి ప్రేమించిన రేఖల కథ. దర్శక నిర్మాత బ్రిజ్, సంగీతం, కల్యాణ్ జీ ఆనంద్ జీ రాజశ్రీ పిక్చర్స్ ప్రై॥ లి॥ ద్వారా ఈనెల 24 న విడుదల.

వివిధ జిల్లాల్లో రాష్ట్ర నాయకుల పర్యటన

అధిక ధరల వ్యతిరేక ఉద్యమం సందర్భంగా

హైదరాబాద్, డిసెంబరు 18

1977 జనవరి ఒకటవ తేదీ నుండి అధిక ధరల విరోధక ప్రచారోద్యమంలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఈ క్రింద పేర్కొన్న విధంగా వివిధ జిల్లాలలో పాల్గొంటున్నారని రాష్ట్ర సమితి కార్యదర్శివర్గం ప్రకటిస్తున్నది.

శ్రీకాకుళం శ్రీ యం. వి. భద్రం; విశాఖపట్నం శ్రీ యం. వి. ఎస్. కపర్థి, శ్రీ రామనర్సింహారావు; తూర్పుగోదావరి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, శ్రీ భూపతి వెంకట నర్సయ్య; పశ్చిమ గోదావరి శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ ఇందుకూరి సుబ్బిరాజు; కృష్ణ శ్రీ కొండ్రు సుబ్బారావు, శ్రీ జె. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి; గుంటూరు శ్రీ దాసరి నాగభూషణరావు, శ్రీ వల్లూరి గంగాధరరావు; ప్రకాశం శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ పెదవల్లి శ్రీరాములు; నెల్లూరు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి; చిత్తూరు శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ శ్రీనివాసులునాయుడు; కడప శ్రీ యన్. శివరామిరెడ్డి, శ్రీ వై. ఈశ్వరరెడ్డి; అనంతపురం శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి; కర్నూలు శ్రీ గజ్జెల మల్లారెడ్డి, మహబూబ్ నగర్ శ్రీ సుధాకరరెడ్డి; నల్లగొండ శ్రీమతి గుజ్జుల సరళాదేవి, శ్రీ కె. రామచంద్రారెడ్డి; ఖమ్మం శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ బి. స్టాలిన్‌బాబు; వరంగల్ శ్రీ డా॥ రాజబహదూర్ గౌడ్; కరీంనగర్ శ్రీ బి. ఎల్లారెడ్డి; ఆదిలాబాద్ శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు; నిజామాబాద్ శ్రీ డా॥ సి. హెచ్. వెంకట్రామారావు; మెదక్ శ్రీ కె. ప్రతాపరెడ్డి; హైదరాబాద్ జిల్లా శ్రీ యన్. రామకృష్ణారెడ్డి; హైదరాబాద్ సిటీ శ్రీ గిరిప్రసాదరావు, శ్రీ అమ్లోకరాం.

గుంటూరు జిల్లాలో యల్లమందారెడ్డి పర్యటన

గుంటూరు, డిసెంబరు 18

అఖిలభారత ఖేత్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి గుంటూరుజిల్లాలో ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాల్లో పర్యటిస్తారు.

డిసెంబరు 22 నర్సరావుపేట, 23 సత్తెనపల్లి, 24 సంకలగుంట, 25 భట్టిప్రోలు, 26 బాపట్లలో పర్యటిస్తారు.

మిగతా కార్యక్రమం తర్వాత ప్రకటించబడుతుంది.

వరంగల్ అభివృద్ధికి కృషి

మంత్రి శ్రీ ధర్మారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 18

వరంగల్ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి గత మంగళవారం వరంగల్ వాణిజ్యమండలి భవనానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

వర్తకులకు లాభార్జనే లక్ష్యంగా వుండకూడదని ప్రజోపయోగానికిదారితీసే పరిస్థితుల పట్ల అప్రమత్తంగా వుండాలని అన్నారు.

మండలి అధ్యక్షులు శ్రీ మృత్యుంజయలింగం సభకు అధ్యక్షత వహించారు.

కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె వెంకట్రామయ్య, శాసన సభ్యులు శ్రీ పురేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎ. రామారెడ్డి సభలో పాల్గొన్నారు.

శ్రీ పరిమళ్ళ శివయ్య కృతజ్ఞతలు తెలిపారు. (వి. వి)

మరో 6 హెచ్.ఎమ్.టి. వాచ్ ఫ్యాక్టరీలు

పాల్ఘాట్, డిసెంబరు 18

దేశంలో మరో ఆరు హెచ్. ఎమ్. టి. వాచీల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పరచనున్నారు.

వీనిలో ఉత్తర భారతంలో నాలుగు కేంద్రాలను ప్రభుత్వం ఇప్పటికే ఎంపిక చేసిందనీ దక్షిణాదిలో రెండుకేంద్రాలను నిర్ణయించాల్సి ఉందనీ కేంద్ర పరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. పి. మౌర్య ఇక్కడ చెప్పారు.

రెండేళ్ళ తర్వాత లాటరీలో గెలిచిన కాంగ్రెసు అభ్యర్థి

పనాజి, డిసెంబర్ 18

గోవాలో బెనాలిమ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇద్దరు అభ్యర్థులకూ సరిసమంగా ఓట్లురాగా నేటి లాటరీలో డాక్టర్ విల్‌ఫ్రెడ్ డిసౌజా (కాంగ్రెసు) గెలుపొందారు.

అధికారంలో ఉన్న మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి చెందిన శ్రీ లుటాపెర్రావో అస్థానం కోల్పోయారు.

1974 జూన్‌లో ఈ ఉపఎన్నిక జరిగింది. కానీ వేసిన ఓట్లను రిటర్నింగ్ అఫీసర్ లెక్కపెట్టలేదనిఫిర్యాదు చేస్తూ కాంగ్రెసుఅభ్యర్థి పిటీషన్ పెట్టారు. రెండవసారి లెక్కింపు తర్వాత డిసౌజాపై పెర్రావో రెండు ఓట్ల మెజారిటీతో గెలిచినట్లు ప్రకటించారు.

పిటిషన్‌దారు విజ్ఞప్తిని ఇక్కడి కోర్టు నిరాకరించగా సుప్రీం కోర్టుకు వెళ్ళారు. సుప్రీంకోర్టు తిరిగి ఈ కోర్టులోనే లెక్కింపును ఆదేశించగా ఇద్దరికీ 4511 ఓట్లు వచ్చాయి.

జుడిషియల్ కమిషనర్ లాటరీ వేయగా న్యాయమూర్తి లాట్ తీశారు.

నేటితో 30 మంది సభ్యులుగల అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 8 నుండి 9 కి పెరిగింది మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ బలం 19 నుండి 18 కి తగ్గింది

వియత్నాం వర్కర్స్ పార్టీ మహాసభ : చైనా బహిష్కరణ

బెర్లిన్ డిసెంబర్ 17

గత మంగళవారం హనోయ్‌లో ప్రారంభమయిన వియత్నాం వర్కర్స్‌పార్టీ నాలుగవ మహాసభను చైనాకమ్యూనిస్టుపార్టీ నాయకులు బహిష్కరించారు.

సోదర కమ్యూనిస్టుపార్టీలు, వర్కర్స్ పార్టీలు జరుపుకునే మహాసభలకు తన ప్రతినిధి వర్గాలను పంపరాదని చైనా కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో నిర్ణయం తీసుకున్నదని, అందు కనుగుణంగానే హనోయ్ ఆహ్వానాన్ని పెకింగ్ తిరస్కరించిందని దౌత్య వర్గాలలోని అభిజ్ఞుల ద్వారా తెలిసింది.

సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాల ప్రతినిధి వర్గాలతోపాటు మరో 30 దేశాల ప్రతినిధి వర్గాలు ఈ మహాసభలో పాల్గొన్నాయి

ఉభయ దేశాల మధ్యవున్న సైద్ధాంతిక విభేదాలే సమావేశాన్ని చైనా బహిష్కరించడానికి ప్రధానకారణాలని ఆవర్గాలు పేర్కొన్నాయి.

హువా హత్యకు చియాంగ్ కుట్ర

పీపుల్స్ డైలీ వ్యాసం

పెకింగ్, డిసెంబరు 17

మావో భార్య చియాంగ్‌చింగ్ "దుష్ట చతుష్టయం"లోని యితరులు హువాకో ఫెంగునూ పార్టీలోని ప్రభుత్వంలోని సైన్యంలోని యితర ప్రత్యర్థులను ఒకరి తరువాత ఒకరిని హత్య చేసేందుకు ప్రయత్నించారని నేడు అధికారయుతంగా పీపుల్స్ డైలీలో ఒక వ్యాసం ప్రచురించబడింది.

కోకా కోలా 11,500 డాలర్లు

న్యూయార్క్, డిసెంబరు 28

ఒక ఖాళీ కోకా కోలా సీసా నిన్న యిక్కడ జరిగిన వేలంలో 11500 డాలర్లు (రు. 1,03,500) సంపాదించింది. ఇది ఖాళీసీసాయేగాని బంగారంతో చేయబడింది.

నేరారోపణ లేకుండా 450 మంది అరెస్టు

జోహాన్స్‌బర్గ్ డిసెంబరు 18

వివిధ భద్రతాచట్టాలక్రింద ఎటువంటి ఆరోపణలు లేకుండా దక్షిణాఫ్రికాలో 440 మందిని నిర్బంధించడం జరిగిందని యిక్కడి శాంతి సంబంధాల సంస్థ విడుదలచేసిన ప్రకటనలో వుంది.

వీరిలో చాలామంది ఆరు నెలల క్రితం ప్రారంభమైన శ్వేతజాతి దురహంకారానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలసందర్భంగా అరెస్టు అయ్యారు.

బాగ్దాద్ ప్రేలుడులో 230 మందికి గాయాలు

కైరో, డిసెంబరు 18

బాగ్దాద్ విమానాశ్రయంలో గత శుక్రవారం సంభవించిన బాంబు ప్రేలుడులో 230 మందికి పైగా గాయపడ్డారని ఇరాక్ అధికారులు నిన్న ప్రకటించారు.

బాగ్దాద్‌లో విడుదల చేసిన అధికార ప్రకటనను ఈజిప్టు వార్తా సంస్థ ఉటంకిస్తూ ప్రేలుడువల్ల అనేక మంది స్త్రీలు, బాలలు అంధులయ్యారని, ముగ్గురు చనిపోయారని తెలిపారు.

గాయపడినవారిలో ఈజిప్టు, సిరియా, లెబనాన్, సౌదీ అరేబియా, జపాన్, పశ్చిమ జర్మనీ దేశీయులున్నారు. బాంబు బాగ్దాదుకు చేరవేసిన ఈజిప్టు విమాన పైలెట్ విలేకరులతో మాట్లాడుతూ, సక్రమైన టైం ప్రకారం విమానం నడిచినట్లయితే ఆకాశంలోనే ప్రేలుడు సంభవించేదన్నారు. నిర్ణీత సమయం కన్నా అరగంట ముందుగానే విమానం బాగ్దాద్ చేరుకున్నది.

డమాస్కస్ నుండి విమానం బాగ్దాద్ చేరుకున్న 15 నిమిషాలకే ప్రేలుడు సంభవించింది. బాంబును సూట్ కేసులోపెట్టి డమాస్కస్ విమానాశ్రయంవద్ద విమానంలోకి ఎక్కించినట్లు ఇరాక్ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

పార్లమెంటరీ కమిటీ ఖమ్మంజిల్లా పర్యటన

ఖమ్మం, డిసెంబరు 18

షెడ్యూల్ కులాల, జాతుల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను అంచనా వేసేందుకై శ్రీ ఎన్. హెచ్. కుంబారే నాయకత్వానగల పార్లమెంటరీ కమిటీ ఈనెల 13, 14 తేదీలలో ఖమ్మం జిల్లాలో పర్యటించింది.

ఈ కమిటీ కిన్నెరసాని గిరిజన రెసిడెన్షియల్ స్కూలును, కృష్ణసాగర్ క్షేత్రాన్ని సందర్శించింది.

వ్యవసాయ, పశుపోషణ అనుబంధ విషయాలలో శిక్షణ పొందిన 31 మంది గిరిజనులకు శ్రీ కుంబారే సర్టిఫికెట్లు యిచ్చారు.

కొత్తగూడెం తాలూకా చాతకొండవద్ద రు. 27000 ఖర్చుతో గిరిజనులకోసం జాయింట్ ఫార్మింగ్ సొసైటీ నిర్మాణం చేసిన లిఫ్టు ఇరిగేషన్ బోర్ వెల్‌ను శ్రీ కుంబారే ప్రారంభోత్సవం చేశారు. ఇది 200 ఎకరాలకు నీటి సరఫరా చేస్తుంది. అలాంటిదే మరో రు. 18000 ఖర్చుతో నిర్మించబడిన దానికి అన్నపురెడ్డి పల్లిలో స్విచ్ ఆన్ చేశారు.

గిరిజన ప్రాంతాల్లో విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, విద్య, వైద్యాలపై, అశ్వారావు పేటలో షెడ్యూల్డు జాతులవిజ్ఞప్తులను కమిటీ స్వీకరించింది. వీటన్నిటినీ తమ నివేదికలో పొందుపరచి, ఎన్నుకొన కేంద్ర నిధులు సమకూరేందుకై అవసరమైన సిఫారసులు చేయగలమని కమిటీ హామీ యిచ్చింది.

మరో ఇద్దరు కమిటీ సభ్యులు శ్రీయుతులు దేవీక, అంబేద్కర్, ఎస్. ఎస్ డి. ఎ. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ మురళీకృష్ణ, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఆర్. రామచంద్రరావు, కొత్తగూడెం సబ్ కలెక్టర్ శ్రీ కె. కె. సైఫూర్, యింకా యితర జిల్లా అధికారులు పర్యటనలో పాల్గొన్నారు. జిల్లాగిరిజన సంక్షేమశాఖా అధికారి శ్రీ డి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

ఆ తర్వాత కమిటీ పేరాయిగూడెంవద్ద క్లస్టర్ బోర్‌వెల్ స్కీమును పరిశీలించింది. సత్తుపల్లి వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ఈ బావులకు రు. 1.62 లక్షలు యిచ్చింది.

నిఘాశాఖచే 157 కేసులు, 158 మంది అరెస్టు

హైదరాబాద్, డిసెంబరు 17

గడచిన నవంబర్ నెలలో నిఘాశాఖ అధికారులు ఆహార ధాన్యాల అక్రమ వ్యాపారానికి సంబంధించి 157 కేసులను దాఖలు చేసి, 158 మందిని అరెస్టు చేశారు.

ఈ దాడులలో [illegible] ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు మొత్తం రు. 10,32,120విలువైనవాటిని స్వాధీన పరచుకున్నారు.

ఇందులో చెప్పుకోదగ్గవి రు. 64,100 విలువచేసే 646 బస్తాల ఎరువులు, 8610 లీటర్ల కిరోసిన్‌తోపాటు ఆహార ధాన్యాల రవాణాకువినియోగించబడిన రు. 1,36,800 విలువైన 2 లారీలు, 41 ఇతర వాహనాలు, 81 జంతువులు వున్నాయి.

1709.36 క్వింటాళ్ళ ధాన్యంతోపాటు 1501.15 క్వింటాళ్ళ బియ్యం, 1400 క్వింటాళ్ళ గోధుమ, 827 క్వింటాళ్ళ ఇతర ఆహార ధాన్యాలు కూడా స్వాధీనం చేసుకొన్నారు. వీటి విలువ 6 62,762 రూపాయలు.

నిఘాశాఖ ఇంకా ఈ దిగువ పేర్కొన్న నిత్యావసర వస్తువులను కూడా స్వాధీనం చేసుకొన్నది.

డీజిల్ ఆయిల్ 2,3000 లీటర్లు, వేరుశెనగనూనె 32 80 క్వింటాళ్ళు ఇతర నూనెలు 4117 లీటర్లు, వేరుశెనగ విత్తనాలు 29 40 క్వింటాళ్ళు, పిల్లల ఆహారం 151టిన్నులు, నోట్‌బుక్స్ 195, సబ్బులు 10,929, సైకిల్ 891. ట్యూబులు 2243, పంచదార 135 67 క్వింటాళ్ళు, పౌడర్ 85 టిన్నులు, [illegible] 0.49 క్వింటాళ్ళు, ఇతర నిత్యావసర వస్తువులు 0.35 క్వింటాళ్ళు, [illegible] 138 స్వాధీనం చేసుకొన్నది.

కారు కింద పడి బాలుని దుర్మరణం

చిలకలూరిపేట, డిసెంబరు 18

చిలకలూరిపేట సమీపంలోని గణపవరం వద్ద ఈ నెల 16 న కారు కింద పడి గుంటూరుకు చెందిన సుబ్రహ్మణ్యం అనే 8 ఏళ్ళ బాలుడు మరణించాడు. తర్వాత అదే కారు ఒక దున్నపోతును ఢీ కొనగా అది కూడా చనిపోయింది. కారు గుంటూరు నుండి మద్రాసు వైపుగా వెళుతున్నది. డ్రైవర్ పరారీ అయ్యాడు. చిలకలూరిపేట ఎస్. ఐ. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వచ్చే ఏడునుండి అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి ప్రారంభం

రోమ్, డిసెంబరు 18

ఐ రా స. లోని నూతన ప్రత్యేక సంస్థ అయిన అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి వచ్చే ఏడు నుండి వర్ధమాన దేశాల్లో వ్యవసాయోత్పత్తులను పెంపొందించడం ప్రారంభిస్తుంది.

లక్ష్యానికి మించిన నిధులు అనగా 102 కోట్ల 20 లక్షల డాలర్లను సభ్యదేశాలు హామీ యిచ్చాయని ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ నిన్న ప్రకటించారు.

ఈ నిధి ఏర్పాటు ఐ. రా. స. చరిత్రలో అపూర్వమని అన్నారు.

1975 ధరల ప్రాతిపదికపై తల సగటు ఆదాయం 500 డాలర్ల కన్నా తక్కువవున్న దేశాలకు ఈ సహాయం అందుతుంది. ఈ నిధి నుండి సహాయానికి భారత ఉపఖండంలోని దేశాలన్నింటికీ అర్హత వుంది

ఇటువంటి నిధి ఏర్పాటును 1974లో రోమ్‌లో జరిగిన ప్రపంచ ఆహార మహాసభ సూచించింది.

ఈ నిధి ఏర్పాటును 91 దేశాలు ప్రతిపాదించాయి. ఇందులో 10 వర్ధమాన దేశాలే.

ఎండోమెంటు స్కాలర్ షిప్పు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 18

1976-77 సంవత్సరానికి సంబంధించి తిరుపతిలోని యస్.వి.యు. కళాశాల విద్యార్థి శ్రీ కె. నటరాజన్‌కు ఎండోమెంట్ స్కాలర్‌షిప్పు యివ్వడం జరిగింది.

స్వర్ణోత్సవాల సందర్భంగా సిండికేట్ బ్యాంకు దీనిని ప్రవేశపెట్టింది.

ఈ స్కాలర్‌షిప్‌వలన రు. 900 లభిస్తుంది.

రు. 25 లక్షల నగదు పట్టివేత

బొంబాయి, డిసెంబరు 17

వజ్రాలు పొదిగిన నాలుగు బంగారు గాజులతోసహా రు. 25 లక్షల విలువచేసే నగలు, మరో రు. 37 వేల నగదును నిన్న బొంబాయిలో ముగ్గురు నగల వ్యాపారుల అవరణలో ఆదాయపు పన్ను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

ఉచితం ! ఉచితం !
వరల్డు ఫేమస్ ఎలైట్ 4 ట్రాన్సిస్టర్ల అల్ట్రా ట్రాన్సిస్టర్ పవర్ ఫుల్ రిసెప్షన్‌తోసహా వెంటనే రు. 5/- [illegible] లభించును. ధర రు.180/- 1 సం. గ్యారంటీ. ప్రతి సెట్టుకు అందమైనకవరు ఉచితం. ఈరోజే ఆర్డరు పంపండి
ELITE AGENCY (VA)
12/79 Gita Colony, Delhi31
ప్రత్యేక షో రూమ్‌లో లభించును.

దేవి పిల్స్ REGD.
నాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు
ప్రసూతిలోపము ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!
హస్తప్రయోగం, అంగము సన్నపై, అపసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.
డా॥ దేవర, పోస్ట్ 551,
[illegible]
[illegible] మద్రాసు-17.

ఆదిలాబాద్ జిల్లాలోని సహజ వనరుల వినియోగానికి కృషి

నిర్మల్ సభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 18

ఆదిలాబాద్ జిల్లాలో అపారంగా వున్న సహజ వనరులను పూర్తిగా వినియోగించుకొని జిల్లాను వ్యవసాయపరంగానే కాకుండా పారిశ్రామికంగా కూడా అభివృద్ధిపరచాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియచేశారు.

లక్షా 50 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన వెనుకబడిన తరగతుల హాస్టలు భవనానికి ప్రారంభోత్సవం, 75 వేలతో నిర్మించబడుతున్న షెడ్యూలు కులాల విద్యార్థుల హాస్టల్ భవనానికి నిర్మల్‌లో శుక్రవారంనాడు శంకుస్థాపనజరిపిన సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పైవిషయం వెల్లడించారు.

సభకు రెవెన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షతవహించారు.

మత్స్యపరిశ్రమ నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ సహజ వనరుల వినియోగము ద్వారా ఆదిలాబాదుజిల్లా కృష్ణాజిల్లా కన్నా కూడా ఎక్కువ సౌభాగ్యవంతం అవుతుందని అన్నారు.

అంతకు ముందు శ్రీ మధుసూదన్ రెడ్డి స్వాగతం పలికారు.

భూ గరిష్ట చట్టం క్రింద మిగులు భూములుగా లభించిన భూమిని 131 మంది భూమిలేని పేదలకు ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

ఇండ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ, బలహీన వర్గాల వారికి బ్యాంకుల రుణాల పత్రాలను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంలో పంపిణీ చేశారు.

26 లక్షల రూపాయల ఖర్చుతోనిర్మించే ఆర్.టి.సి. బస్ స్టాండ్, బస్‌స్టేషన్ ఇతర భవన సముదాయాలకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న శంకుస్థాపన చేశారు.

75 వేల జనాభా వున్న అదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం రెండు ఆర్. టి. సి. డిపోలు, నిర్మల్, ఆసిఫాబాద్‌లలో వున్నాయి. ఆదిలాబాద్ నగరంలో రహదారి ప్రక్కన 9 ఎకరాల స్థలంలో నిర్మించే ఈ డిపో జిల్లాలో మూడవది అవుతుంది.

అదిలాబాద్ మీదుగా ప్రస్తుతం 75 బస్సులు వచ్చి వెళుతున్నాయి.

రోజు 4 వేల మంది ప్రయాణీకులు అదిలాబాద్‌లో బస్సులను వినియోగించుకుంటున్నారు.

శంకుస్థాపన సందర్భంగా ఆర్. టి. సి ఛైర్మన్ శ్రీ నరసింగరావు, జనరల్ మేనేజర్ శ్రీ ప్రభాకరరావు, అడిషనల్ చీఫ్ ఇంజనీరు శ్రీ శివరామయ్య ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

రెవెన్యూ మంత్రి శ్రీ నర్సారెడ్డి, చేనేత శాఖ మంత్రి శ్రీ కేశవులు ఈ ఉత్సవానికి హాజరైన వారిలో వున్నారు.

రాష్ట్ర పౌరహక్కుల మహాసభతో నాకు ఎటువంటి సంబంధంలేదు

—ఎ. వి. కె. రావు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 17

కొంతమంది "రాజకీయ అవకాశవాదులు" విజయవాడలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సదస్సుతో తన కెటువంటి సంబంధం లేదని శాసనసభలో ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ ఎ.వి.కె. రావు నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తన అనుమతి లేకుండా సదస్సు సన్నాహక కమిటీ అనేదానిలో తన పేరు చేర్చిన నిర్వాహకుల పై ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఆయన ప్రకటన పూర్తి పాఠం ఇలా వున్నది

"విజయవాడలో డిసెంబర్ 19 వ తేదీనపౌరహక్కులు, ప్రజాతంత్ర హక్కులపై ఆంధ్రప్రదేశ్ సదస్సు ను శ్రీ యం. వి. రామమూర్తి, పార్లమెంటు సభ్యులు శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ లు ఏర్పాటు చేసినట్లు, సన్నాహక కమిటీలో నా పేరు చేర్చినట్లు నా దృష్టికి వచ్చింది. నా అనుమతి తీసుకోకుండానే అన్ని ఏర్పాటు చేసుకున్న యీ ఆహ్వాన సంఘంలో నా పేరును ఏకపక్షంగా చేర్చిన యీ రాజకీయవేత్తల ప్రవర్తన ప్రజాతంత్ర వ్యతిరేకం. [illegible] ఇది చాలా విచారకరమైనది.

ఎటువంటి [illegible] సమాజంలోనైనా వ్యక్తి [illegible] హక్కులు, ప్రజాతంత్ర హక్కులను, పరిరక్షించడం, వాటికొరకు పోరాడటం చాలా అవసరం. అటువంటి [illegible] ఉద్యమం ప్రజలు నిజమైన [illegible] ప్రోత్సహించాలి. రాజకీయ అవకాశవాదులు, అరాచకవాదులైన ఈ స్వయం నియామక నాయకులు యీ సమస్యను చేపట్టడమంటే యీ సూత్రాలను నీరుగా చేయడమే కాగలదని నేను విశ్వసిస్తున్నాను.

గతంలో రాజకీయ అవకాశవాదులు అరాచక వాదులకు సంబంధించి కొంత అనుభవం వున్నది అటువంటివారు విజయవాడలో సదస్సును జరుపుతున్నా. చైతన్యయుతమైన ప్రజలు నిజమైన వ్యక్తులే ప్రజాతంత్ర హక్కులు, పౌరహక్కుల లక్ష్యాన్ని చేపట్టాలని నేను భావిస్తున్నాను.

కోళ్ళ ఫారంలపై ప్రభుత్వ ఉత్తర్వు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ డిసెంబరు 18

పట్టణంలో పౌర నివాస ప్రాంతాలలో కోళ్ళ పెంపకాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది.

నూతన ఉత్తర్వు ప్రకారం 25 కోళ్ళు పెంచుకొన వచ్చును. అంతకు మించి పెంచకూడదు.

[illegible] నిబంధనలప్రకారం రెండు పంపెల కోళ్ళు పెంచుకోవచ్చు.

ప్రస్తుతం కోళ్ళ పెట్టెను దగ్గరవారిగా యితర ప్రాంతాలకు తరలించాలని పట్టణ స్పెషల్ ఆఫీసర్ శ్రీ వి.పి.ఎస్. రెడ్డి నేడు ప్రకటించారు

కోళ్ళ పెంపకందారులకష్టాలన్నిచూపిస్తే ముఖ్యమంత్రి కొంత గడువు [illegible] యివ్వడానికి సిద్ధముగా వున్నదని అన్నారు.

అధికార కార్యకలాపాల్లో సరళమైన హిందీ వినియోగం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

అధికార కార్యకలాపాలలో అనుసరించే హిందీభాషసరళంగా, సులభంగాఅర్థమయ్యేలా వుండాలని అధికారభాషల కమిషన్ నొక్కి చెప్పింది.

శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. పి. నాయక్ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ అధికార పనులలో వాడే హిందీ సరళంగా వుండాలని కేంద్ర ప్రభుత్వం అనేక సందర్భాలలో నొక్కి చెప్పిందని ఆయన చెప్పారు.

హిందీ, ఇంగ్లీషు, ఇంగ్లీషు - హిందీ పాకెట్ సైజ్ డిక్షనరీలు తీసుకురావాలన్న (కమిషన్) ప్రతిపాదనను ప్రభుత్వం అమోదించిందని ఆయన చెప్పారు. యీ పుస్తకాలు వచ్చే సంవత్సరం [illegible] 1978 ప్రారంభంలో లభ్యం కాగలవన్నారు.

భయం అక్కర లేదు.
ఇది చాలా సులభమైన ఆపరేషను. కొంచెం రోజుల విశ్రాంతిలో మీరు సుఖంగా లేచి తిరగవచ్చు. మీ పనులు మీరు చేసుకోవచ్చు. నెల తప్పుతానన్న భయం లేకుండా సంసారం సాగించవచ్చు. మీలో వివిధమైన మార్పులూ రావు—ఒక్క బిడ్డలు కల్గరంతే.

ట్యూబెక్టమీ
సంతాన నిరోధం కోసం స్త్రీలు చేయించుకునే ఈ ఆపరేషను ప్రమాదం లేనిది. పని పాటలు చేసుకుందుకు గాని, సంసార జీవితానికిగాని, దీనివల్ల ఇబ్బంది కల్గదు. నిజానికి, ఇక భారం పెరగదన్న ధైర్యం మీకు కొత్త ఉత్సాహాన్నిస్తుంది.

ఇద్దరి తరవాత ఆపండి.
ఈ రోజుల్లో మనం కోరుకున్నట్టు పిల్లల్ని పెంచుకోవాలంటే ఓపిక కావాలి. భారం అనిపించ కూడదు సంతానం. అందుకే ఇద్దరి తర్వాత అపు ట్యూబెక్టమీ చేయించుకోండి. కుటుంబ భారం తగ్గించుకోండి. మీ ప్రాంతంలోని కుటుంబ నియంత్రణ కేంద్రంలో ఉచితంగా సంప్రదించండి.


ఈ భారం చాలు డాక్టరమ్మా. పిల్లలు కలక్కుండా ఏదైనా మార్గం వుందా?
ఎందుకు లేదూ? వుంది. కావాలనుకున్న సంతతి కలిగాక కాన్పురాకుండా చేయడానికే—ట్యూబెక్టమీ ఆపరేషను. ఇది సులభమే కాదు, ప్రమాదం లేనిది.
రేపు మీ పిల్లల హాయికోసం ▼ నేడే వెయ్యండి పునాదులు
davp 76/553

బడ్జెట్ అంచనాలు మించి సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ వసూళ్లు

కేంద్రమంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలలలో సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ వసూళ్ళు బడ్జెట్ అంచనాలను మించిపోయాయని కేంద్ర రెవిన్యూ, బ్యాంకింగ్ మంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ తెలియజేశారు.

కస్టమ్స్, కేంద్ర ఎక్సైజ్ సలహాసంఘం 21వ సమావేశానికి నిన్న ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా తెలిపారు. మొత్తం ఆర్థిక సంవత్సరంలో రు. 4003.02 కోట్లు వసూలు చేయాలని బడ్జెట్‌లో అంచనా వేయడం జరిగిందని, అయితే మొదటి ఆరు నెలలోనే రు. 20,28,80 కోట్లు వసూలు చేయటం జరిగిందని అన్నారు. ఎక్సైజు పన్నుల ఎగవేతను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలవల్ల ఇది సాధ్యపడిందని ఆయన తెలిపారు.

కస్టమ్స్ డ్యూటీ వసూళ్ళు తగ్గుదల

కస్టమ్స్ డ్యూటీ వసూళ్ళు కొద్దిగా తగ్గాయని చెప్పారు.

ఈ రంగంలో రు. 1506.75 కోట్లు వసూలు చేయాలన్నది బడ్జెట్ లక్ష్యం కాగా, మొదటి ఆరునెలలలో రు. 06.80 కోట్లు వసూలైందని అన్నారు.

ఎక్సైజ్ డ్యూటీ విషయంలో రాయితీలు ఇవ్వటానికి, పరిపాలనా యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

స్మగ్లింగ్‌ను పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం దృఢసంకల్పంతో వుందని, ఇప్పటికే యీ దురాచారాన్ని కొంతవరకు అరికట్టగలిగామని అన్నారు.

ప్రస్తుతం తీరప్రాంతాలలో మరింత సమర్థవంతంగా గస్తీ చర్యలు అమలు జరుగుతున్నాయని నిఘా విభాగంలో గస్తీకి కస్టమ్స్ సిబ్బందికి మోటారు బోట్లు సరఫరా చేశామని అన్నారు. ప్రధానమైన మార్కెట్లలో గోదాంలు ప్రారంభం అయ్యాయి. గతంలోకంటె ఈ సంవత్సరం దాడులు అధికం అయ్యాయని అన్నారు.

అంగన్‌వాడీల పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు

ముఖ్యమంత్రి వెల్లడి

నిజామాబాద్, డిసెంబర్ 18

రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు విద్యా సౌకర్యాలు కల్పించుటకు వచ్చే సంవత్సరం నుండి ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పబడతాయని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 15న నిజామాబాదు జిల్లాలోని మంచిప్పలో బంజారా మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రస్తుతం పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు యితర వెనుకబడిన సంఘాల జాతుల సంక్షేమానికై కేటాయిస్తున్న మూడు శాతం నిధులను నాలుగు శాతంకు పెంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీ తెగకు చెందినవారిని శాసనమండలి సభ్యుడిగా నియమించడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అంగన్‌వాడీలు తమ పిల్లలను విద్యావంతులను చేయాలని విజ్ఞప్తి చేశారు.

కుటుంబ నియంత్రణ పథకం క్రింద ఆపరేషన్లు చేయించుకొన్న 1600 మంది అంగన్‌వాడీలకు 50 శాతం సబ్సిడీతో రు. 31 లక్షల రుణాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ శాసనసభ్యులు శ్రీ యం. నారాయణరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ కాలనీలను విడివిడిగా కాకుండా ఒకేచోట పెద్దకాలనీగా ఏర్పాటు చేసుకుంటె ప్రభుత్వం అన్ని సదుపాయాలు కలుగచేస్తుందని, అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ తయారుచేస్తున్న మూడు చక్రాల ఇనుప నాగలి గలిగి, ఎక్కువ ఉపయోగం ఇచ్చే కొత్త రకం బండ్లను సరఫరా చేస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు శ్రీ యం. గోపాలరెడ్డి, శాసనసభ్యులు శ్రీ కె. చక్రధరరావు, శ్రీ యం. శ్రీనివాసరావులు కూడా ప్రసంగించారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేశారు.

మావో మేనల్లుడి కాల్చివేత?

పెకింగ్, డిసెంబరు 18

గత అక్టోబర్‌లో "నలుగురి ముఠా" అరెస్టుల సందర్భంగా మావో మేనల్లుడు మావోయువాన్‌సిన్ కాల్చి చంపబడినట్లు చైనా అధికార వర్గాలు తెలిపాయని ఫ్రెంచి వార్తా సంస్థ ఎ. ఎఫ్. పి కథనం.

తనను అరెస్టు చేయడానికి వచ్చిన సైనికులను ప్రతిఘటించేందుకు యువాన్ సన్ మొదట ప్రయత్నించాడట. తర్వాత పారిపోవడానికి ప్రయత్నం చేశాడట. అక్టోబరు 6వ తేదీ రాత్రి పెకింగ్ "[illegible]" రహస్య సమావేశం జరుపుతున్న సమయంలో ఈ అరెస్టులు చేశారని ఎ. యఫ్. పి. తెలిపింది.

హువాకో ఫెంగ్ అంగరక్షకులు ఆనాడు జరిపిన దాడిలో ముగ్గురు మరణించారట. మావో రాసినట్లు దొంగపత్రాలు సృష్టించేందుకు 30 మంది రాడికల్ నాయకులు ఆ సమావేశంలో పాల్గొన్నారు.

దాడిలో క్షతగాత్రులు ఉన్నారో లేదో తెలియదు. యువాన్‌సిన్ అరెస్టు వార్త అప్పుడే వచ్చింది.

"ఎం. వి. ఇండియన్ గ్రాన్స్" జలప్రవేశం

వచ్చే గురువారంనాడు

విశాఖపట్నం డిసెంబరు 18

భారత్‌లో నిర్మింపబడుతున్న మరో పెద్ద నౌక యం. వి. ఇండియన్ గ్రాన్స్‌ను కేంద్ర నౌకా రవాణాశాఖల మంత్రి శ్రీ జి. యస్. ధిల్లాన్ వచ్చే గురువారంనాడు ఇక్కడి హిందూస్తాన్ షిప్ యార్డులో జలప్రవేశం గావిస్తారు.

రేడియో

సోమవారం - డిసెంబరు 20

శక 1898 ✱ మార్గశిర 29

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని: కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 సుభాషితాలు; 6.45 పొలం పనులు; 7.15 చైతన్యరథం; 7.30 చిత్రసీమ; 8.30 అమ్ముల సత్యవతి: వయొలిన్; 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రాథమిక పాఠశాలలకు; 1.00 చిత్రసీమ; 1.30 లలితా పంచనాథన్: గానం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 కర్ణాటక సంగీతం 5.35 సంస్కృత పరిచయం; 5.45 పాట, 6.00 స్థానిక ప్రకటనలు, 6.10 విద్యాసారథం; 6.25 బాలవిహార్ 6.40 మాటా-మంతీ, 7.15 ఇల్లు-వాకిలి, 7.45 ఈనాటి విషయం, 8.00 మళ్ళీ విందాం; 8.45 లయ విన్యాసం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, శుభోదయం; 6.00 ప్రసార విశేషాలు, 6.05 దేశభక్తి గేయం; 6.10 భక్తిరంజని; 6.40 సూక్తి ముక్తావళి; 6.45 పొలంపనులు 7.15 చైతన్యరథం; 7.30 సంగీత శిక్షణ ([illegible])); 7.45 పద్యపఠనం; 8.30 ప్రయాగ లక్ష్మీకాంతమ్మ: గానం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 వాద్యబృందం; 1.00 [illegible]; 1.05 చిత్రతరంగిణి; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 యువవాణి, 5.30 సంస్కృత పరిచయం; 5.45 కె. వి. అరుణాచలం: నాదస్వరం; 6.30 బుర్రకథ, భజనావళి; 7.15 పంటసీమలు; 7.45 హైదరాబాద్ వలె, 8.00 బాలవిహార్; 8.15 క్రీడారంగం న్యూస్‌రీల్; 8.30 వాద్య బృందం, 9.15 మధువన్; 10.30 ప్రసార సమాప్తి.

స్వప్రయోజనాలకు జాతీయ సంక్షోభాన్ని వినియోగించుకోరాదు

శ్రీ బి. ఆర్. భగత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 1

తమ స్వప్రయోజనాల లేదా పార్టీ ప్రయోజనాలకై జాతీయ సంక్షోభాన్ని అవకాశంగా తీసుకోరాదని లోక్‌సభ స్పీకర్ శ్రీ బి. ఆర్. భగత్ నిన్న వ్యక్తులను, పార్టీలను కోరారు.

పార్టీల కార్యకలాపాలకు, హోదాలను కల్పించే రాజ్యాంగ రీతిని సంతరించిన రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన డాక్టర్ అంబేద్కర్ చెప్పినారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఇక్కడ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఆధ్వర్యాన మొదటి అంబేద్కర్ మెమోరియల్ లెక్చర్‌సభకు ఆయన అధ్యక్షత వహించారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ మొదటి స్మారక ప్రసంగాన్ని చేశారు.

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 18

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 19-12-76 నాటి టోకు ధరలు (క్వింటాలొకటికి పంచి ఖర్చులు, పన్నులు మినహా)

ధాన్యం		
	మసూరి	అక్కులు
విజయవాడ	120.00	110.67
బియ్యం		
విజయవాడ	[illegible]	190.00
అపరాలు		
	కందులు	మినుములు
విజయవాడ	155.00	250.00
రాజమండ్రి	175.00	255.00
గుంటూరు	165.00	250.00
	పెసలు	శనగలు
విజయవాడ	155.00	150.00
రాజమండ్రి	152.00	—
గుంటూరు	155.00	145.00
వేరుశనగ		
	పప్పు	నూనె
విజయవాడ	—	795.00
నంద్యాల	—	—
ధనియాలు		
విజయవాడ	పాతవి	1000.00
	కొత్తవి	—
పసుపు		
	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	440.00	381.00
కడప	440.00	360.00
మిర్చి		
	1వ రకం	2వ రకం
గుంటూరు	[illegible]	475.00
ప్రత్తి		
	వరం	లక్ష్మి
ఆదోని	—	—
పామర్రు	—	—
బెల్లం		
	1వ రకం	2వ రకం
అనకాపల్లి	—	—
తాడేపల్లిగూడెం	—	—
చింతపండు		
	1వ రకం	2వ రకం
విజయవాడ	475.00	[illegible]
కొబ్బరికాయలు		
	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	900.00	1000.00
పాలకొల్లు	900.00	[illegible]
బంగారం-వెండి		
బంగారం స్టాండర్డు 10 గ్రాములు		557.00
వెండి స్పాట్ (కిలో)		1193.00

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004,
R. No. 1138/57

ఈ రోజు 3 ఆటలతో
విజయవాడలో సర్కసు ప్రదర్శనలు ఆఖరు!
త్వరపడండి! ఈ సదవకాశాన్ని జారవిడువకండి!!
నేషనల్ సర్కస్
విజయవాడ - పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో
ఫోను: 74276

[illegible]



ఈ సదవకాశము 1-11-76 నుండి 16-6-77 వరకు మాత్రమే!
డ్రా తేదీ 30-6-77 లక్ష్మీ జనరల్ స్టోర్సునందు, సా॥ 7 గం॥ లకు
మరియు 1977 జనవరి 1, మార్చి 1, మే 1, తేదీలలో
మినీ డ్రాలు బహుమతులు కూడా కలవు!
ఈ గిఫ్టుస్కీము తాలూకు సర్వహక్కులు వారివిమాత్రమే.

"మళ్ళీ మేము ఫ్రాన్సులో ఉన్న అనుభూతి అనుభవిస్తున్నాం"
హనీ బీ బ్రాంది
daCunha/HBB/3 TEL

హనీ బీ బ్రాందిలో మనసూరించే మనోహరమైన ఫ్రెంచ్ రుచి ఉందన్నది ఫ్రెంచ్ వారు కూడా ఒప్పుకుంటారు. ఎన్నిక చేయబడిన ఫ్రెంచ్ మరియు భారతీయ ద్రాక్షలతో తయారైన బ్రాందీల మిశ్రమం ఇది.
దీని ప్రతిగుటకలో ఫ్రాన్సులో ఉన్న అనుభూతి ఉంది!

Latest Books in Mathematics

S. No.	Author	Title	Price Rs.ps.
1.	Ya. B. Zeldovich	Higher Mathematics for Beginners	8-00
2.	V. Lidsky	Problems in Elementary Mathematics	8-75
3.	G. Dorofeev	Elementary Mathematics	10-00
4.	P. P. Korovkin	Inequalities	1-30
5.	I. M. Sobol	The Monte Carlo Method	1-00
6.	N. M. Beskin	Dividing A segment in a Given Ratio	1-25
7.	M. Vygodsky	Elementary Mathematics	9-50
8.	M. Vygodsky	Higher Mathematics	12-00
9.	V. P. Monorksy	Problems in Higher Mathematics	8-25
10.	N. Antonov	Problems in Elementary Mathematics for Home Study	6-50
11.	P. Andreev	Geometry	3-80
12.	A. Kutepov	Problems in Geometry	5-50
13.	A. T. Chahiy	Descriptive Geometry	5-00
14.	D. Dletenik	Problems in Analytic Geometry	3-90
15.	V. Z. Krechmar	A Problem book in Algebra	10-00
16.	A. Kurosh	Higher Algebra	9-00
17.	N. V. Efimov E. R. Rozendorn	Linear Algebra and Multi - Dimensional Geometry	12-00
18.	N.V. Kopchenova	Computational Mathematics	9-25
19.	N. Vilenkin	Combinatorial Mathematics	7-40
20.	N. Piskunov	Differential and Integral Calculus Vol.-I & II	10-40
21.	A. F. Bermant	Mathematical Analysis	19-50
22.		Problems in Mathematical Analysis	10-00
23.	M. Krasnov	Problems and Exercises in Integral Equations	5-00
24.	B. Z. Vulikh	A Brief Course in the Theory of Functions of a Real Variable	6-75
25.	I. A. Maron	Problems in Calculus of One Variable	8-75
26.	A Gelfond	Residues and their Applications	2-00
27.	I.G. Petrovsky	Lectures on the Theory of Integral Equations	2-00
28.	B. M. Budak	Multiple Integrals, Fiefl Theory and Series	10-50
29.	L. Elsgolts	Differential Equations and the Calculus of Variations	8-00
30.	M.I. Krasnov	Problems and Exercises in the Calculus of Variations	4-00

POSTAGE EXTRA

Available with all Leading Book-sellers
PLEASE CONTACT FOR FURTHER PARTICULARS:
VISALAANDHRA PUBLISHING HOUSE,
Chandram Buildings :: Vijayawada-4
VISALAANDHRA BOOK HOUSE,
Vijayawada, Hyderabad, Visakhapatnam, Anantapur & Tirupathi.


మీ ఇంట్లో అందర్నీ మోసం చేసినా... నన్ను మోసం చెయ్యలేవు! నా చెల్లెలు శరీరంలో విషంలా ప్రవేశించిన నిన్ను...
ఏం చేస్తావ్? నువ్వు మామూలు మనిషివి! నేను ప్రకృతికి అతీతమైన ఆత్మని! నేను తలుచుకుంటే ఏమైనా చెయ్యగలను!!
4
కృష్ణ
దేవుడే గెలిచాడు
తారకరామ...నవభారత్...విజయా సురేష్